శ్రీరస్తు.

చాటుపద్యమణిమంజరి.

(ద్వితీయభాగము.)

వేటూరి - ప్రభాకరశాస్త్రి

సంపాదితము.

వే - శంకరశాస్త్రి

ప్రకటితము.

1922.

[వెల. 1-[illegible]

Printed by C. Munisawmy Mudaliar & Sons
"Sivakami Vilas Press"
No. 41 Lingha Chetty Street Madras.

తొలిపలుకు.

(ప్రథమభాగమున.)

తీరుతీయములుగల భాషా వాహినియందు సుకవుల కవితామృతము ప్రబంధరూపమునను గాక చాటురూపమునను జాలువాఱును. వీనులకు విందులై డెందమును దనుపార్చుచుఁ జాటురచనము లొక్కొకయెడఁ బ్రబంధరచనముల సయితము మీఱియుండునని చెప్పుట భాషావేదుల కనుభవపునరుక్తమగును. గ్రంథములుగా నేర్పడమిచేఁ దొల్లింటి యాంధ్రకవీశ్వరులు రచించిన చాటుపద్యము లెన్నేని యునికితప్పినవి. పరంపరాగతములగుచుఁ గొన్ని పల్లెటూళ్లలో ముదుసళ్లనోళ్లయందును మఱికొన్ని పురువులకు భుక్తముఁబెట్టు ప్రాచీనతాళపత్ర సంపుటములందును జీర్ణించుచున్నవి. ఇంపారు నిట్టిపద్యముల సంపాదించి గ్రంథరూపమున వెల్వరింపఁ దలంపుగొని యెఱిఁగినవారి నెల్ల నడిగియు దొరకినతాళపత్రసంపుటమెల్లఁ బరిశీలించియు నానాఁటఁ గొన్నిచాటువులఁ గూర్చితిని. హైందవసారస్వతమునకు గని యనఁదగు చెన్నపురపు లిఖితపుస్తకభాండాగారము పెక్కుపద్యరత్నముల నొసఁగినది. మఱికొన్ని ముద్రిత గ్రంథములనుండియు సేకరించితిని. రాజులనుగూర్చి రాజమంత్రులనుగూర్చి కవీశ్వరులనుగూర్చి, నీతి శృంగార హాస్యాదివిషయములం, దింక ననేకవిషయములందుఁ, బలుతెఱఁగుల సమకుఱినపద్యములలోఁ బెక్కింటి నేఁటికాలపుమర్యాద నతిక్రమింపకుండ సవరించియు వీడనాడియు రత్నములనఁ దగినవాని కథాసందర్భములఁ జేర్చి గ్రంథరూపమున సమకూర్చితిని. శృంగారవిషయము మిక్కిలి మెలఁకువతో నిర్దుష్టపఱిచితిని. కొన్నిపద్యములు సందిగ్ధార్థములయినను జరిత్రకారులకుఁ జిక్కుగల్గునని మార్పుసేయకయ ముద్రించితిని. నేఁటికవులచాటు

పులఁ జేకొనలేదు. ప్రాచీనకృతులందలి పద్యము లేవేని యుండఁ జేరినచో నా క్షంతవ్యమగు నాయపజ్ఞానమును క్షమింప వేఁడెదను. కొన్ని శతకములందలి పద్యము లిందుఁ జేర్చితిని. ప్రాచీనములగు నాశతకము లిప్పుడు కొన్ని దుర్లభములు. సహృదయుల కియ్యది యింపు నింపు ననియే నాతలంపు.

ద్వితీయభాగము.

ప్రథమభాగమును గూర్చినప్రకారముననే యీద్వితీయభాగమునుగూడఁ గూర్చి సహృదయులకు సమర్పించుకొన్నాఁడను. ఇట్లే మఱికొన్ని భాగములనుగూడఁ గూర్పఁగల్గుదునో!

చెన్నపురి.
దుందుభిజ్యేష్ఠము } వేటూరి. ప్రభాకరశాస్త్రి.

విషయసూచిక.



మంత్రులు.

దుర్మంత్రులు.

నాళ్లు.

బాలకులపద్యాలు.

దిద్దుబాట్లు.

పుట.	బంతి.	ఇట్లుండవలెను.
24	18	కోష్ఠబింబము
26	21	పంచపరిష్కారి
31	6	జయపత్సే
57	22	మించియేమఱక
62	2. తర్వాత	"పోతుగంటి మైలా నేఁడు" అని చేర్చుకోవలెను.
74	5	త్రిప్పియష్టాత
76	20	చినుకుకుఁదుల మెత్తు
80	15	"జూపల్లి వారు" అనియుండవలెను.
84	7	జూపల్లి వారు అనుపదితొలఁగింపవలెను.
127	16	ప్రభుదోఁటపెంపు గోల్కొవుననియొ, - అని యుండవలెను.

107, 109, 111, పుటలతలపేరు—'మంత్రులు' అని యుండవలెను.

మఱికొన్ని తప్పులుండును. చదువునప్పుడు సరిపఱుచుకో వేఁడికోలు.

శ్రీగురుచరణారవిందమ్.

చాటుపద్యమణిమంజరి.

(ద్వితీయభాగము.)

దేవతాప్రార్థనము.

చ. తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయుమయ్య తలఁపంబడు కార్యకలాపమెల్ల నా
వలపలిచేతిగంటమున వాక్కున నెప్పుడు బాయకుండుమీ
తెలివి ఘటింపుమీ సతము దేవ వినాయక లోకనాయకా!

చ. సలిలవిహారు లిద్దఱును సంతతకాననచారు లిద్దఱున్
వెలయఁగ విప్రు లిద్దఱును వీరపరాక్రమశాలు లిద్దఱున్
బొలఁతులఁడాయునాఁ డొకఁడు భూమిని బుట్టెడువాఁ డొక్కఁడున్
జెలువుగ మీ కభీష్టఫలసిద్ధి ఘటింతు రనంతకాలమున్.

చ. అమరులు మేఘముల్ కుసుమ మాస్యము హోమము భాస్కరుండుమా
సము తురగంబు శంకరునిచాపము పంకము పాండవాగ్రజుం
డమృతకరుం డనందగినత్ర్యక్షరసంజ్ఞలమధ్యవర్ణముల్
క్రమమున నాహ్వయంబొనరఁగల్గినవేలుపు మిమ్ముఁ బ్రోవుతన్.

గీ. ఉక్కుఁగంబంబు వెడలినచక్కనయ్య
మున్ను ప్రహ్లాదుఁగాచిన వన్నెలాఁడు
నన్ను నేలిన శృంగారినాయకుండు
హృదయముననిల్చు మంగళాద్రీశ్వరుండు.

సీ. మదము గాదామునఁ బెనిచినయట్టిచ
క్రోధికాశికవు లాకొనకయుండ
మన గొజ్జఁగలతోఁటమహి నిండుకాంతంపుఁ
బాదులలో నీళ్లు పాయకుండ
మనకేళికావన మధ్యదీర్ఘికలోని
తొగ లాకయప్పుడు మొగుడకుండ
మనసరోజినిలోన మరిగినజక్కవ
దోయి నీచదోయి దొరయకుండ
గీ. నుండఁగాని సదాశివుం డొడ్డినాఁడు
మొలకచందురు నెలఁవుమీా పలుకనముచు
నగజచెలులాడుమాటలు కలరుశివుఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

సూర్యనారాయణమూర్తి.

సీ. కాశ్యపగోత్రుఁడై ఘనతకెక్కినవాఁడు
ధర లక్షయోజనాంతరమువాఁడు
గ్రహరాజు వర్తులాకారమండలుఁడును
హేమవృష్టి కళింగభూమివిభుఁడు
మాణిక్యకుండలమకుటహారములతో
మేరుప్రదక్షిణ మెలఁగువాఁడు
సప్తాశ్వరథశంఖచక్రముల్ గలవాఁడు
రక్తవర్ణుఁడు సింహరాశివాఁడు
గీ. సంబుజాస్త్రుండు మత్ప్రియుఁ డాయావిభుండు
శమనకర్ణులఁ గన్నట్టిజనకుఁ డనఁగ

రాజగురుండైన సూర్యనారాయణుండు
మమ్ముఁ గరుణావిధేయుండై మనుచుఁగాత!

రామ నవరత్నములు.

సీ. శ్రీజానకీదేవి చెలువుగా వామాంక
తలమున ముద్దులు గులుకుచుండ
నగ్రభాగంబున నాంజనేయుఁడు నిల్చి
పాదంబు లొత్తుచు భక్తి నెఱప
వెనుక నెమ్మనమున వినయంబు తనరార
సౌమిత్రి మార్తికచ్ఛత్ర మూన
నుభయపార్శ్వంబుల నొడిగి వింజామరల్
భరతశత్రుఘ్నులు పట్టి కొలువ
గీ. దండ సుగ్రీవుఁడు విభీషణుండు సవల
నంగదుండును జాంబవదాదు లుండఁ
దల్లిచల్లఁగఁ జూడఁగ నల్ల నికళ
లలరు నిన్నుఁ గొల్తు నెప్పుడుఁ బట్టాభిరామ!
సీ. శ్రీవసిష్ఠాదు లాశీర్వాదములు సేయఁ
గల్యాణవాద్యముల్ కదిసి మ్రోయ
సరసపుణ్యాంగనాజనము పాటలు పాడ
నప్సరస్త్రీలు నృత్యంబు లాడ
దశరథజనకాదిధరణీశు లలరంగ
బాంధవుల్ చూపసంపదఁ దగరఁగ
కౌసల్య మొదలగు కాంత లానందింప
నిరువైపులను జెలులు హెచ్చరింప

గీ. మిథిలఁ దక్షవేది గొండ్లియాడఁ గదిసి
జానకి ముత్యాల తలఁబ్రాలు పోసికొనెను
దివ్యమూర్తులు జానకీరామచంద్రు
లాత్మలో నెంచి మనుఁ బ్రోతు రనుదినంబు.

సీ. కౌశికుయజ్ఞంబు గాచిన జయశాలి
యలయహల్యను బ్రోచినట్టి ఘనుఁడు
కాకాసురుని తప్పు గాచిన సదయుండు
మహనీయ సత్యప్రతిజ్ఞానిష్ఠుఁడు
శబరికోరికఁ దీర్చు చల్లని దేవుండు
హనుమంతు నేలిన ఘనయశుండు
సుగ్రీవు వేగ ననుగ్రహించినమేటి
సదయ విభీషణుఁ బ్రోచు సత్కీర్తిమూర్తి

గీ. అట్టి దశరథనందనుఁ డైనస్వామి
వేడుకలు మీఱ సీతమ్మతోఁడఁ గూడి
రామచంద్రుఁడు మమ్ము నిరంతరమ్ము
చింత లెడఁబాపి కరుణ రక్షించుఁ గాత.

సీ. శ్యామలకోమలజలదకాయమువాని
కమలసుందర లోచనములవాని
భానుకోటిప్రభాభాసితతేజమువాని
జిలుఁగుబంగరువల్వ గలుగువాని
నవ్యకిరీటసుందరహారములవాని
ననుమానికపు మొలనూలువాని
మణికంకణాంకితమంజీరములవాని
ఘనదీర్ఘబాహాంగదంబువాని

గీ. మందహాసంబువాని సమగ్రవేద
శాస్త్రముఖసర్వవిద్యలు చదువువాని
ఘనతపోజ్ఞేయమాహాత్మ్యశ్రీకళలవాని
నిఖిలయోగీంద్రుఁడనువాని నేఁ దలంతు.

సీ. శ్రీకరంబైనట్టిసాకేతపురములో
మాణిక్యమండపమధ్యసీమ
మందారతరుమూల సుందరమణిజాల
సింహాసనంబున జీవాత్మ
కలితభరతాదివ్యాప్తదళపద్మమునఁ దండ్రి
తొడను గూర్చుండి ముద్దుగనువాని
లలితేంద్రనీలకోమలశరీరమువాని
కమలవిశాలనేత్రములవాని

గీ. సోదరత్రయసహవాససుఖమువాని
అతుల మకుటాదిభూషితుండైనవాని
కనకమయచేలుఁ గౌసల్యకన్నకొడుకు
ధ్యాన మొనరింతు సేవింతు నభినుతింతు.

సీ. అందంపుఁజూంపుతో నాణిముత్తెమ్ముల
జోకైన నెఱరావిరేకతోడ
సిద్ధంపువజ్రాలమద్దికాయలతోడ
మురువైనచిఱుఁబవ్వ నొగముతోడ
బొజ్జపైనటియించు పులిగోరుతాళితో
రమణీయమణికంకణములతోడ
నవరత్నఖచితఘంటలమొలనూలితో
నీటైనగిలుకుటందియలతోడ

గీ. తోఁబుట్టులక్ష్మణభరతశత్రుఘ్నులాడ
బడుచు వెత్తిగ నెనుకొంటఁ బరఁగు వెత్తి
తల్లి కౌసల్య రాజు నాతండ్రి యనుచు
నెత్తిముద్దాడు శ్రీరాము నే భజింతు.

సీ. దశరథసుతుఁడవై తాటకఁ బరిమార్చి
మఖముఁ బోషించి శిల మగువఁ జేసి
శివునివిల్లు ద్రుంచి జానకిఁ బెండ్లాడి
పరశురాము జయించి గురువునాజ్ఞ
వని కేఁగి ఖరుఁ ద్రుంచి కనకమృగం జేసి
యినజుని గూడి వాలిని వధించి
వారధి బంధించి రావణుఁ గీటడంగించి
సీతతోడ నయోధ్యఁ జెలఁగుచుండి

గీ. తల్లులను దమ్ములను బ్రమోదముఁ బొంద
నాంజనేయాదిసహితుఁడవై సమస్త
రాజ్య మేలెడుపట్టాభిరామమూర్తి!
క్షేమ మొసఁగూర్చి మమ్ము రక్షింపవయ్య.

సీ. దశరథరామ నీదయకుఁ బాత్రుఁడ నయ్య
రక్షించు జానకీరామచంద్ర
కౌసల్యరామ చక్కఁగ నేలుకోవయ్య
దరిఁజేర్చవయ్య కోదండరామ
జయరామ నేను నీశరణొందినా నయ్య
రఘురామ నాపైఁ బరాకేటయ్య
సాకేతరామ నాసన్నుతి వినవయ్య
పట్టాభిరామ చేపట్టవయ్య

గీ. అన్నమన్నించు చిన్నరామన్న నన్నుఁ
గన్నతండ్రివి మాకునీకన్న నెవరు?
శీఘ్రముగ మాకభీష్టసంసిద్ధిఁ జేయు
రామ శ్రీరామ కల్యాణరామ రామ.

సీ. నాచిన్నరామన్న ననుఁగన్నతండ్రి రా
నన్నేలునయ్య నాయన్నరార
నాముద్దులయ్య నాసామి రాఁ గదవోయి
అప్ప చక్కదనాలకుప్పరార
నాపెన్నిధానమా నాపుణ్యమూర్తిరా
నాయింద్రనీలరత్నంబ రార
బంగారుకొండ నాపాలిభాగ్యమ రార
అమృతంపుఁ జెలమ రా యయ్యరార

గీ. చూత మెవ్వరు వత్తురో చూత మనుచుఁ
దల్లి పిలుచుంగ నందియల్ ఘల్లుమనఁగ
నవ్వి చెలరేఁగి గునగున నడచివచ్చు
నట్టికౌసల్యగారాపుఁ బట్టిఁ దలఁతు.

సీ. శ్రీరామచందుని పేర నంకితమయి
నవరత్ననామసుందరమునయిన
నవపద్యనవక మేనరుఁడైన భక్తితో
వ్రాసినఁ జదివిన వరుసతోడ
సంగ్రహించిన విన్న సకలఫలంబులు
శ్రీరాము లిచ్చును సిద్ధమెప్పు
డాయురారోగ్యంబు లైశ్వర్యమును గల్గు
నిష్టసంసిద్ధియు నెల్ల వేళ

గీ. శ్రుతిసేయంగనా మాటక పరమునియతి
విశేషపురుషుండవని సర్వజనులలోన
నస్త్రశాస్త్రముఁ జెను! వేదవేత్తయైన
వానితో సాటిగాదు భూనాయకులను.

దశసీసములు

సీ. పాలమున్నీటిలో ఫణిరాజశయ్యపై
యోగనిద్రాసక్తి నున్నవాని
కోటిసూర్యప్రభల్ మీటుకిరీటముల్
వేయుమస్తకముల వెలయువాని
కౌస్తుభమణియును గర్ణకుండలములుఁ
గమలనేత్రంబులుఁ గలుగువాని
సిరియును భూదేవిచరణంబు లొత్తంగఁ
గరుణారసము చాలఁ గలుగువాని

గీ. దలఁతు నతియింతు ధ్యానింతుఁ దగ భజింతు
నన్నుఁ గృపతోడఁ బ్రోవు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ! దయానిధీ! పరమపురుష!

సీ. కౌండిన్యసతినోము కానుక సోలెఁడు
నూకలిచ్చిన మెచ్చి సాకినావు
కోరి కుచేలుఁడు కొంగునటుకులు దెచ్చి
యిచ్చిన సంపదలిచ్చినావు
పాంచాలియన్నమ్ము [illegible] నీకు
బోసినఁ గృపతోడఁ బ్రోచినావు [illegible]

సగమొగిఁ గొఱికి యాశపడి యిచ్చినపండ్లు
భక్షించి యామెఁ గాపాడినావు

గీ. భక్తవశ్యుల వరపంచభక్ష్యములను
నాకొసంగిన సరిసేతు నీకు నెప్పము—శ్రీమనో.

సీ. ఆదినారాయణ! ఆత్మపరాయణ!
కేశవాచ్యుత హరి వాసుదేవ!
శ్యామలాంబుదవర్ణ! కామితార్థప్రద!
సామగానప్రియ! సదయహృదయ!
భక్తరక్షామణీ! పరమాత్మ! పరమేశ!
దేవ! జగన్నాథ! దేవవంద్య!
శర్వాణీసన్నుత! గీర్వాణవందిత!
నీరజలోచన! నిగమవినుత!

గీ. లోకనాయక సద్భక్తలోకవరద!
పుండరీకాక్ష మము వేగఁ బ్రోవుమయ్య—శ్రీమనో.

సీ. గ్రాహంబుచేఁ జిక్కి కరి వస్సి మొఱపెట్ట
గజరాజునాపదఁ గడపినావు
తండ్రిబాధకునోపి తగమిమ్ము నుతియింపఁ
గరుణతోఁ బ్రహ్లాదుఁ గాచినావు
ఆపన్నుఁడై వేఁడ నావిభీషణునకు
మెచ్చి లంకారాజ్య మిచ్చినావు
కట్టినపుట్టముల్ కౌరవు లొల్వంగఁ
బాంచాలి దురవస్థఁ బాపినావు

గీ. కాన శరణంబు వేఁడెదఁ గమలనాభ
అభయదానమ్ము మాకిమ్ము శుభగచరిత—శ్రీమనో.

సీ. దేవ జనార్దన దివ్యగోవర్ధన
ఖగరాజవాహన కలుషదహన
వసుదేవనందన వాణీశవందన
కాళియమర్దన కంసహరణ
పంకజలోచన భవబంధమోచన
దారిద్ర్యభంజన దైత్యదమన
సన్మునిపాలన సద్ధర్మశీలన
కరిశాపనాశన యురగశయన
గీ. పరమపావన త్రిభువనపారిజాత
దీనమందార నను బ్రోవ దిక్కు నీవె — శ్రీమనో.

సీ. దాతవు తల్లివి తండ్రివి భ్రాతవు
హితుఁడవు బంధుఁడ వీవ మాకు
కావంగఁ బ్రోవంగఁ గర్తవు భోక్తవు
పెన్నిధి వని నమ్మియున్నవాఁడ
నను నేర మెంచక యనుకంప గనుపింప,
దీనరక్షామణి దిక్కు నాకు
వేయు మోములు రెండువేలు జిహ్వలుగల
శేషుండు మిము నుతి సేయలేఁడు.
గీ. ఇట్టి మిమ్ము నుతింప నే నెంతవాఁడఁ
బాపకర్ముండఁ బాపుండఁ బాపమతిని — శ్రీమనో.

సీ. ఉదయాస్తమనములమదుంగ కనెదు నాదు
మాట లే మీనామమంత్రజపము
బాహుయుగ్మంబున బహువిధంబులఁ జేయు
పనులె మీశ్రీదివ్యపాదపూజ

ఎడపక పుడమి పై నిడెడునాయడుగులు
తగ మీకుఁ జేయు ప్రదక్షిణములు
శయ్యపై వేడ్కల శయనించు టెల్లను
ధరఁ జాగి సాష్టాంగదండ మిడుట
గీ. గాఁ దలంపుము నన్నుఁ జాలఁ గరుణఁ బ్రోవ
నాదుకోర్కుల నీడేర్చు యాదవేంద్ర—శ్రీమనో.

సీ. విష్ణుపంజరధార విశ్వేశ యీపది
నీసముల్ చెప్పితిఁ జిత్తగించు
మిది కడుభక్తితో నేప్రొద్దు నుతిసేయు
పఠనసేయుమహానుభావులకును
నాయురైశ్వర్యంబు లతిశుభప్రదములు
విష్ణుకీర్తనములు వినుట బుద్ధి
కోరినకోరికల్ కొనసాగఁగఁ గాఁ జేసి
ధనధాన్యపుత్త్రపౌత్త్రాభివృద్ధి
గీ. సకలసంపద్విశేషముల్ సౌఖ్యములును
గలుగఁజేసిదృఢాంగులు గానొనర్చు—శ్రీమనో.
సీ. మాధవ! మీకథామాధురిఁ గ్రోలునా
నాల్కదుష్కథల ననంగ నియకు
వైకుంఠనిలయ! మీవర్ణనల్ వినునాదు
వీనులఁ బెఱకథల్ వినఁ గనియకు
కమలాక్ష! మీపాదకమలంబు నూచునా
కన్నులఁ బరసతికాంక్ష యిడకు
శౌరి! నీనిలయంబు చేరఁగోరెడునాదు
చిత్తంబునకుఁ బరచింత యిడకు

గీ. ఘోరసంసారబంధంబు లెఱుఁగనన్నుఁ జేరనీయక
మాయురభీష్టసిద్ధికృపసేయుమయ్య నాకు—శ్రీమనో.

సీ. బ్రహ్మనారద శుకపారాశరాత్రికౌశిక
కశ్యపగౌతమ కణ్వకుత్స
కపిల వేదవ్యాస కౌశికమాండవ్య
బలి విభీషణ భృగుపరశురామ
జాంబవ ద్రుమకర్మాంగ దాంబరీషాస్త్రప
వామదేవ వసిష్ఠ మైత్రేయ
మాండవ్య విదుర మార్కండేయ గాంగేయ
శౌనకప్రహ్లాదశ్వ సన్మును లైన
గీ. నిన్ను వర్ణింపనేర్తురే నీరజాక్ష
నన్నుఁ గృపతోడఁ జూడు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ! దయానిధీ పరమపురుష.

కంచివరదరాజస్వామి.

సీ. చేతిలో వెన్నముద్ద చెంగల్వపూబంతి
కంఠానసముత్యాలరావిరేక
పచ్చలుదాఁపినపతకంబు పులిగోరు
మెడనుముత్యాలమేలుసరము
నీలాలప్రోఁగులు నిగ్గులు మెఱయంగఁ
దీరు గైకొన్న కస్తూరిబొట్టు
ధగధగద్ధగకాంతి మిసుమిసురత్నకిరీట
మలరారు పసిఁడిదువ్వలువచెలువ

గీ. మాస లూరింప వైశాఖమాసమందు
పసిఁడిరథ మెక్కి తిరువీథి బయలువెడలు
నిన్నుఁ గంటి నాకోర్కెలన్నియును గంటి
వరగుణసమాజ! శ్రీకంచివరదరాజ!

కావేటిరంగఁడు.

సీ. మంచినీలపుఁజాయ మించుదేహమువానిఁ
గాచుపల్లినిమాడ్కిఁ జూచువాని
ఉరగేంద్రశయనుఁడై యొప్పుచుండెడువాని
మేలైనపచ్చలతాళివాని
కులుకునెమ్మోమున మొలకనవ్వులవాని
పెంపైనమణికిరీటంబువాని
గుమ్మైనవరరత్నకుండలంబులవాని
పొసఁగఁ కస్తూరి బొట్టువాని
గీ. ఆదిలక్ష్మికిఁ బ్రాణేశుఁడైనవాని
మీనకేతనజనకుఁడై మెఱయువాని
నుభయకావేరి మధ్యమం దున్నవాని
రంగధాముని బొడగంటిఁ బొంగుచుంటి.

సీ. శ్రీరమా హృత్సంగ చిరకౌతు కోత్తుంగ
హస్తాగ్రకలిత రథాంగ రంగ
కవిహృద్వనజభృంగ కలుష తమ పతంగ
కనదంఘ్రి సంభూత గంగ రంగ
అక్షయాగ్రనిషంగ రాక్షసమదభంగ
అంగజకోటి సమాంగ రంగ

విమలకీర్తితరంగ విహగరాజతురంగ
మకుటసంఘటితోత్తమాంగ రంగ!

గీ. చిరతరామ్నాయ పర్వత శృంగరంగ
పరమకారుణ్య రసమయాపాంగ రంగ
రక్షితానూన భద్ర సారంగ రంగ
భూరి నిగమాంతరంగ! కస్తూరిరంగ!

"కలగంటి నంతట మేలుకొంటి"

సీ. పానుపు పెనుబాము పడగలు నిగిడించి
చల్లనిగాడ్పులచవులుగ్రోల
కౌస్తుభరోచులు కల్లోలపరిధూత
విద్రుమలతలతో వియ్యమంద
కదలుచున్నప్పుడు కనువిచ్చి చనువిచ్చి
యిందిర తనవక్షమందు నొదుగ
నాభిపద్మములోనినలువ యొక్కొక్కమాఱు
జలపక్షిరవముల కులికిపడగ

గీ. కన్నుమోడ్చినయపుడె పాల్కడలిలోన
నుల్లమున లోకములఁ జూచుచున్నవాని
వారిజోదరు నీరజచారునయను
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. తనకుఫణావళి తలయంపిగాఁ జేసి
పాన్పైనవాఁ డొక్కపాన్పుకోడు
తనవాక్ఫిఁబూదివతాపూర్వ జదువులం
చదివెడునొక్కముఖచదువున్నవాఁ...

తనవక్షమున మనోజంబునఁ (?) గ్రాలెడు
　　పుణ్యంపుఁ జూడుక్రాలపువ్వుఁ బోఁణి
తనప్రేమోలమత్స్యావతారాదిలీలలు
　　తగిలిపాడెడునొక్కఁడండె తపసి
గీ. సకలవేదాంతములఁ దనజాడ వెదక
నుదధిపెన్నిఁటిపైఁ దేలుచున్నవాని
మేఘసంకాశరుచిగలమేనివాని
మెలఁత కలఁగంటి నంతటి మేలుకొంటి.
సీ. కాటుకకొండపైఁ గాయుచేయెండకుఁ
　　జెలువైనపచ్చనివలువవాని
గగనోదరంబున నెగడుచందురునకుఁ
　　గవయైననాభిపంకజమువాని
పొడుఁపుగుబ్బలిమీఁది ప్రొద్దుచందంబున
　　బొడవైనసంత్కొంపుఁ దొడవువాని
తరఁగలఁదోతెంచునురగులకాంతికి
　　గరువైనధవళశంఖంబువాని
గీ. తెల్లదామరవిరిమీఁదఁ దేఁటిపోలెఁ
బాలమున్నీటిలోపలఁ బవ్వళించి
యోగనిద్రావిలోలుఁడై యున్నవాని
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.
సీ. శ్రీరామచంద్రుచేఁ జెలఁగి పూజలుగొన్న
　　పరమేశుఁ డారంగపతియుఁ తండ్రు
ఏడుకోటలలోన వేడుక విహరించు
　　కపటనాటకుఁడు దైవఘనుఁడు దీర్చు,

బ్రహ్మరుద్రామరప్రముఖులకెల్లను
నాదియగు దైవ మతఁ డతండు
దైవతేయుని నెక్కి దనుజదానవకోటిఁ
బరిమార్చు శ్రీజగత్పతి యతండు
గీ. విశ్వరూపంబు చూపిన వేల్పతండు
విశ్వ ముదరంబునం గల విభుఁడతండు
అట్టిశ్రీరంగశాయి నాయాత్మయందు
మెలఁత కలఁగంటి నంతటు మేలుకొంటి.

సీ. మున్నూటితెరఁగులు మోచినచామ్లనఁ
బులకాంకురంబులు మొలకలెత్త
క్రిందిలినకొంగిలి బిగియించుపిడిచేతి
కంకణఝణఝణత్కార మెసఁగ
జలజాసనుఁడు లోన మెలఁగెడుపొక్కిలి
తమ్మిపైఁ జేరి జుంజుమ్మనఁగ
గంధర్వగానంబు కన్నులఁ జిలికినఁ
బర్యంకనాగంబు పడగ లెత్తె
గీ. అల్ల నరకన్నువిచ్చి యింద్రాదిసురుల
విస్మయము లోలి నాలించుచున్నవాని
వెడఁదకన్నుల నల్లనిరొయిడలివాని
మెలఁత కలఁగంటి నంతటు మేలుకొంటి.
సీ. శ్రీకరరత్నకింజితనూపురస్ఫుర
త్పాదపద్మంబులు పరగువాని
కాంచీకలాపఝంఝుటితకటీతలంబు
కాంచనచేలంబు గట్టువాని

గ్రైవేయకంబులు కమనీయహారముల్
కంకణాంగదములు గలుగువాని
మకరకుండలరత్నమహనీయమకుటస
న్మందహాసవిలాసమహిమవాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁ గూడి కొమరుమిగులు
నట్టియాయోధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ఇంద్రనీలసమూహసాంద్రఘనాఘనో
జ్జ్వలమైనదేహంబు గలుగువాని
సత్యప్రధానమా సాధుభావంబున
సజ్జనరక్షణ సలుపువాని
మేరుమహీధరభూరిధైర్యంబున
నబ్ధిగభీరత నలరువాని

... ...

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁ గూడి కొమరుమిగులు
నట్టియాయోధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. శతకోటికందర్పసమజగన్మోహన
భూరిసౌందర్యవిస్ఫూర్తివాని
త్రిభువనకోదండదీక్షాగురుం డన
బిరుదువిఖ్యాతిఁ బెంపెసఁగువాని
చండభండనధరాస్థలి దివ్యమేఘంబు
వలె శరలాఘవం బలరువాని

సింధుబంధురగర్వసింధురక్రమకళా
సింహావిక్రమకేళిఁ జెలఁగువాని
గీ. భరతలక్ష్మణశత్రుఘ్న పవనసుతులు
గొలువఁ జేరోలగంబునఁ జెలువ మలరు
నట్టి పట్టాభిరాము నేనాత్మలోన
మెలఁతె కలఁగంటి నంతటు మేలుకొంటి.

సీ. ఆలోలకల్లోల మగుమాలికావలి
విలసితం బగుపాలవెల్లిఁ గంటి
నందు రత్నాంకితం బౌ పెక్కుపడగల-
బ్రజ్వరిల్లెడు పెనుఁబాముఁ గంటి
దానిపై సుఖలీలఁ దగిలి నిద్రించెడు
పరమాత్ము నొకదివ్యపురుషుఁ గంటి
నాభపద్మ మరయున ననిశంబు రత్నంపుఁ
బ్రతిమఁ బోలెడు దివ్యభామఁ గంటి
గీ. నాలతాంగి మేని యందొక్కకళయు నా
సొబఁగువక్త్రమందుఁ జొరఁగఁ గంటి
నంతఁ బుణ్యపాతకాకీర్ణనాదప
మ్మిళితవిహగరుతుల మేలుకొంటి.

సీ. నీలమేఘచ్ఛాయ నెగడెడుతిరుమేన
మెండుగాఁ గస్తూరి మెత్తినాఁడు
ధగధగద్ధగయనుతళుకుబిళ్లయు లెస్స
కటితటి దిండుగాఁ గట్టినాఁడు
కోటిసూర్యులకాంతి కుదురైనరత్నంబు
మునకోటయు తలఁ గలిగినాఁడు

కలుములనీనెడుకాంతిచే నొఱపైన
యురమునఁ గౌస్తుభ మూనినాఁడు
గీ. విరజ కావేరి మధ్యను వెలసినాఁడు
ఎలమి భక్తులకోర్కెల నిచ్చినాఁడు
అట్టిశ్రీరంగశాయి నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

ఆర్తజన రక్షణోపాయ! యాంజనేయ!

సీ. శరధి లంఘించి దాశరథి యిచ్చినభూష
ణము సీత కొసఁగిననాఁటిరూపు
లంకారమాముఖాలంకార మాగ్రహో
న్నతి నీఱుచేసిననాఁటిరూపు
నీతాలమునఁ జుట్టి నీ వాలమున దైత్య
నాథులఁ బొరిగొన్ననాఁటిరూపు
మరుదీశసుతుఁడ నా మరుదీశసుతుకేత
నం బెక్కి తోడైననాఁటిరూపు
గీ. తలఁచువారికి నాపదల్ తొలఁగు టరుదె
నీకృపానూర్తి నీకీర్తి నిస్సమములు
మహితశ్రీరామపదభక్తిమద్విధేయ
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!
సీ. శ్రీరాము నాత్మలోఁ జేర్చుకొన్నమహాత్మ!
చిత్తంబులోన వసింపుమయ్యా
కడులావుమైఁ జౌటికడలి దాటినధీర
కడలేనిభవవార్థిఁ గడపుమయ్యా
ధవునిసేమంబు సీతకు నొసఁగినమేటి
పరిణామ మొసఁగి చేపట్టుమయ్యా

పట్టించి మందులగట్టుఁ దెచ్చినదేవ
జీవనౌషధ మిచ్చి ప్రోవుమయ్య
గీ. హనుమ సేవ్య సమర్థుండ వయ్య యిపుడు
నింత నన్ను నుపేక్ష సేయింపఁదగునె—మహిత.
సీ. లవణవారాశి కోలకుఁ దెచ్చె నీరాజు
నగుచు నంబుధి దాఁటినాఁడ వీవు
రాతి నాతిగఁ జేసి రక్షించె నీరాజు
మకరి నంగనఁ జేసి మంచితీవు
మాయలమారీచు మడియించె నీరాజు
చెడుకాలనేమి నుక్కడఁచి తీవు
లంకేశుఁ ద్రుంచె నాలములోన నీరాజు
సెస లంక నీఱుగావించి తీవు
గీ. ఆశ్రితావనుఁ డగురాము నంతరాజు
పతిహితుం డగు నీవంటిబంటు గలఁడె—మహిత.
సీ. పుట్టినాఁ డితఁడు శంభునియమోఘుం డైన
శక్తిచేఁ బార్వతీజఠరమునను
పట్టినాఁ డితఁడు చేపట్టుఁగొమ్మగఁ బంటి
చవిఁ జిన్ననాఁడె హస్తముల రవిని
కొట్టినాఁ డితఁడు గర్వోల్బణా లంకలో
వెన్నాడి యక్షాదివీరవరుల
ముట్టినా డితఁ డాజిఁ బెట్టనికోటగా
వాలంబు కపిసేన వలగొనంగ
గీ. ఇతఁడు దైవంబు పటుతేజుఁ డితఁడు శరస
బాహుబలవంతుఁ డితఁడు వ్యాఘ్రఖడ్గ తేర—మహిత.

సీ. రాలవే యయుడులు ప్రేలాలపోలిక నీవు
వాల మల్లార్చిన వానరేంద్ర!
తూలవే గిరులు జంతులతెఱంగున నీవు
హస్తముల్ సాచిన నలఘుతేజ!
పగులదే మిన్నంటి పంటికై వడి నీవు
పెళపెళ నార్చిన భీతిరహిత!
తిరుగదే ధరణి కుమ్మరిసారెవలె నీవు
కుప్పించియెగసినఁ గులిశదేహ!
గీ దేవదానవమానవాధిపులలోన
నిన్ను వర్ణింపఁ బరమె నిర్నిద్రశౌర్య!—మహిత
సీ. స్తంభసంభూతావసరఘోరతరనర
పంచాస్యకహకహార్భటులఁ దెగడి
శాకినీడాకినీసంతతలయకాల
భైరవకిలకిలార్భటులఁ దెగడి
సంవర్తసమయప్రచండ దండధరారి
భర్గకోలాహలార్భటులఁ దెగడి
దక్షాధ్వరధ్వంసకాత్యుగ్రబలవీర
భద్రహూహూక్రియార్భటులఁ దెగడి
గీ. పొలుచు భవదట్టహాసంబు చెలఁగఁ బంక్తి
ముఖుని బొమ్మ పగుల్పవే ముష్టిహతిని—మహిత.
సీ. నిడుదవాలంబుతో నిలువునామంబుతో
నిగనిగ మెఱయు నెమ్మొగముతోడ
సహజవర్ణంబుతో సవరనిమాంజితో
సలిలపూరితకమండలముతోడ

పసిఁడియందియలతోఁ బట్టుజన్నిదముతోఁ
బాటలలోచనాబ్జములతోడ
కరములమోడ్పుతోఁ గటిహేమపటముతోఁ
గమనీయకుండలకాంతితోడ
గీ. కరుణగలమూర్తితోడ సాక్షాత్కరించి
నిండువేడుక నామది నుండు మెపుడు—మహిత.

ధరణి.

సీ. కుహనాకిటీంద్రునికోఁఅ సోఁకినభామ
కలిమిచూపులసింధుకన్యసవతి
అంభోజవర్ణున కైనశృంగారిణి
తొలిమికల్లను దానకంబు
గజకుంభములమీఁదఁ గాపున్న దేవత
రాజశేఖరుమనోరథము రథము
పెనువేల్పుఁ గోర్కులఁ బిదికెడిధేనువు
మెట్టపట్టులకును బుట్టినిల్లు
గీ. హరునియష్టాంగములకును నాదివేల్పు
కడఁగి రత్నాదివస్తువుల్ గలుగుపెట్టె
యెల్లనలయాద్రి క్రిందటి యంటుబిళ్ల
భవ్యగంధాదిగుణముల భరణి ధరణి.

శ్రీనాథ కవిసార్వభౌముఁడు.

కర్ణాటాధీశ్వరుఁ డగుప్రౌఢదేవరాయల నీతఁడు దర్శింపఁబోయినప్పుడు చెప్పినపద్యము లీక్రిందివి క్రొత్తగాఁ జేర్చినవి. దేవరాయలయాస్థానమున ధర్మాధికారిగా ముమ్మకవి యనుపేరి విద్వత్కవి యుండెనఁట! ముందుగా శ్రీనాథుఁ డాకవీశ్వరుని దర్శించి యీక్రిందిపద్యములు చెప్పెనఁట!

సీ. పంపావిరూపాక్ష బహుజటాజూటికా
రగ్వధప్రసవసౌరభ్యములకు
తుంగభద్రాసముత్తుంగవీచీఘటా
గంభీరఘుమఘుమారంభములకు
కళసాపురప్రాంతకదళీవనాంతర
ద్రాక్షాలతాఫల స్తబకములకు
కర్ణాటకామినీకర్ణహాటకరత్న
తాటంకయుగధాళధళ్యములకు

గీ. నిర్నిబంధనిబంధమై నెనయుకవిత
తెలుఁగునను సంస్కృతంబునఁ బలుకనేర్తు
ప్రౌఢదేవేంద్రరాయభూపాలవరుని
సమ్ముఖంబున దయఁ జూడు ముమ్మసుకవి!

చ. తరువున గాండివం బిడఁడె ధర్మజు నానఁ గిరీటి యేను వా
క్సరసిజనేత్రయానతి విచారముచొప్పన గర్వహీనతన్
మరలి తెలుంగుభూమి కసమానగతిం గొనిపోవువాఁడ నై
బిరుదులు నారివాఁగుకడఁ బెట్టితి సత్కవిసార్వభౌముఁడన్.

ముమ్మకవియెడ నీవిధముగా నార్జవము నెఱపెను. పిదప రాయలసందర్శనమునకు జాగగుచుండఁగా రాయల కిట్లు వార్త పంపెను:—

సీ. డంబు చూపి ధరాతలంబుపైఁ దిరుగాడు
కవిమీఁదఁగాని నా కవచ (?) మేయ

దుష్ప్రయోగంబుల దొరఁకొని చెప్పెడు
కవిశిష్యునఁగాని కాలుచాఁప
సంగీతసాహిత్యసరసవిద్యల నేర్చు
కవుల బొమ్మలు గాని కాల్చి విడువ
చదివి చెప్పఁగ నేర్చి సభయందు విలసిల్లు
కవినోరుఁగాని వ్రక్కలుగఁ దన్న

గీ. పంటకవులకు బలువైనయింటిమగఁడ
కవులవాదంబు విన వేడ్క గల్గెనేని
నన్నుఁ బిలిపింపు మాస్థానసన్నిధికిని
లక్షణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

రాయలసందర్శనము సమకూరెను. డిండిమభట్టు ప్రత్యర్థిపండితుఁడుగా నేర్పడెను. బాలను యువతినిఁ బ్రౌఢను లోలను, గూర్చి రాజు, నాల్గు సీసపద్యములు చెప్పఁగోరెను. శ్రీనాథుఁడు చెప్పెను, అందొకటి:—

సీ. కమనీయకరపల్లవము మేనుగదియంగ
నొయ్యనచాఁచిన నులికిపడును
ఆలింగనమునకు నక్కునఁజేర్చినఁ
జేదోయి యురముపైఁ జేర్చికొనును
చుంబనమ్మున కోపబింబంబు గమకింప
వదన మొయ్యన నొకింత వంచుకొనును
కిలిగింతకేసేతకుఁ గినుకయెడ సిగ్గును
మొలపింగఁగన్నులు మోడ్చుకొనును

గీ. అట్టిబాల రతిక్రీడ ననువుపఱుప
నేర్పుగల్గెనె పరులకు నీకుఁగాక

రాజపరమేశ! రాజాధిరాజవిభవ
లక్ష్మణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

డిండిమభట్టారకునితోడి వివాద మీసంవత్సరమందలిది. ప్రత్యర్థిని శ్రీనాథుఁడు చెప్పినపద్యము లివి చేకూరినవి.

మ. జననాథోత్తమ! దేవరాయనృపతీ! చక్రేశ! శ్రీవత్సలాం
ఛనసంకాశ! మహాప్రభావ! హరిరక్షాదక్ష! నాబోటికిన్
గునృపస్తోత్రసముద్భవం బయినవాగ్దోషంబు శాంతంబుగాఁ
గనకస్నానము చేసి కాక పోగడంగా శక్యమే దేవరన్.

కనకస్నానమహోత్సవము జరిగినది.

శా. జోటీ! భారతి! యార్భటిన్ మెఱయుమీ! చోద్యంబుగా నేను గ
ర్ణాటాధీశ్వరుఁ బ్రౌఢదేవనృపతిన్ నాసీరధాటీచమూ
కోటీఘోటకఘట్టికాఖురపుటీకుట్టాక సంఘట్టన
స్ఫోటీధూత ధరారజశ్చులుకితాంభోటిన్ బ్రశంసించెదన్.

ఇత్యాదిపద్యముల దేవరాయలను స్తుతించినాఁడు.

కందుకూరిరుద్రకవి.

ఈకవి విశ్వబ్రాహ్మణకులుఁడు. ఈయనవంశమువారిప్పుడు కందుకూరిదగ్గఱనే చింతలపాలెమనుగ్రామమున నున్నారు. రుద్రకవియనంతర మావంశమునకు "కవివారు" అని యుపనామ మేర్పడినదట! నేఁటిదాఁక నావంశమువారు "రుద్ర" నామము పారంపర్యముగా బెట్టుకొనుచున్నారు. ఈక్రింది విధమున రుద్రకవిచరిత్రవిషయ మావంశమువారిదగ్గఱఁ జేకూరినది:—

రుద్రకవి కృష్ణరాయలనాఁటివాఁడు. రాయలయాస్థానమున కీయనను దత్రత్యులు మంత్రులు రానీయరైరి. రాయలసన్నిహితభృత్యుఁడగు మంగలకొండోజి యనువానితోడ్పాటున రాయలసందర్శము పొసఁగఁగా రుద్రకవి యీక్రిందిపద్యము చెప్పినాఁడు.

క. ఎంగిలిముచ్చుగులాములు
సంగతిగాఁ గులము చెఱుపఁ జనువెంచి రయా
యింగిత మెఱిఁగినఘనుఁ డీ
మంగలకొండోజి మేలు మంత్రులకన్నన్.

క. ఆపలు కాలించి మహా
కోపంబునఁ దాతయార్యకోవిదుఁ డనియెన్
"కాషణ్ణీ? తేపణ్ణః
కో ౽పితు? నద, కించనామ గుణవ?" న్ననితాన్.

రుద్రునివాక్యము.

ఉ. బంధురవిప్రవప్రగృహభాసురగోపుర సౌధ[illegible]కా
బంధురతటాకకూపపరిపక్వఫలాన్వితవృక్షవాటికా
గంధమదభ్రమద్భ్రమరగాన విహారికిఁ గందుకూరికిన్
సింధుపరీతభూములను జెప్పఁగఁ జొప్పగుసామ్య మబ్బునే.

సీ. పరనిజకర్మధూర్వహతబ్రాహ్మణులు మీర
[illegible] కరకింప నిలఁబరిబ్రహ్మ నేను
ఇనుము చేతనునొసర్చినశంఖచక్రాంక
గురువులు మీ రగద్గురుఁడ నేను
దానప్రతిగ్రహాధీనబిరుదు మీఁది
పేషణీహనుమంత బిరుదు నాది
ఋషివంశభూషణశ్రేష్ఠులు మీరలు
కనకకుంతలపరిష్కారి నేను

గీ. అనుచుఁ దెల్పితి మామకఘనకులంబు
రాయలు వినంగ నంద రౌరా యనంగ
సత్కవులలోనఁ దాతయాచార్యు లేన
రూఢికెక్కినకందుకూర్ రుద్రకవిని.

సీ. ఆమాట తప్తలోహశలాకతో దీటు
గా నాటి చెవిఁ బుట్టుకలినబాధ
ఇట్టట్టుగాఁ జేయ నిట్టూర్పు నిగిడించి
యూరకే తల యూఁచి హుంకరించె
తాతయ తా "నిషీ"దేతి వా క్కుడుగఁగా
రుద్రుఁ "డెక్కడ" నని రూఢిఁ బలికె
అపుడు "సమీచీన మద్య సమస్యాయి
మా నద"యని దుస్సమస్య లెన్ని
గీ. యిచ్చె నన్నిటిఁ బూరించె హృదయలసన
నూయఁ దాతయాజ్ఞైకవిధేయుఁ డైన
రాజుముం దతిజడరోషరక్తరూక్ష
వీక్ష నీక్షించి యిట్లనె దక్షుఁ డగుచు.

పూరించినసమస్య లీక్రిందివి యటః— తల లెక్కబదినాలుకానఁ బడియెన్ దర్గారివక్షంబునన్, — దుగ్ధపయోధిమధ్యమున — వక్త్రింబుల్ పదికన్నులైదు — అస్ఖలితబ్రహ్మచారి. — ఉంట్రడా-పోరిదురాత్మక — [ఈసమస్యలు మోచెర్లదత్తప్ప వెంకన్నకవులుపూరించినవనివినికి. ఇవిఈవఱకు ముద్రితములయినవి.]

ఉ. రింప్ట్రిపి యేమిటం గజుచు? బుత్షము లెక్కడనుండు? నంధకున్
నంష్ట్రిసుఁ జేసె నేవిభుఁ? డనంతరమం దతఁ డేమిచేసె చే
రుంప్ట్రిఖిలాత్ముఁ డైన ఒవు నూప మదేగతినుండెఁ ? జెప్పుమా
దంష్ట్రిలమీఁద శంకరుఁడు తాండవమాడెను రాముకై వడిన్.

క. పచ్చలు కెంపులు హేమము
నిచ్చలముగ విశ్వకర్మ నిర్మించె నయా

యుచ్చులకొలుకై తాపిన
పచ్చనిరాచిలుకమీఁదఁ బచ్చిక మొలచెన్.

ఈ క్రిందివి రుద్రకవి కోపించి రాజుమీఁదఁ జెప్పిన పద్యములట:—

ఉ. తిట్టుదునా భుజంగవిషదిగ్ధదవానల ధాగధగ్ధగచి
ట్చిటచిటాస్ఫుటీ ప్రకట శీఘ్రమహోగ్రతదంతనిష్ఠురో
ద్ఘట్టన విస్ఫులింగలయకారణదారుణ లబ్ధబద్ధరా
ట్పట్టణగోపురధ్వజనిపాతహతాహుతిగాఁగ నుద్ధతిన్.

ఉ. తిట్టుదునా మహోగ్రకరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఘుఘట్టఘట్టనధగా విధిగాచిన సైనమానినీ
పట్టణసౌధమణిబంధురసింధురసైంధవాఢ్యులన్
బట్టపురాజులన్ దొరలఁ బండితులన్ దురహంకృతాత్ములన్.

ఉ. తిట్టుదునా మహోగ్రకరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఫణీంద్రకోటిఘనకంఠవిషాగ్నుల కీర్తి మెట్టుతన్
నెట్టనఁ దాకఁగా వలయు నిందయుఁ జేయక పద్య మిత్తినా
పట్టపురాజుకీర్తి బహుభంగుల లెస్స సుఖింపఁగా వలెన్.

ఈవిధముగా సింహావలోకనముగా మూఁడుపద్యములను బలికెనట! రాయలు భయభ్రాంతుఁడై మీసామర్థ్యము మాకుఁ దెలియదాయె నని స్తుతియించెను. పిమ్మట నీశాన్యసింహాసనారూఢుని గావించెను.

[అనఁగా:— అష్టదిగ్గజము లనఁబరగుకవీశ్వరు లెనమండ్రును రాయల యాస్థానమండపమున నెనిమిదిదిక్కులను నెనిమిది సింహాసనములపై వెలసి యుండెడివా రని యగుచున్నది. అందు రుద్రకవి యీశాన్య సింహాసనమువాఁ డయినాఁడు.]

రుద్రకవి రాయలయాస్థానమునఁ బంద్రెండేండ్లు వసియించెను. సప్త కవులనఁబరగు పెద్దన, తిమ్మన, పుత్తేటిరామభద్రయ, పింగళిసూరన, కవిరాట్టు తెనాలిరామలింగయ, బట్టుమూర్తి యనువారితోఁ, దాతయాచార్యులతో ననేకవిధముల వాగ్వాదములు సలిపెను. కవిరాట్టు ఎవ్వరో ?

వరకవికొండయ్య, ప్రెగడరాజు నరసరాజు, నను నల్లు మామలు కత్తులు, రుద్రకవికవిత నాక్షేపించిరట. ఈక్రిందిపద్యములను రుద్రకవి చెప్పెనట:—

క. విదితంబుగఁ గవిరుద్రుని
సదమలవాక్యానితశాస్త్రసంహితపదముల్
కుదిరిక తెలియక యూరక
వదరకురా వెఱ్ఱిముండ ! వరకవికొండా !

చ. "తెలియని వన్ని తప్పులని.—

[ఈపద్యము తెనాలి రామలింగనిపద్యముగాఁ బ్రఖ్యాతము. ఒకశిక త్వతుండెనయు'నను పద్యమింకొకటి దీనితోడిది రామలింగనిది కలదు.]

రుద్రకవికిఁ గొప్పోలు త్రిపురాంతకుఁడు నాగల్ల చిట్టన్న యనువారిర్వురు శిష్యులట ! నవఘంటసురతా ననుపండితునితో వాదించుచు క్రిందిప ద్యమును శ్రీకృష్ణరాయలఁగూర్చి త్రిపురాంతకుఁడు చెప్పినాఁడట !

చ. గడియకు నూఱుపద్యము లఖండతరప్రతిభజ్ఞ ఘటింతునో
బడిబడి నూఱుఘంటములఁ బద్యములక్ లిఖియింతునో పడిం
పడి వివిధాంధ్రభాషలఁ బ్రబంధము లొక్కొకనాఁడు చేతునో
యడుగుడి మీమనంబునకు హర్షము వేంకటకృష్ణభూవరా !

[ఇది కృష్ణరాయలఁగూర్చినదికాదు స్పష్టము. మోచర్ల దత్తత్రీగారి నాద రించిన తెట్టుప్రభువు, వేలుగోటి వేంకటకృష్ణరాజుగారిఁ గూర్చి చెప్పఁబడినది కాఁదగును. "తెట్టుకోటమాకృష్ణ జగతీవరనందన రాజ్యలక్ష్మికిం బట్టు"—

పైవేంకట కృష్ణరాజాగారు, ఎంష్లారిప్రభువగు మంచపాటి రామచంద్రరాజుగారి మేనమామ]

చ. జబగపదష్ణు, బణ్ణు, శషసద్రు, కపయ్యు, ఝభ, ణ్ణాటంచు వా
జబజబలెల్లఁ జేసి యగ సాలెల బేలల బోయపాలెపుం
బబువ్రులఁ దేల్చి చేతఁగలసైకము దోఁచుటగాదు రుద్ర! నీ
డబడబ భద్రమంత్రియెదుటం గొనసాగదు పోకుపోకు మీ!

అని భద్రమంత్రి చెప్పఁగాఁ గొప్పోలుత్రిపురాంతకుఁ డిట్లుచెప్పెను:—

క. భద్రా! శ్వానము మొఱఁగిన
రుద్రాంకిత జంగమయ్యమూఢికిఁ గొదువా
చిద్రూపుఁడయినసాక్షా
ద్రుద్రుఁడయా కందుకూరిరుద్రుఁడు ధాత్రిన్.

చిట్టప్ప యిట్లు చెప్పినాఁ డు.

క. రుద్రకవివాక్పటుత్వము
భద్రప్రపయుక్తిఁ దనరు భాసురలీలన్
రుద్రస్వరూపు నెదురను
క్షుద్రు లెదుర్కొనఁగఁ గలరె కుంభనిలోనన్.

"రవిగావనిచోఁ గవికాంచునే కదా." అన్నసమస్యను రుద్రకవియే పూరించినాఁడట. పెద్దనగారు రుద్రకవిని "తిగురా కవిరుద్ర" యని యిట్లు ప్రశంసించిరట.

ఉ. ఉగ్రకవిత్వతత్త్వచతురాస్యులు కైయటభాష్యశక్తి కా
వ్యగ్రహశక్తి కల్గినఘనుల్ కవు లెందఱు లేరు? నీదు ప్ర
త్యగ్రవచోవిభూతి కవిలో తగురా కవిరుద్ర! రుద్రభ
ద్రాగ్రహమూర్జితస్ఫురితహాల్లులతన్ స్వరపాళి కొజ్జలై.

...ngfor 1456 - 1534

శాకాబ్దములు 1480. జయసంవత్సర మాఘ శుద్ధపంచమీ జయవాసరమున మల్కిబ్రహీమ్, ప్రభువు రుద్రకవికి రెంటచింతల (చింతలపాలెము) గ్రామము నొసఁగినాఁడు. పై గ్రామము నేటికిని రుద్రకవి వంశ్యులకే చెల్లుచున్నది.

శ్లో. అద్యాశీతిచతుశ్శతాధికసహస్రం వై శకాబ్దా గతా
స్త [అ]స్మిన్ శ్రీజయవత్సరే జయతిథౌ మాసే చ మాఘే తథా
పంచమ్యాం ద్వ్యయతింత్రిణీజనపదం రుద్రస్య విద్వత్కవేః
ప్రీత్యా శ్రీయిభరామభూపతి రదాత్ క్షోణీధరాఖండలః.

సీ. ఇల శకవత్సరంబులు వేయునన్నూఁట
యెనుబదియును జను నెడ జయాబ్ద
మున మాఘమాసంబునను శుద్ధ పంచమి
నాఁడు మల్కిభరామనరవరుండు
తగుకందుకూరిరుద్రకవీశునకు జరు
గుంబల్లి పురిని మాన్యం బొసంగె
నైఋతిభాగంబున న్బదేన్కచ్చెళ్ల
పొల మది రెంటచింతల యనంగ

గీ. నలరు పురియుత్తరమునఁ దా నరయ జోగి
రాజుగారి పొలంబు పూర్వదిశ యొడ్డె
వారిపొలము దక్షిణము పాలేరు పడమ
రమర గూడూరు పొలిమేర హద్దు లివియు.

మల్కిభరాము పొగడ్తపద్యములు:—

ఉ. రాసుతుఁ డైనమల్కియిభరామునికీర్తియు వెండికొండయున్
ద్రాసునఁ బెట్టి తూన్ప రజతాచల మెత్తున రాకయుండినన్

భాసురలీల నిల్పె నలబ్రహ్మ సదాశివు జాహ్నవీపతిన్
వాసుకికంకణున్ బుషభవాహనుఁ జంద్రకళావతంసునిన్.

చ. పొలుపుగ నంతరాళమునఁ బూచినపూవును బువ్వుటోనఁ బెం
పలరినచెట్టు చెట్టుచిగురాకునఁ బండినపండు పంటిపై
కొలదలిపింద పిందెగలకొమ్మయు నీకు దశావిభూతి ని
ష్కలసుఖ మాయువున్ మతియొసంగును మల్కిభరామభూవరా! (?)
ఈక్రిందిపద్యమున రుద్రకవి నెవరో ప్రశంసించిరి.

మ. హరియా స్కందపురీజనార్దనువరం బందెన్ మహాసత్కవీ
శ్వరులా రాయలవారిసన్నిధిని హర్షంబందెఁ బట్టంబుగ
ట్టిరి యాందోళికలున్ జవోగ్రతరఘోటీ లగ్రహారంబు లం
దఱు చూడన్ బహుమానమందెఁ గవిరుద్రాఖ్యుండు తాముఖ్యుఁడై.

"—దనుజమర్దనకందుకూరిజనార్దనా." అనుమకుటము గలశృంగారప
ద్యాష్టకము (1భాగమున ముద్రితము) రుద్రకవికృతియని వినికి." బలవదరీదరీ
హరభాస్వదరీణ దరీదరీ హరీ" యనుమకుటముగలశతక మొకటి కూడ రుద్ర
కవికృతియే యని వినికి. అదిసమగ్రముగా లభింపలేదు. మచ్చునకు మూఁడు
పద్యములు మాత్రము:—

చ. కలశపయోధిమీఁదఁ దరఁగల్ మటి హాయని త్రోయ వేయుభం
గులతలపాన్పు పాము బుసకొట్టఁగ నేగతి నిద్రచెందెదో
యలసతఁ దండ్రి చీమచిటుకన్నను నిద్దురరాదు మాకు నో—బల.

చ. కలుషసరిత్తరీ ఘృషితగంధకరీ మహిభృత్తిక్కరీ శ్రవా
చలభిదురీ దయారసవిశాలలహరీ నిగమార్థమాధురీ
ఖలగజకేసరీ విభవకంపితమేరుగిరీ [illegible]—బలవదరీ

చ. [illegible] ఘనుఁ డెంచి వింతగా నే
బలిబలి [illegible] బట్టముగట్టవె లంక కప్పుడే
కొలిచిన నిన్నె కొల్వనలెఁ గోరిక లిచ్చిన నీవయీ [illegible]—బల.

పంచరత్నము లనుపేర జనార్దనస్తోత్ర మొకటి రుద్రకవికృతి యున్నది ఒక్కపద్యము.

పంచ. అనాథనాథ నాగతల్ప యజ్ఞకల్ప మానితం
జనా జనార్తినాశనా దిశాపతిప్రభార్దశా
సనా సనాతనా యనాది సత్యకందుకూరిశ్రీ
జనార్దనా జనార్దనా ససాహసారిమర్దనా!

సుగ్రీవవిజయ మనుయక్షగానమును నిరంకుశోపాఖ్యాన మనుసపూర్వప్రబంధమును రుద్రకవికృతులు లోకమున వ్యాపించియున్నవి. "మా నాంధ్రమున, రుద్రకవినామధారులు పలువురున్నారు, కృష్ణరాయలనాఁటివాఁడు ప్రథమరుద్రకవి యిబ్రహీంనాఁటివాఁడు ద్వితీయరుద్రకవి వారికిఁ దర్వాతఁ గూడఁ గవితచెప్పినరుద్రకవు లున్నా" రని యిప్పటివారు రుద్రకవివంశ్యులు చెప్పుచున్నారు. శ్రీకృష్ణరాయలు క్రీ. 1530 న స్వర్గస్థుఁ డయ్యెను. ఇబ్రహీంపాదుషా, క్రీ. 1478 రుద్రకవి కిచ్చిన గ్రామము నేఁటికి ననుభూయమానముగ నున్నది. కాన యిబ్రహీంకాలమున రుద్రకవి యుండుట సునిశ్చితము. నిరంకుశోపాఖ్యాన కర్త యీతఁడు కాఁదగును. వేశ్యాన్వేషణమున నాగ్రంథమందు సీసపాద మొకటి యిట్లున్నది. "చేరి కిన్నెరఁ జేకొని చెలువొప్పు పాశ్చాత్యనృపతికైన నొకింత కృపతలిర్చ"— ఇట్లుండుటఁ బట్టి యాగ్రంథము విద్యానగరవినాశానంతరము రచింపఁబడినది కాఁదగు ననఁదగును. ఈతఁడే బాలుఁడుగాఁ గృష్ణరాయలనాఁటఁ గూడ నున్నాఁడేమో! లేక యీతని తాత వేఱొకఁడే యానాఁటనున్నాఁడో! కృష్ణరాయలనాఁట రుద్రకవి యుండెనను టాధారముగా మీఁద నుదాహరింపఁబడిన చాటుశ్లోకములకుఁ బద్యములకుఁ బరమప్రామాణ్య మంగీకరింపరాదు. అవి యద్యతనములని తోఁచెడి యిటీవలివారు వంశముహారె దైతిహ్యములనుబట్టి రచించినవి కావచ్చును.

రుద్రకవివంశ్యు లిటీవలివారు [illegible]

క. ఈషాదికి నై శాఖపు
మాసానకు లక్ష్మి తొలఁగి మతిచెడి ప్రేష్టై
ఓసానకుఁ గొఱగాకయు
ఖాసారామన్న వల్ల కాడుం జేరుణ్.

సీ. ఖాసిల్లు నిభరామపట్టభద్రుం డిచ్చె
భూదానశాసనపుణ్యలేఖ
వసియించు దిక్కుల వరకీర్తి యగునని
రసికశేఖరుఁడనె రమణతోడ
కరమొప్పు కాశికాపురముతో సరియగు
స్కాందపట్టణసీమ గడిఁదిఁ జెలఁగు
సాణి జేసై నట్టిజరుగుమల్లిపాలానఁ
దుదఁ బదేఁకుచ్చెళ్లు దొరయ నొసఁగె
బహుకాలమును బుత్త్రపౌత్త్రాభివృద్ధిగా
ననుభవించు మటంచు నానతిచ్చె
ఇట్లు మేమిడుభూమి యుంచుకంటె నను
నాశ చెందినవారు కాశిలోన

గీ. విప్రగోవధ చేసిన విధి విధించు
పాపమునఁ జెంది ముక్కును బడిఁ జంపి
మేటియగు నానల నొసంగి మెసఁగినట్లు [?]
కంచుకురిపద్ర ఘనులకుఁ గరుణ నొసఁగె.

సీ. శ్రీ లలరఁగ రాట్పణితలక్షంత్రిక [illegible]
[illegible] కేవల [illegible] భారామజ
దలరు ద్రవనికి సత్య[illegible]మవాని
[illegible] వేంసంగనే [illegible] మటిరయ

తానీషపాచ్చాపు తనరార నడపించె
వెనుక తానుత్తాసుఁ డనువు మీఱ
దయచేసెఁ బిమ్మటఁ దగఁబాల్షఖానుఁడు
నతనికిఁ బిదప నింపలరఁగాను
సాతుఱాఖానుఁడు సాహెబు మన్నించెఁ
దగనొప్పె సైదుముస్తాఖనుండు
గరిమతో నసవ త్తిఖానుఁడు కృపనిచ్చె
కడుసురాజిద్దవుల్ గారు నిడిరి
త్రానవరుసన్ ప్రభు వీవల దయచేసె
నందుకు సాక్షి యౌనసుభవంబు
దీనికిఁ గొల్ల శీతిద్వయంబై యొప్పు
శ్రీజనార్దనవరశ్రీఁ జెలంగు
కవిరుద్రఘను నలఖుంద్రికఫలభోక్త
లీరేడు పూరుషు లీవరయిరి
రుద్రాఖ్య, కవిత్రయు, రూఢితత్కులమందుఁ
దత్కులీనుల మేముదానికడను
క్షీరనదీతటక్షేత్రమందుఁ దపంబు
గావించుభవదీయకవులమయ్య

గీ. భూరిసుక వీంద్ర మందారమేరుధీర
చారుగుణ శీల సత్క్రియా సత్యలోల
పల్లెచెంచలరాయ! సత్ప్రభువిధేయ!

రుద్రకవి విషయ మప్పకవీయమున నిట్లుకలదు.

చ. కొలఁదిగమున్ను చెప్పెఁ జలిగొండపన్ని సేంద్రుఁడు పెద్దయంచు నీ
వల నగసాలిరుద్ర పనువాఁడును మొల్కలిట్లుంచుఁ గూర్చెన్ :

తెలియక కొంపఱిట్లువికృతిన్ బదమధ్యమునన్ లకారసే
ఫలతలపై యకారమును బాపుడు రార్యులు నవ్వునట్లుగన్.

ఇందుకు వినుకొండలో గుంటుపల్లి భాస్కరయగారి సమ్ముఖమందు గందుకూరి రుద్రయగారు చెప్పినపద్యము—

చ. తెలగకు వెల్లియంచుసరవిం జలిగొండన్నసింహుం డాడగా,
మొలకకు మొల్కయంచుం గవిముఖ్యుండు రుద్రయపల్క దోసమా?
భళి భళి మంచిమాటయె ప్రబంధమునా జలరాశి యందులో
పల నెఱసు ల్గ్రహింతురె యపారములౌ మణులెల్ల నుండఁగన్.

మొల్క యనుప్రయోగముగల పద్యమిది—

ఉ. ఎన్నఁడు నేరనేన్ బెళుకు లీచెలికన్నులు కారుకమ్మ ల
న్నన్న! కురుల్ పిఱుందు పటుకై పటుపై ఖరిఁ గై కొ నెంగదే
మొన్నగదమ్మ పిన్నమొలమొల్కలు నేఁడివె ముద్దులాడి లేఁ
జన్నులు మిన్నలై పయఁటసందున వాఁగురుమూఁత లాడెడున్.

ఈ క్రిందిపద్య మొకటి యుపలబ్ధమయినది:—

సీ. పాటీరగంధఘ్నా ద్ఘోటీసముచిత
ఘాటీతిరస్కారి ఘోటకములు
కోటీందు వరకళా పోటీడ్జదంభోళి
దంభోళిసితశంఖ వ్రజంబు
చేటీవిటాళీ కవాటీఘనారామ
వాటీశుభగ్రామ వారములును

గీ ... ...

పృథుల సత్కుండలములు.

సీ. ప్రౌఢి గై కొంటి నీ[illegible]
[illegible] ప్రతత ప్రకాష్ఠ

శ్రీతి శ్రీకృష్ణరాయ ధాత్రీశునవలన
మనుకులుండెను పద్దార్య ఘనసుకవిని.

పుష్పగిరి తిమ్మకవి.

ఈయన ములికినాటి బ్రాహ్మణుడు. నెల్లూరిమండలమందలి మోడే గుంటలోనున్నవాఁడు. ఈయనకృతులుగా సమీరకుమారవిజయము, కొన్నిశతకములు నుపలబ్ధములు. కంకంటిపాపరాజునుత్తరరామాయణమీయనరచియించినదే యని లోకప్రతీతి. సమీరకుమారవిజయమునకు నుత్తరరామాయణమునకు శైలీభేదము గోచరించుటచే నాప్రతీతి విశ్వాస్యము కానేరదని కొందఱవాదము. గ్రంథద్వయమందలిపద్యైక్యము వారు పాటింపరు. తిమ్మకవినివాసగ్రామము చేరువ నుపలబ్ధమయినయొకప్రాఁతవ్రాఁత పుస్తకమున గ్రంథాంతగద్యమున, పాపరాజప్రమోదసంపాదనార్థము, తిమ్మకవి రచియించినట్లున్నది. తిమ్మకవి సాహాయ్యముచే నానాఁడు మఱియుఁ గొందఱు కవులలో గణన గాంచిరి. ద్విపదభాగవతకర్త తేకుమళ్ల రంగశాయకవి యిట్టివాఁడు.

మ. కమనీయంబగు నీదుకావ్యరస మాకర్ణించి నానాబుధుల్
సమఁడౌ నీతడు పూర్వసత్కవులకున్ సాబాసురే యంచు స్తో
త్రము గావింతురు శంభుజూటతటినీధంగ త్తరంగార్భటిన్
మమతాహంకృతిదూర పుష్పగిరితిమ్మా! సత్కవిగ్రామణీ!

అడిదము-సూరకవి.

చ. ఇరువదిమూఁడుపూరుషము లిప్పటికయ్యెఁగవిత్వవృత్తిచే
నరపతు లెల్ల మెచ్చఁబడు నాల్గుతరంబులుమించుపిమ్మటన్
వెరవగు జీవన స్థితిలభించుట. తొమ్మిదియేండ్లబూరుపార
శరమలు నిక్కలింగ వసుధాధవుచెంగట. నాశ్రయించుటల్.

పూసపాటి పెద్దవిజయరామమహారాజుగారు బొబ్బిలినుండి తిరిగివచ్చుచుండఁగాఁదోవలోఁజూచి సూరకవి చెప్పిన పద్యము కోటి!

సీ. గడిదేశిలలోపల గంతు వేయుటకేమి
యూఁదిపట్టి యరిపై దాఁటవలెను
సానసుగమొలకత్తి బిగియఁ జెక్కుటకేమి
వెఱవక వైరుల నఱకవలెను
మాటిమాటికిఁ బెద్దమాట లాడుటకేమి
యదలించి రిపులఁ జెండాడవలెను
ఱొమ్మున నెత్తుగందమ్ము పూయుటకేమి
గాయంపు నెత్తురుల్ గ్రమ్మవలెను
గీ. కాని లేకున్న సత్కీర్తి కాంతగలదె
ప్రాసపాటి కులాంభోధి పూర్ణసోమ
సమరజయభీమ గజపతి సార్వభౌమ
విమల సద్గుణధామ శ్రీ విజయరామ!

సూరకవి తన శిష్యులఁగూర్చి చెప్పినదట:—

గీ. పారమందిరి యక్కినపల్లి వారు
దుక్కిచేతనుదీర చెందువులకల్ల
దూసికృష్ణుండు చదువంగ దుఃఖపడును
ధీరుఁడైనిల్చె మరపాక సూరసుకవి.

చింతకాయ లిచ్చినవానిమీఁదిపద్యము:—

గీ. బండ్లునోడలంపట్టువు పలుకులైతె
చేరి వేఁడిన వీఁడ్లారెఁ జింతకాయ
కొండకొంబాపుల్లో రాచకొడుకుకన్న
కొంబముప వేల్పులో రేగాని పప్పి గాఁడు.

[illegible] పద్యము:—

గీ. [illegible]

బాచన్న పెద్దబూచి పట్టెఁ గానుక
బూచం బెరాత్రి వెఱతురు
బాచన్నను జూచి పట్టపగలే వెఱతుర్.

శృంగవరపుఁ గోట జమీనుదారు రాజభూపాలరాజుగారు విజయనగరపు బూసపాటి వారితోఁ బోరాడఁ బూనఁగాఁ జెప్పినపద్యము:—

గీ. విజయరామమహారాజవీరుఁడేలు
పట్టు మలికించె రాజభూపాలరాజు
కడమ మాటలకేమి యీ కాలమునను
బుట్టెనవ్వాని బులితోఁక గొఱ్ఱె కఱచె.

పర్లాకిమిడిరాజుగారిమీఁదఁ జెప్పినపద్యములు:—

క. గోవింద ద్వాదశివలె
నేవచ్చితి రాకరాక నీనగరికి నో
పావనగుణ నారాయణ
దేవమహారాజు సాహితీ నవభోజా.

క. నీవిచ్చుబత్తె కంర్చాక
భూవల్ల భుఁడిచ్చుత్యాగమున కెనవచ్చున్
పావనగుణ నారాయణ
దేవమహారాజ సాహితీనవభోజా.

క. వారిధికిని వారిధియే
మేరునగంబునకు సాటి మేరునగంబే
నారాయణదేవుకు సరి
నారాయణ దేవుగాక నరపతులెదురా.

పాలకొండను గూర్చి చెప్పినది:—

శా. రాజా జారు[illegible]మంత్రి విద్దయుండు [illegible]

కోజుల్ కొండలు జీవహింసకును సంకోచింప రెవ్వారికిన్
దాజీమీఁదట పాలకొండపురిలో దాక్షిణ్యశూన్యత్వ మీ
ఘాజీపట్టణ మేలవచ్చితిని నాపాపంబుసర్వేశ్వరా.

మ. నరసింగుండును వెంకటప్రాతుఁడును గృష్ణాపాత్రుఁడున్ నాయుఁడున్
శరభాపాత్రుఁడు పాలకొండధరణీపాత్రమాజ్య ఘోరేయులై
ధర నర్థిల్లెడు రామభద్ర నృపునాస్థానంబునం బంచముల్
చిరకాలంబుగవీరి వెంటఁదిరుగన్ జీచీ మనం బొప్పునే.

బత్తుల - అయ్యన్నయను దాతనుగూర్చి చెప్పిన వానిలో:—

క. ఇచ్చెడు వానికి రణమునఁ
జొచ్చెడు వానికిని గాక [illegible] రకీర్తుల్
వచ్చునె పందకు లోభికిఁ
బచ్చని విల్కాఁడవయ్య బత్తులయయ్యా!

గీ. చేఁదుఁబట్టు వేళఁజెలఁగి యేడ్చును బిడ్డ
యంతకంతసుఖము నదియెయిచ్చు
నర్థియడుగు వేళనది కష్టమనిపించు
ననఘచరిత బత్తు లయ్యనార్య.

పాలకొండ ప్రాంతమునుగూర్చి:—

శా. క్షేమాకీర్ణ వికీర్ణ ధామములు నక్షీణేక్షురంభాటవీ
స్తోమంబుల్ బహుశాలిధాన్యతతు లెచ్చోటన్ నదీమాతృక
గ్రామంబుల్ బహుశాగ్రహారము లనేకంబుల్ ధరంజూడఁగాఁ
ద్రామంబన్నదిలేదు శ్రీరగిరిదేశంబందు సందేనియున్.

కొత్రబాలకవియు మారకవియు సమకాలమువారు. వీరిద్వార వాద్గా
[illegible] పద్యతాలన పేరుగల కవి యొకఁడుండెనని చెప్పెదరు.

సీ. నరవానిగలమీఁద [illegible] చేరదానఁ
మారకవి [illegible]

కొండ్రుబాలకవియకుంత వాగ్ధాటికిఁ
బర్వతాలఁగాఁడు పారిపోరె.

ఒకప్పుడు నఱకవి బోయకొంగలబానుండి తప్పించుకొని చెప్పినది:-

మ. హనుమంతుం డెదుటన్ దివాకరసుతుం డాచెంత సౌమిత్రియున్
దను సేవింపఁగ జానకీవిభుఁడు వాత్సల్యంబుతో నిల్చి యిం
పున నన్నిప్పుడు గాచుచుండఁగను నీబోయాధముల్ కిన్కచే
ననుజంపంగలవారె రాఘుకులజన్మారంగరా యోత్తమా!

గంటము చేసియిచ్చిన కమసాలిమీఁదఁ జెప్పినది.

క. ముల్లోకంబులనాలుక
పల్లి పరశురాముకీర్తి ప్రబలివెలుంగన్
మల్లీ సుమవల్లిన్ జా
బిల్లిన్ మతిపాలవెల్లి భీష్మునితల్లిన్.

మన్నెదొరలమీఁది పద్యములు:—

క. అర్బుదములు న్యర్బుదములు
బర్బరదేశాధిపతులు పడిగాపులు నీ
దర్బారునఁ బడియుందురు
దోర్బలసంపన్న మన్నె దొరయోరికన్నా.

క. ధీరాగ్రణి శివరామ
త్మారమణుం డేలు చెముడు శంభుక్షురమా
పోరామారొంపిల్లా
పారాదాముంగజరాజ పాలెమ్మప్పా!

సమస్య.

ఉ. సారతరప్రబంధము లసత్యములా నొనరించునట్టిరా
మాలికవీంద్రుసాత జనని మాతమతంబును మాటిమాటికిన్
[illegible]
[illegible]

తన్నాదరించిన పొన్నుపాటి వేంకటమంత్రి స్వర్గస్థుఁడు కాఁగాఁ జెప్పినది.

మ. కరుణాసాగరుఁ బొన్నుపాటికులవేంకట్రామదాసుఁ డీ వసుం
ధరయందుంచక స్వర్గలోకమునకుం దర్లించి వావేమి ? త
త్పురి గల్పాదులు లేవె యాచకులకున్ ? భూయాచకశ్రేణి కె
వ్వరు దిక్కోమిది యొండిజగ్గడవుకావా ? వెఱ్ఱివై పల్కితిన్.

కొట్రబాల (భాస్కర) కవి.

ఈయనను గూర్చి యొకానొకభట్టుకవి చెప్పినది.

శా. భట్రాజుల్ నిరసించి పద్యములు చెప్పంబూనుచో మేటి యా
చట్రాతింబలె నున్నవానికిని నిచ్చల్ తెవ్వి పుట్టించునే
కుట్రల్ సేరనిసత్యసంధుఁ డని లోకుల్ మెచ్చ వర్తించు నీ
కొట్రాబాలకవీందుశేఖరుఁడు మాకుం బూజ్యుఁ డెల్లప్పుడున్.

[ఆభట్టుకవి ఆడిదమునూరకవిని గూర్చిచెప్పిన పద్యములు]

క. అంతా కవులము గామా
అంతింతో పద్యసమితి నల్లఁగ లేమా
దంతివి నీతో సమమా
కాంతాసుమబాణ ! సూరకవి నెఱజాణా !.

క. రవి తోఁచుఁగను భువితత్త్వము
భువిలోపల జనులనెల్ల బోషించు సదా
శివుఁ డెఱుఁగు నాట్యతత్త్వము
కవితాతత్త్వంబు సూరకవి యే యెఱుఁగున్.

కృష్ణిపాటి-వేంకటసుబ్బకవి.

ఈయన కర్నూలుమండలవాసి. ఇప్పటికి డెబ్బదియేండ్లకుఁ బూర్వమున్న వాఁడు. శ్రీహావంది శ్రీమత్సు [illegible] (పుష్పగిరి) శ్రీశంకరభారతీస్వామివారిని [illegible] బ్రాహ్మ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

భింపఁగాఁ గవిత్వమహత్త్వముచే నావర్ష బాధఁ దొలఁగించి శ్రీవారిచే గొప్ప
సమ్మానముఁ బడసినాఁడట! అప్పటి పద్యము లివి:—

ఉ. గొంద్రలుపెట్టి మేఘుఁ డతికోపమునన్ గురియంగఁ జొచ్చె మా
తండ్రి! మరుత్తనూజ! నను దబ్బఱకాఁడని రోఁచకుండ నీ
వేంద్రము నీవె మాన్పవలె వేఱువిధంబులఁ గాకయున్న మీ
తండ్రికినైనఁ జెప్పి జలదప్రతిబంధము మాన్పు మారుతీ!

శా. విద్యుత్పింగళమంగళేక్షణకృపావిర్భూత శ్రీకృష్ణిపా
డ్విద్వద్వేంకట సుబ్బసూరికవితో ద్వృత్తత్వమాలించి నీ
విద్యుద్గర్జనభర్జనాదు లడరన్ వేమారు వర్షింపకే
విద్యాశంకర భారతీవిజయమున్ విక్రాంతి వాటిల్లఁగాన్!

నశ్యమునుగూర్చి యీయనకును ఉయ్యాలవాడ నారసింహారెడ్డిగారి యా
స్థానపండితుఁడగు నోబళాచార్యులకును జరిగినసంభాషణపద్యములివి—

ఉ. నశ్యము లేదుగా! పవననందన దివ్యకటాక్ష వీక్షణా
వశ్యవరప్రభావ విభవానుభవాద్భుత భూమిభృ ద్ధనః
కైశ్యఘుమంఘుమం ఘుమిత గాంగఝురీ విలుఠ త్తరంగ సా
దృశ్య కవిత్వ తత్త్వ ముఖరీకృత వేంకట సుబ్బసూరికిన్.

శా. కోకో! నశ్య మవశ్య మీశ్వర జటా కోటీరటద్యోధునీ
ప్రాకాశోర్మిక సకాశ పేశల సుశబ్ద ప్రక్రియో పక్రమా
నేకగ్రంథ నిబంధనార్జిత సమున్నిద్ర ప్రతాపప్రధా
స్తోకశ్రీకర కృష్ణిపాటి కుల సింధుస్వచ్ఛ చంద్రోదయా!

అల్లమరాజు — సుబ్రహ్మణ్యకవి.

ఈయన యిప్పటికి ముప్పదేండ్లకు ముందున్న గొప్పకవి. బహుగ్రంథ
కర్త. పీఠికాపురాధీశ్వరుఁడగు రావు వేంకట మహీపతి గంగాధర రామారాయ
ప్రభునిచే సమ్మానితుఁడు. ప్రభు [illegible] జొచ్చించి [illegible]
చెప్పినపద్యములు:

క. శ్రీధర శౌరీ నైకం
బాధక శ్రీరావు వేంకటమహీధరగం
గాధర రామారాయ
క్ష్మాధరునిం బ్రోవు మెపుడుఁ గరుణాదృష్టిన్.

కాట్రావులపల్లె యప్పనీటి నూతులఁ గూర్చి చెప్పిన పద్యము.

క. దేవాసుర లబ్ధిఁదరువ
నావిర్భూత మయి హాలహాలమప్పుడు మహా
దేవునకున్ భీతిలి కా
ట్రావులపలి నూతులందు డాఁగెను జుండీ.

వైదికుని కవిత్వము నాక్షేపించు వారిఁగూర్చి చెప్పినది:—

ఉ. చందన శాఖి కన్న విరసంబగు బూరుగు మేలటన్న రీ
తిం దగి నట్లు వైదికకవిత్వసుధారసధారలెల్లఁ జె
ల్వొందఁగ భూతలంబున నియోగికవిత్వముతోడ సాటిరా
దందురు శెట్టిదంబగు నటించుదురు కొందఱు మూఢమానవుల్.

బుక్కపట్నం తిరుమల తాతాచార్యులు.

తెల్గు విశ్వగుణాదర్శకర్త యీతఁడు రోఁతగా బూతుఁబద్దెములను జెప్పుచుండు వాఁడట! మతుకుమల్లి—శాస్త్రిలను పద్యమడిగి యూరాయన లేద నఁగాఁ గోపించి యీక్రింది పద్యముచెప్పెను.

క. శాస్త్రులట యీ[illegible]
పాపాత్ముల మగఁడు వీనిపరువేమో కా
కాస్తెంత పద్య మడిగిన
[illegible]

[illegible] చెప్పినపద్యము:—
[illegible]
బుక్కపట్నం[illegible] బూదిచేసి

కొంటెకూఁతలు నేరుచుకొంటి వొగ
కుటిలతిరుమలతాతన్న! కొంటెదున్న.

తాతాచార్యుఁడు వైద్యముచేయునట! రోగము కుదుర్చుకొన్న వాఁడై యచ్చన్న యను నొకఁడు తానిచ్చెదనన్న యీ వియ్యాయకపోఁగా నీపద్యము నీ యాచార్యుఁడు చెప్పెను:—

క. పచ్చడము దుప్పటాయెను
విచ్చలవిడి తులసిపత్రి విడియం బాయెన్
అచ్చలు సగుబాటాయెను
అచ్చన్నా! నీదుకీర్తి యట్టిట్టాయెన్.

తురగా-వెంకమరాజుగారు.

ముదిసి ముప్పునఁబడినప్పు డీపద్యము చెప్పుకొన్నాఁడట! ఈయన స్వర్గస్థుఁడయి యిప్పటికి నిర్వది యేఁడ్లు కావచ్చినది.

ఉ. దార యడంగెఁ బిమ్మట సుదారుఁడు కొండనపట్టి తీసె దృ
క్సారము దూరమయ్యె నధికం బగుదేహపటుత్వ మాఱె నా
హారము వండిపెట్టుటకు వాఁడుదియుం గఱవయ్యె నేఁటి కీ
దారుణకష్ట మంచితిగదా నతలోకవిపన్నివారకా!

మాఁడభూషి-వేంకటాచార్యుఁడు.

ఈయన యిప్పటికి ముప్పదియేండ్లకు ముందు వైకుంఠవాసి యయ్యెను. విద్యా నభినవ పండితరాయ' లని యీయన బిరుదనామము. ఈయన తర్క వ్యాకరణములందు గొప్ప పండితుఁడు. సంస్కృతాంధ్రములందు గొప్పకవి. శతావధానా ష్టావధాన చాతుర్యమం దీయన జగజ్జెట్టి. ఏక సంధాగ్రాహి. సనప్పాకం-అనంతాచార్యులుగా రీయన ప్రాణమిత్రము. అనంతాచార్యుల గారి దగ్గఱ కొకప్పు డవలి ప్రుఁడుగు నొక యజ్ఞవేదపు విద్యార్థుఁడు వచ్చి స్వరచితము లయిన శ్లోకములను జదువుచు [illegible] మండఁగా వేంకటాచార్యులుగారు [illegible]

ఆత్మౌత్కృష్ట్య ప్రశంసాపరాయణుఁడుగానున్న యాపండితునితో "అయ్యా! యీశ్లోకములు చిన్ననాఁడు మానాయనగారు నాకుఁ జెప్పిరి. ప్రాచీన కవి కృతము లయిన యీశ్లోకముల ననంతాచార్యులుగా రెఱుఁగరుగదా యని యాత్మీయములుగాఁ జదువ నారంభించితిరా?" యని యడ్డుపలికిరట. కుపితుఁడై వెడవర్వ్వనవ్వి యా యరవదేశపుఁ బండితుఁడు, వేంకటాచార్యులుగారి నెఱుఁగక, "యేదీ నీకు వచ్చునేని చదువుము రచించినవాఁడను నేనే యిక్కడనుండఁగా నాతోనే యిట్లు పలికెద వేమయ్యా! ఎవ్వర వీవు?" అని తుటారించెనట! ఇదిగో చదువుచున్నానని వేంకటాచార్యులుగా రన్నింటిని నేకసంథాగ్రహణమున నప్పగించిరి. వెల్లఁబోయి యా పండితుఁడు వేఁడుకొనెనట! మీ మాహాత్మ్యము నెఱుఁగనైతిని మన్నింపుఁడని; ఈవిషయ మనంతాచార్యులుగారివలననే నేను విన్నాను. వేంకటాచార్యులుగారు రచియించిన రామావధూటి తారావళినుండి కొన్నిపద్యములు:—

సీ. శ్రీరాధికాపరిష్వంగజ సంతోష
    పినవుఁడౌ శ్రీకృష్ణవిభున కెరఁగి
సకల విద్యావాప్తి సాధనభూతయౌ
    శారదాంబకు నమస్కారములిడి
లౌహితికానంద ప్రవాహ పూరక మైన
    శృంగారరస మాత్మ నిరవుకొలిపి
మదన సామ్రాజ్య సింహాసనారూఢులై
    పూజించు రసికశేఖరుల నెంచి
గీ. వివిధభారతీ శాస్త్రపాండిత్యభూత మహిమ
    [illegible] సన్మార్గ [illegible] నెవ్వలిచినీస
    పద్య[illegible]మాలిక[illegible]విదుల
    [illegible] గూర్తి రామావధూటి.

సీ. చక్కని కెమ్మోవి సరసంపుఁబలుకులు
బారైన కురులు పొల్పారు బొమలు
సొగసైనచూపులు సోగకన్నులు తళుకు
దేరుచెక్కులు కాంతు లూరు నొసలు
తీరైనచుబుకంబు దిద్దిన శ్రీమాన్ల
లేఖయు మృదువైన లేతఁనగవు
కుదురైన రదనల్ గుమ్మబుగ్గలు సంప
మగునాస నాసికామండనములు
గీ. కలిగిచెలువొందు నీమోముఁదలచి సలచి
తాల్మిచెడి బెట్టుకై కొంతధైర్యమూని
గుట్టుచెడకుండఁ గాలంబు నెట్టుచుంటి
మరునిరతనాలపేటి రామావధూటి.
సీ. కనుమూసి నంతలోఁ గలకల నవ్వుచు
వచ్చికౌఁగిటఁజేర్చి ముచ్చటాడి
మోముమోమునఁజేర్చి ముద్దుల నూరార్చి
సారెసారెకు మోవిచప్పరించి
నన్నిట్టు లెడబాయ న్యాయమా మీకని
యతినిష్ఠురము లాడునంతలోన
మేల్కని నలుదెసల్ మిణుకుచుఁ జూచి క
న్నీరు మున్నీరుగా నెగడఁబ్రతిది
గీ. కంబు రాత్రులు నిటులుండె నాయవస్థ;
యిట్లుకలలోన నన్నలయించకుండె
వారిజాతాక్షి నాతోడ వచ్చియుట్టె
మమతతో నుండరాదె రామావధూటి.

సీ. నీమోము నీగోము నీమోవి నీతావి
నీసౌరు నీతీరు నీకుఁజగును
నీచనుల్ నీకను ల్నీకౌను నీమేను
నీతొడ ల్నీనడల్ నీకుఁదగును
నీగుట్టు నీబెట్టు నీకురుల్ నీమరుల్
నీచెల్మి నీతాల్మి నీకుఁదగును
నీతళుక్కు నీ బెళుకు నీనీటు నీగోటు
నీహొయల్ నీలయల్ నీకుఁదగును

గీ. నీకుఁదగినట్టి పురుషుఁడ నేన నాకుఁ
దగినసుందరి వీవ కాఁ దలఁచి చాల
వలచి యన్యోన్యమతముని గొలిచిమిగుల
మంచితో నుంటిమిగదె రామావధూటి.

సీ. ఒకనాఁటి కలలోన సకియనీకాలిపాఁ
జేబులో జందెంబు చిక్కునట్లు
ఒకనాఁటికలలోన సకియనీ చేతిపోఁ
చీలోన నాకురుల్ చిక్కినట్లు
ఒకనాఁటికలలోన సకియ కాఁగిటఁజేర్చ
తతిగంటె గడ్డానఁదాఁకి నట్లు
ఒకనాఁటి కలలోన సకియ మెల్లననాడు
గూబలో కోక్కొరోకొయనినట్లు

గీ. ఇన్నివిధముల వచ్చుట నున్ననాఁటి
[illegible]యూ గలలోన వచ్చియుంటి
[illegible]చ్చుచున్నవి నమ్ముఁడాపసి[illegible]
మరుఁడు విల్లెక్కు వేసె రామావధూటి.

సీ. నమ్మినవాని నన్యాయంబు సేయుట
కాశిలో గోహత్యగాదె కలికి
వలచి వచ్చినవాని వంచనల్ సేయుట
నరహత్యగాదె పున్నాగవేణి
చెలిమికోరినవానిఁ జేపట్టి విడుచుట
బ్రహ్మహత్యయె కాదె పంకజాక్షి
అడితప్పినదోష మన్నిదోషములలో
మొదటిదోషము సుమీ మోహనాంగి
గీ. నిన్ను నమ్మితి వలచితి నీవు నన్నుఁ
బ్రేమఁజేపట్టితివి యింక విడువననుచు
బాసజేసితి విప్పుడీ పగిదిఁగూర్మి
మఱచిపోవంగఁ దగునె రామావధూటి.
సీ. చంద్రఖండంబుపైఁ జంద్రిఖండమురేక
నుదుటఁ గుంకుమవంకఁ బదిలపఱిచి
కొండలపై మంచు నిండియుండిన రీతిఁ
జనులపై మైరేకఁ జక్కపఱిచి
కలువరేకులఁ దుమ్మెదలు వ్రాలి యున్నట్లు
కనుదోయి నంజనంబును ఘటించి
బంగారు ప్రతిమలఁ బటికనార్చినరీతి
లలిజిల్గు మల్లుసెల్లా ధరించి
గీ. యంగిజప్రభు విజయ కామాళిలపగిదిఁ
గాళ్ల నందెలు పాంజేబుల్ ఘల్లురనుచు
వెరాయు మెల్లన వచ్చి నాప్రోలనిలుఁచుము
శీవిమఱువంగఁదరమె రామావధూటి.

సీ. ఒకనాఁడు మేడపై నొంటిగా కిటికీకి
తెల్లబిగించి శయించువేళ
చల్లగా నేవచ్చి మెల్లమెల్లనె ముద్దు
లిడఁబోవఁగాఁ ద్రుళ్ళిపడి బిరాన
లేచి చెంగట నన్నుఁ జూచి పెబాసు రా
రండి యటంచు నురంబుపైకి
తిగిచి నాచిబుకంబుఁ దివురుచు నవ్వుచు
మధుర వాక్యముల నక్క మరులుకొల్పి
గీ. సురసులైనట్టి నీవంటి జాణలిట్లు
వెలుల మాసంబులను బయల్ సేయవగునె
యంచుమంచిగ బోధించి నట్టి నేర్పు
మదికి మఱవంగఁ దరమె రామావధూటి.
సీ. చిననాఁటినుండి విజృంభించి సఖులతోఁ
బొందు పొసర్చితిఁ గుందరదన
యీలాటి మోహంబులీలాటి విరహంబు
లేనాఁడెఱుంగనే యిగురుఁబోఁడి
నీవంటిచెలియతో నేస్త మబ్బెనటంచుఁ
జాలఁ బొంగితిగదే జలజగంధి
యిప్పుడీక్లైడ బాసియేఁగుట నాపూర్వ
పుణ్యంబుగాఁ బోలుఁ బూవుఁబోఁడి
గీ. యింతపాపంబు జగతిలోనె చట్టునైనఁ
గలదె నాపాపమిటు పండెఁగా త్రైయైనఁ
దరుణి నీమది కరుణ మాత్రంబు తప్పి
పోవకున్నను జాలు రామావధూటి.

సీ. పోఁటిసే మారికిఁబోవలె ననుచునే
నొక్కింత పలుకంగ నుస్సురనుచు
నెప్పుడుఁ బ్రయాణాలె యేమిసేతు నటంచుఁ
గనుఁగొలఁకుల నీరుగ్రమ్మఁగొంత
సేపున "కెప్పుడు విచ్చేయుదు రొక్కొ! యు
• చ్చటనె యచ్చటల ముచ్చటల మరగి
యుందురో" యన భయంబొందినే నెన్నటి
కిని నట్టివాఁడఁగా నని పలుకఁగ

గీ. ఒట్టుసుండి తప్పక హుటాహుటిగ రండి
యనుచుఁగౌఁగిటఁ జేర్చి బాష్పాంబులొలుక
సేవపోవచ్చు ననుచుఁ బ్రార్థించునట్టి
మంచి మఱవఁగఁదరమె రామావధూటి.

సీ. ధరలోన జన్మమెత్తంగ నేమి ఫలంబు
సరస విద్యల నెల్లఁ జదువవలయు
చదివిన నేమాయె స్వారస్య మెఱిఁగిన
చెలియతో స్నేహంబు సేయవలయు
చేసినమాయెఁ జిడిముడిలేక వి
చ్చలవిడిముచ్చట్ల మెలఁగవలయు
మెలఁగిననేమాయె నెనబాయ కెల్లప్పు
డేకీభవించివర్తింప వలయు

గీ. అటులవర్తింప నేమాయె నవ్విధమునఁ
జెపనిప్రేమలతోఁ దనర్చెడు సేవలయు
నహూహాయివియెల్లఁ బూర్వపుణ్యమునఁగాక
మనుజులకు వీలుపడునె రామావధూటి.

సీ. మేపలోఁ జన్నీళ్లు మెండుగాఁ జల్లించి
తడిసియొత్తించి జేచాఁప లిడి సుమముల
తల్పంబుఁ బఱచి చెంతల మిన్నగాఁ బన్న
తులను పాడావాలవలను గప్పి
సీసాలు చక్కెరల్ జీడిపప్పులును బా
దముపప్పులును మంచిద్రాక్షపండ్లు
కజ్జాయములు మంచిఖర్జూరముల్గల
పళ్లెముల్ ప్రేమతో భద్రపఱచి
గీ. భోజనమొసర్చి నేను రాఁ బొలుపువీఱ
శయ్యపైఁ జేర్చి యుచితోపచారములను
వేసఁగిపగళ్లు సుఖియింపఁ జేసినట్టి
మంచిమఱవంగఁ దరమె రామావధూటి.
సీ. కమలాక్షి నీమోముఁ గనుఁగొన్న నాకన్ను
లేమియుఁ గనుఁగొన నేవగించు
బింబోష్ఠి నీమోవిని గ్రోలు నాజిహ్వ
యేమియుఁ గ్రోలంగ నేవగించు
కలవాణి నీదు పల్కులు విన్న నావీను
లేమియును వినంగ నేవగించు
గనకాంగి నీతోడఁ గలసిన నాదు మే
నేమియుఁ స్పృశియింప నేవగించు
గీ. సరసిరుహగంధి నీ మేనిపరిమళంబుఁ
గొన్న నానాస యొందియు మూరొనఁగఁబోదు
అహాహా! పంచేంద్రియములు నీయందె నాఁటి
మఱల విడ నేమిసేతు రామావధూటి.

సీ. సౌధంబుపై నీళ్లు చల్లించిచిమ్మించి
చాపలు పఱపించిచాఱు రత్న
కంబళంబులువేసి ఘనహంసతూలికా
తల్పంబుఁ బఱపించి తమకమలర
సందుపై ననుఁజేర్చియగరుగంధముఁబూసి
చలువపన్నీరులు చల్లి మల్లె
పూచెండులును జాజిపూదండ లురమున
వేసిచల్లనిగాలి వీచుచుండ
గీ. రమణ నీరీతి వేసవిరాత్రులందు
రాగమెచ్చంగ నిశ్శేష భోగములను
నన్నుసుఖియింపఁ జేసిననాఁటికూర్మి
మదికిమఱవంగ వశమె రామావధూటి.
సీ. ఉదయమేలేచి నిశ వదలలేకైదాఱు
గడియలవఱకుండి కదలి మేడ
డిగివచ్చుచో వాకిటికిముందు గుబగుబ
నీవేఁగి యీవలనావలఁగని
సైయన నేవేగఁజని బసలోఁగల
పనులెల్లఁదీర్చి సాపాటుచేసి
గంధంబుఁబూసి వేడ్కలమించి కెలఁకుల
నమ్మలక్కలు వెఱఁగందిచూడ
గీ. నీటుగావచ్చుచోఁ జూచి నేఁడు దృష్టి
తాఁకునని ప్రొద్దుగ్రుంకినతత్క్షణంబు
జీడిగింజలదృష్టి తీసినవిధంబు
మఱచిపోవంగఁదరమె రామావధూటి.

సీ. ఊరునేఁ జేసైలు దేరుట నిశ్చయం
బైనదో నెదురుమాటాడలేక
మోము వెల్వెలఁబోవ ముచ్చటాడుచునుండి
ధ్యానంబు వేఱుగాఁదల్లడిలుచు
ఆమాటలీమాట లడుగుచు నుచితోప
చారముల్ సేయుచు గారవమున
భోజనానంతరంబునను దమ్ములము గు
ణాన్వితంబుగ నిచ్చియవలఁ జేయి

గీ. చేతిలోనుంచి యూరికి క్షేమముగను
బోయి శీఘ్రంబు రమ్మని పొలుపుమీఱ
నన్నుఁ బంపిన యానాఁటి నైపుణంబు
మఱచిపోవంగఁదరమె రామావధూటి.

సీ. కనుపులోఁగమ్మని కాంక్షలూరుచునుండు
నిమజ్జాపకము సేయఁగనకగాత్రి
కనులకేమో తెళుక్కను నల్లుగాఁదోఁచు
నిన్నెన్న సౌదామనీలతాంగి
నిలువెల్ల నేమేమొ పులకించు నీతీరు
స్మరియించ శీతాంశురుచిరసుముఖి
సారెకు నేమేమొ నోరూరుచుండు నీ
మాటలఁదలప బింబాధరోష్ఠి

గీ. యోచనగనుండుమది కేమి తోఁచకుండు
దిగులుగానుండు మరుమాయ దెలియకుండఁ
దైవమిఁక ముందెటులం జేయఁదలఁచినాఁడొ
మనకుఁ దెలియంగరాదు రామావధూటి.

సీ. ధరలో ననేకసుందరులుండు రైన వా
రలయందు నెందుఁ జీవలెనె మంచి
గుణము విశ్వాసంబు కుదురు సత్యముతప్ప
కుండుట యుక్తి మయుక్తి మెఱిఁగి
తివురుట వినయవిధేయత లభిమాన
మాదరంబు దయామయాంతరంగ
మందంబు చందంబు నళుకును బెళుకును
సమయంబు ననుచెంపు సౌష్ఠవంబు
గీ. దగిన సరసునిఁ జేపట్టి తప్పు లొప్పు
లెఱిఁగి విడువక ప్రేమచే నేలికొనుట
తెలివి తేట లుపాయముల్ లలితవాక్య
మాధురియు నిన్ని గలవె రామావధూటి.
సీ. నీయాత్మ నాయాత్మ నిజముగా నొకటంచు
నామనంబునఁ జాలనమ్మియుంటి
నాతోడఁ జేసిన నమ్మిక లెప్పుడుఁ
మఱచిపోవని దృఢపఱచియుంటి
నెవరెన్ని చెప్పిన నీకనన్ను విడనాడ
వంచు నామది నిశ్చయించుకొంటి
మనశరీరము లున్నమట్టుకు మనలోనఁ
బొరకల్గదని తలపోసియుంటి
గీ. వనితరో యిప్పు డిటు కాలవశముచేత
మనల కెడబాపు కల్గె నీమదివిరక్తి
బొరయ లోఁగడసంగతుల్ మఱచిపోవ
మంచిమార్గము కాదు రామావధూటి!

సీ. ఘనమైన మోహంబుఁ గలవాఁడనౌనాఁటచే
లయిన నే నికింత తెలుపవలసె
కట్టుకై యభిమానపడు వాఁడనౌనాఁటచేఁ
దెలిప నేకింత బోధింపవలసెఁ
ప్రాజ్ఞానుభవమానపడువాఁడనౌనాఁటచే
నింతి ని న్నింత ప్రార్థింపవలసెఁ
జెలిమిపై లక్ష్యంబు గలవాఁడనౌనాఁటచే
నసితనీకింతగా వ్రాయవలసెఁ
గీ. గాకతమతము యక్కఱల్ గడపుకొనెడు
వారలందఱితో పాటివాఁడనైన
నింతయేటికి? నీకు నొక్కింతయైన
మనసునను దయలేదు రామావధూటి.
సీ. నీమోము నే నొక్కనిముసంబు గనుఁగొన
శశియేటి కనిపించుఁ జంద్రవదన!
నీమోవి నే నొక్కనిముస మానిన దొండ
పండేటి కనిపించుఁ బల్లవోష్ఠి
నీకనులే నొక్కనిమిషంబు గనినఁ బ
ద్మమ్మేటి కనిపించుఁ దరళనయన
నీబాహుల్ నే నొక్కనిమిషంబు గనుఁగొన్న
విల్లేటికనిపించు వలపితజ్ఞ
గీ. నీదుచెక్కులు నే నొక్కనిమిషమైన
గనిన నద్దంబు లేమిటి కనుచుఁదోఁచు
నిట్టి నినుఁ బాసియున్న నాకిపుడు జన్మ
మేవ్యర్థమయి తోఁచు రామావధూటి.

సీ. శ్రీమించు నెమ్మోము తామరవిరి తళ్కుఁ
గన్నులు విరిసినకైరవములు
కుదురైనరవనముల్ కుంభకుట్మలములు
తీరైన నాసిక తిలసుమంబు
తేటశాధరోష్ఠంబు దాసానిపుష్పంబు
పొలుపైన పొక్కిలి పొన్నపువ్వు
ఆనోఁక లగుజంఘ లరఁటి పూమొగ్గలు
చక్కని మెయి శిరీషప్రసూన
గీ. మహాహా మును మంచిమంచి పూ లరసి తెచ్చి
పాదవి నెమ్మేనుఁ జేసెఁగాబోలు బ్రహ్మ
దాన నిల గల యెల్ల సుందరులలోన
మాకు స్పృహణీయవైతి రామావధూటి.
సీ. నారంగములు బృహన్నారంగములుగల్గి
విలసిల్లు నుద్యాన వీథులందు
కాదంబములు పద్మకాదంబములు గల్గి
తనరారు కాసార తటములందు
పర్యంకములు మహాపర్యంకములు గల్గి
వినుతికెక్కిన సౌధవీథులందు
మణిపుత్త్రికలు నభోమణి పుత్త్రికలు గల్గి
సౌరుమీరినచంద్రశాలలందు
గీ. మనమున మనముల మోహ ముమ్మరముగాఁగ
మరునిఁ బూజించి మించి యేటి రతుల
నతులసంగతులను దేలి సమ్మతుల మీఱి
తేలియుంటిమి గదవె రామావధూటి.

ప్రతాపరుద్రచక్రవర్తి.

సీ. పూర్వాపరాబ్ధులు పాలిమేరలై యుండ
నేరాజు జగమెల్ల నేలఁగల్గె
లక్షింపఁ దొమ్మిది లక్షలవిలుకాండ్రు
నేరాజుబలములో నెలమిఁ గలరు
ధరణి నెబ్బదియేడుగురు నాయకోత్తము
లేరాజు సేవింతు రిచ్చగించి
దాక్షిణాత్యుల నెల్లఁ దఱిమి జయస్తంభ
మేరాజు నిల్పె రామేశ్వరాన
గీ. అతఁడు కాకతివీరరుద్రావనీశుఁ
డమ్మహారాజు చెప్పంగ నలరె ధాత్రి
రాజశేఖరుఁ డెంతయు రమణతోడ
జగముపాలించు భూలోకచక్రవర్తి.

మైలమభీమన.

ఈతని పేరఁ గల్గుపద్యములు ("గరళపుముద్ద—" ఏఱువభీమ—) వే(లే)ములవాడభీమకవికృతములుగా లక్షణగ్రంథములం దుదాహరింపఁబడినవి. ఈ క్రింద నుదాహరింపఁబడుపద్యములెల్ల నొక్కపరుసలోనివే యగుటచే నొక్కరిచేతనే (భీమకవిచేత) రచియింపఁబడిన వనుకొనెదను. భీమకవిపద్యములు
133 సాహిణిమారన, చాళుక్యచొక్కభూపతి, సాగిపోతరాజు, కళింగగంగు (చోడ
150 గంగఁడు) తెలుంగాధీశుఁడు, మైలమభీముడు, వనువారికిఁ బ్రశస్తించినవి యగుటచేత, నాయందఱు సమకాలమువారు కాఁదగుదురు. భీమకవినిగూర్చి "ప్రబంధరత్నావళి" పీఠికలోఁ గొంత విస్తరించి చర్చించియున్నాను. విజయనగరసంస్థానపుఁబ్రభువులగు పూసపాటివారి శ్రీమైలమభీమనసంబంధులట! ఈతఁడు ఏలేరు, కమ్మి, వేంగి, కళింగలను జయించినట్లు పద్యములం దున్నది. ఏఱువభీమ [illegible] పద్యము లొక్కనివే.

[illegible] క్రీ. శ. 772 - 1000. [illegible]
[illegible] 1000 - 1067.

ఉ. యాచక ఖేచరుండు సుగుణాంబుధి మైలమభీముఁ డీల్గినన్
జూచి వరించె రంభ యొడఁజొచ్చెఁదిలోత్తమ; దారినిద్దఱన్
ద్రోచె ఘృతాచి ముగ్గురకు దొడ్డడి కయ్యమువుట్టె నంతలో
నాఁచుకపోయె ముక్తిసతి నవ్విరి యద్దశఁ జూచి నిర్జరుల్
నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరన్

[ఇందలికడపటిచరణము నాచనసోముని హరివంశమందునుగలదు.]

చ. అహితులఁ దాఁకి పోరునెడ నంబుధికల్గిననాఁటిరాము నా
గ్రహణమునాఁటిపార్థు గదఁగాఁ గారవు నేసిననాఁటిభీము నా
గ్రహ మెసగం బురత్రయముఁ గాల్చిననాఁటిలలాటలోచనున్
మహి నుపమింపఁగాఁదగునె మైలభీముని భీమవిక్రమున్.

ఉ. పన్ని తురంగమంబునకుఁ బక్కెర వెట్టినవార్త చారుచే
విన్న భయంబునంగలఁగి వేసట్టునాఁటనె చక్ర(?)గోట్టముల్
మన్నియపట్టణంబులును మక్కిన వేంగి కళింగ లాదిగా
నిన్నియు నొక్కపె ట్టైగసె నేలువభీమన్నపాలు ధాటికిన్

క. ఆరివరు లేలువభీముని
పోరువున మనలేరు చిచ్చుపొంతను వెన్నె
తెరువునఁ బైసరై జూడరి
సిరిరైయి రేస్పేట్టుక్రింద జిల్లెడుచెట్టై.

ఉ. ఆలములో నరాతులకు హమ్మనిమార్గాననచ్చునే మహో
కాళికి శూలికిన్ బ్రళయకాలపుగాలికి రాహువేంద్రుబా
ణాళికిఁ బక్షినాయకతనఖాళికి మత్తగజేంద్రశాలిదం
ష్ట్రాళికి దావపావకశిఖాళికి మైలమభీమువాలికిన్.

ఉ. నేరుపు బ్రహ్మఁజేరె నిజనిర్మలతేజము వారిర్యులజేరె నా
కారము కాముఁజేరె నధికం బగుసత్కృ యానంతుఁజేరె గం

ధీరత వార్ధిఁ జేరెఁ గలపెంపు కులాద్రులఁ జేరెఁ గీర్తిదా
నూఱట లేక త్రిమ్మరుచు నున్నది మైలమభీముఁ డీల్గినన్.

చ. గరళపుముద్దలోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొలిమి యురగాధిపుకోఱలు పట్టుకార్లు ది
క్కరిపటీశిరంబు దాయ లయకాలుఁడు కమ్మరి యై సృజించెసం
హరణగుణాభిరాముఁ డగు మైలమభీమనఖడ్గపుత్రికన్.

మ. తెరపంబాఱి వధూటి దాఁకినఁ బయోధిం [illegible]చినన్ శైలగ
హ్వరముల్ దూఱినఁ జిక్కభీముఁడు నృపవ్రాతంబుఁ బోనిచ్చునే
గరుడండై చని పట్టు మింటితుద నుగ్రగ్రాహమై చొచ్చి సా
గరమధ్యంబున ద్రిమ్మంగుఁ బట్టుకొను సింగంబై గుహాంతంబునన్.

క. అలుకుఁ జిక్కభీముఁడు
వా లతివేగమునఁ బెఱికి నడితుడగవియన్,
ద్రేలిపడఁ బడుగు నేసెను ?
ఏలేరును గసిమి భైరవేశుం డెఱుఁగన్

ఉ. వీరగుణప్రతాపగుణవిశ్రుత! మైలను భీమ నీయశం
బారభమానతారకరహారవిలాసము నీనికేతనం
బారభమానతారకరహారవిలాసము నీభుజార్గళం
బారభమానతారకరహారవిలాసము చిత్ర మిద్ధరన్.

ఉ. ఖండనభీమ నీయెదుర బాఱక నిల్చిన శాత్రవుల్ బ్రహ్మా
ండలపుండరీకపురనాకనివాసులు నోర్చినన్ బ్రహ్మా
ండలపుండరీకపురనాకనివాసులు చచ్చినన్ బ్రహ్మా
ండలపుండరీకపురనాకనివాసులు చిత్ర మిద్ధరన్.

చ. విదితగుణప్రతాపగుణవిశ్రుత మైలమభీమభూప నీ
పదిలపుఖడ్గధారఁ దెగి పాటినవీరుఁడు గోపురంబుపై

విదితసువర్ణరత్నమయవేదికమీఁదను నిల్చి కాంచు నా
షదిపదు లగ్నిహోత్రులను బన్నిరుసూర్యుల నూఱుచంద్రులన్.

చ. అసమునఁ గాసికానగరమం దసువుల్ త్యజియించినంతనే
యసదృశ మైనకన్నుగల దచ్చట మైలపుభీమభూప నీ
యసిఁ దెగిపడ్డవైరులకు నంబకముల్ పదినూఱులయ్యె నీ
యసికిని వారణాసికిని నంతర మెంత దలంచిచూచినన్.

మాచయబ్రహ్మడు.

ఈతఁడు, నాచనసోమునివసంతవిలాసకృతికిఁ బతియని, యాగ్రంథ మందలి మొదటిపద్యమిది యని శ్రీరామకృష్ణకవిగా రుదాహరించినారు.

శా. శ్రీచన్నుంగ్రవక్రేవఁ గ్రొమ్మెఱుఁగులన్ శృంగారవుందోఁటకున్
బ్రాచీనం బగుచున్నవింశతినఖప్రౌఢిన్ సుఖాంభోధి వే
లాచంద్రోదయమైనదేవుఁడు కృపాలంకారచిత్తంబునన్
జూచున్ మాచయబ్రహ్మధీమణిఁ గవిస్తోమైకచింతామణికిన్.

ఈతనిఁగూర్చి చాటువు:—

సీ. కమలంబునకుఁ బుట్టి కమలంబుచుట్టమై
కమలంబు తననాభిఁ గాంచిగాక
గంగకు నుదయించి గంగ నాదలఁదాల్చి
గంగలో భువనంబు గలపిగాక
జలరాశి జన్మించి జలరాశి లంఘించి
జలరాశి బాణాగ్నిఁ జమరిగాక
వహ్నికి నుదయించి వహ్ని నెచ్చెలిఁ జేసి
వహ్ని ఖాండవముపైఁ బ్రాఁకిగాక

గీ. ఊర కెవ్వారు నీతోడ నోరయువారు
బుద్ధితేజోరమాశౌర్యభూతి యత్న

కాంతి విక్రమఖ్యాతి సంగతుల వెలసి
ప్రాభవోదార! మాధయబ్రహ్మక్షీర. → పోతుగంటి మైలాసడు

సీ. బలిమిఁ బ్రతాపునికొలువ్రనాయంకుల
కుంచెలు మాన్పినగురుభుజుండు
భువి దొడ్డమారెమ్మగవిని దూరుచు నగ్గ
ప్రకట విద్వేషి నాయఁకులమగఁడు
ఎలమి డెబ్బది యేడ్డు రలరాఁగ గొల్చిరా
రుద్రదేవుని యొద్ద భద్రగజము
నరతేర నందఱుఁ జాలంగఁ గరిఁ ద్రోచి
హరిదంతి భీమాంకుఁ డనఁగఁ బరఁగి

గీ. ధరణిలోన వెలయుదండాదుగండాంక
భీమనృపతిపుత్త్రి పృథులగోత్ర
పోతుగంటి మైలభూపాల! నీచేతి
హేతి కదున నిల్వ నెందు లేరు.

సీ మానికికొండదొడ్డ మన్నెవేశ్యాభుజం
గాంకుబొమ్మయదేవు నాజిఁ జరపె.
ఈసునఁ బైపడ్డబోసంగికడదాఁక
పరఁగ మంగయసేని భంగపఱచె
పోరిలో మెఱయుకొండమారినల్లయరడ్డి
... వెసఁ జీమ లేటిబయలు
నుప్పరపల్లొద్ద నుద్వృత్తిఁ బైపడి
ఢిల్లి తురుష్కుల ద్రుళ్లడంచె
ఢిల్లిలో తెలుగుబిజ్జ లన్నృపాలునిగెల్చి
తావిశలకీర్తిధర్మగతిని నిల్పె?

గీ. భీమభూపాలసుతుఁడు తద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమిత సత్యప్రియుండు
ఘనభుజాశాలియగు పోతు గంటుమైలి.

సీ. ఢిల్లిలో సురధానుఁ డొల్లి వేదిధరాది [?]
దృష్టుండు ప్రత్యక్షసాక్షిగాఁగ
మహనీయజయశాలి మలికినేమారుండు
జగదేకశూరులు సాక్షిగాఁగ
జగతిపై డబ్బదేడుగురు నాయంకులు
నక్షీణబలయుతుల్ సాక్షిగాఁగ
సహజసాహస యుద్ధసన్నద్ధవరభటా
శ్రయమైన దాకోలు సాక్షిగాఁగఁ

గీ. సూర్యవంశోదయ ఖ్యాతుఁడాఖ్య తెలుఁగు
బిజ్జలన్నృపాలుఁ గెల్చెఁ దద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్యప్రియుండు
ఘనభుజాశాలియగు పోతుగంటుమైలి.

ఈయనకే మఱికి.

సీ. మాయురే భాళోటమల్ల సంహారణాంక
చాఁగరే తెలుఁగుబిజ్జలవిభాళ
హాహా సముద్ధతాహవవైరిగజభీమ
మేలు మేలు కుమపిశాళిగోత్ర
హోహో సత్కీర్తి సముచ్ఛ్రిత బ్రహ్మాండ
హా హేమప్రశస్తసంతానమగండ
అవుర పాంబాదేశహన్నిబ్బరగండ
బళి జేతిదంప భూపాలవళినాఁగ

గీ. యనుచుఁ గొనియాడుచుండు నిన్నర్థిజనులు
మగధమాళవనేపాళమత్స్యసకల
భీమభూపాల సత్పాత్రపూతచరిత్ర
విభవనాభాగ మైలభూవిభునినాగ!

ఉ. వల్లభ! భోగభాగ్యసురవల్లభ! చారువివేకశారదా
వల్లభ! నిత్యసత్యరఘువల్లభ! ధర్మవిచారద్రౌపదీ
వల్లభ! వాగ్విలాసఫణివల్లభ! కాంతి విహారశారదా
వల్లభ! చింతితార్థప్రదవల్లభ! అబ్బనృపాలువల్లభా!

మ. కదిలెన్ ఖండియరాయవల్లభుఁడు వేడ్కన్ దాడి యీధాత్రిపై
యదె ఛత్రం బదె చామరం బదె హయం బన్నన్ భయభ్రాంతులై
కదనోర్వీధరచాపచక్రధృతిగాఖడ్గాది శస్త్రాస్త్రముల్
చెదరన్ వైచిత దీయవైరులుగిరుల్ సంప్రాప్తులై రక్కటా!

ఆతనికొడుకు.

ఉ. భండన మాటపట్టు జయభామిని నెచ్చెలి చండవిద్విష
న్మండలి దేహ రక్తములు మానక పానకముల్ గ్రసించు ను
ద్దండత డాకినుల్ సఖులు తక్కినభూతము లర్థి లిమ్మహిన్
ఖండియరాయవల్లభుని గన్నన్పపాలకరాసి పుత్త్రికిన్.

ఆతనియనుజుండు.

సీ. ప్రతిపక్షసుండకీ బంధుర స్తనముల
పసుపుపయ్యెదలకుఁ బాయు తెరువు
రిపురాయభామినీవిపులధమ్మిల్లంబు
విరులనెత్తావికి వీడుకోలు
శాత్రవకామినీ చటులనేత్రంబుల
కలికికాటుకలకుఁ గానివావి

అరిరాయభామినీయాననాంబుజములు
సొబఁగు పెంపెసలారఁ జూడ్కి కెంపు
గీ. చేసి నారాఁ ధాత్రి నేలేకరాసి
నైరిగజభీమ వల్లభేశ్వరకుమార
వరజహితతేజ ! కామినీజనమనోజ
బహుతరాటోప సింగభూపప్రతాప!

ఈసింగమనేఁడేరావు (చిత్రపురాల) సింగమనాయని యాతనిమనుమఁడు.

జగరావు - తిప్పరాయఁడు.

సీ. యవనుల గెల్వఁడే యంపరాయలుచూడ
నెట్టైన కంబము మెట్టుపైట
పరిపంథియోధులఁ బరపఁడే వాఁడిమై
నుద్దండవృత్తి కోనూరియొద్ద
కాటయవేమ భూకాంతునైన్యంబెల్లఁ
గొట్టఁడే యలగుండు గొలనిక్రేవ
చమనపాహూత్యుని సాచిగాఁగొట్టఁడే
కొండవీడాపెద్దకొండగడిని
గీ. ప్రబలరణరంగజయభేరిభాంకృతుండు
రాయచేకోలుగండధరావిభుండు
రామ రఘురామ బలభద్రరామ నిభుఁడు
దీప్రబలుఁడై నగజరావు తిప్పఘనుఁడు.

అన వేమారెడ్డి.

రెడ్డిరాజులలో నీతఁడు విఖ్యాతపరాక్రముఁడు. క్రీ. 1370 ప్రాంతముల నున్నవాఁడు. రెడ్డిరాజ్యమునకు నద్దంకి రాజధానిగా నుండఁగా నీతఁడు క్రొత్తగాఁ గొండవీడున్నమును గట్టించి తనకు రాజధానిగాఁ జేసె

న్నాఁడు. "కొండవీడుం రాజధానీం సవిచిత్రా మకల్పయత్। దృష్ట్వా త్వష్టాఽపి వైచిత్ర్య మథా స్యస్యా స్సువిస్మయః"—ఈతఁడు కొండవీటి వెలమరాజులతోఁ బోరాడి రాజ్యమును పెంపు వెలయఁజేసిన శౌర్యశాలి. ఈయన నవరాజధాని ప్రశంసాత్మకములగు సమస్య:—

ఉ. ప్రేటున కాఁడుటమ్ములుగ వేయఁగ జాలినరాయరౌతులన్
బోటుపడైన వీరభటపుంగవు లోయన వేమభూప! నీ
కోటను గ్రమ్ముచుండఁగను విగ్రహు లెంతటివా రెదుర్పఁగా
ఘోటకహాటకప్రకటకుంజరఘాటికిఁ గొండవీటికిన్.

ఉ. కాటమరెడ్డి వేమఁ డవఘాటమహోద్భటచండఖడ్గుఁడై
కాటను కొండకోట గొని గౌతమవాహిని దాఁటిపోయి యా
కోటలు నస్మదాసుతుల కోమలులన్ వగఁ గొంచువచ్చెఁ బో
ఘోటకహాటకప్రకటకుంజరఘాటికిఁ గొండవీటికిన్.

ఉ. ఘోటకఘోటవాట కనకకాంచనసింధమరాటలాటక
ర్ణాటకళింగవంగ ప్రవిశాంగ విదేహకరూశదుర్గముల్
సాటిరె యెవ్వరేనవిభులాభుఁ దేలినదుర్గమైన యా
ఘోటకహాటకప్రకటకుంజరఘాటికిఁ గొండవీటికిన్.

ఉ. ఎత్తినదీని మొక్కఁ గను నేపున వేమయ యన్న వేముడం
బెత్తినవాని త్తఁ బరువెత్తుతలంపులె యెత్తుఁగాని మా
మెత్తను తెప్పలె త్తగొను గెత్తఁ బతాకము లెత్తఁగా మనం
బెత్తక యత్తరంబు మొయి నెత్తినభీతి సదాతికోటికిన్.

శా. శ్రీదత్యాగగుణాయురావకళాప్రవర్గ్యానుష్ఠితిఁ గొండవీటిసం
వర్ధిష్ణుకృతి సన్నవేమనృపతిన్ భాషించు నీభూమి నే
భద్రశ్రీమంతుడు భానుపుత్రు భరతున్ భామాప్రియున్ భార్గవున్
భద్రున్ భామభగీరథున్ భవసుతున్ భంగోద్భవున్ భావజున్.

క. విని చెప్పకున్న దోషం
బని చెప్పెదఁ గొంకెమందు; బది యెట్లన్నన్
నినుఁ బొందె కీర్తికామిని
యనవేమనృపాల! దెసల కరిగెను జామీ.

సీ. వీరనారాయణవిభుఁడు గొల్లెనయొత్తె
సేనంక దాడిగా నేఁగువాఁడొ
రాజవేశ్యావిటరాజు తేజీనెక్కి
వాహ్యాళిగా నెందు వచ్చువాఁడొ
జగనొబ్బగండండు సరస బంటులఁ జేర్చి
నేకోటఁ జుట్టుకో నెన్నినాఁడొ
కలియుగబేతాళఘనుఁడు ఖడ్గముపూనె
ధరలోన నెవనికై తలఁచినాఁడొ

గీ. ఎఱుఁగరా దని వేగరు లెఱుఁగఁజెప్ప
నీమశాత్రవబలములు నిద్రలేక
తివిరి జడిసిరి నీఖడ్గతీవ్రఘాటి
నతనుసమరూప! అనవేమనాఖ్యభూప!

సీ. పావకపరమేష్ఠి పవనపారావార
పాకశాసనులు నీపాటివారు
కందర్పకాశ్యపీ కమలాధిపతికర్ణ
కాలకంధరులు నీకరణివారు
యామినీశయయాతియాదోధిపతి యక్ష
యమతనూభవులు నీయంతవారు
తపనతాటక? వైరితాలాంకతారాద్రి
తారకాంతకులు నీతరమువారు

గీ. సక్త్రి మతిరయ గాంభీర్య స్ఫూర్తి నొసఁగ
   శాంతికరుణా క్షమా భూతి కాంతి నొసఁగ
   సార భరతేంద్ర తేజో విక్రమ స్ఫూర్తి
   భుజబలంబుల ననవేమ భూవరునకు.

సీ. భరతభాషాస్వామి సకలమ్ము భుజగాధి
      భూత్మజ్ఞములఁ జాటిన్నవాఁడు
   మధుమారమిహిర ప్రాగ్భర మర్గరమూర్తి
      భిన్నర మైత్రుల నేర్చువాఁడు
   శరశాస్త్ర శఠనేక   శరశరాక
      శేషశై నేయుల సెలపువాఁడు
   కటికాలకిరికీల కురుకులాలకేసకేస
      కైటభారాతుఁ కరణివాఁడు

ఉ. ధారుణిరాణివాసి యని తా ననుచున్నది యన్న వేముతో
   మారత భుక్కులాధిపుని మానఁగఁగారణ మేమికద్దనో
   —   —   — నారిదైనయా
   వారికి నారిదైనఁ బరనారులు నవ్వరె మజ్జగంబులన్.

క. ఏపనికిఁ దగినమనుజుని
   నాపని కనుపంగ లేక యవనీశుఁడు దా
   నోపనిమనుజునిఁ బంపిన
   నాపని దాఁ జెఱచివట్టు లనవేమనృపా.

పెదకోమటి వేమారెడ్డి.

ఈయనకు సర్వజ్ఞచక్రవర్తి యని బిరుదు. అమరుకశతకవ్యాఖ్యాసాహిత్యచింతామణ్యాది కృతుల కీయన కర్త. శ్రీనాథకవిసార్వభౌముఁ డీయన యాస్థానమున విద్యాధికారి. క్రీ. శ. 1404 మొదలు 1420 వఱకు నీతఁడు రాజ్యపాలనము చేసినాఁడు.

సీ. కపటకంకీరవాకారనారాయణ
క్ష్మేశానినాదంబు చెలిసేయు
కల్పాంతదుర్దాంత కాలభైరవక్ష్వేరి
ఘనురుకోన్మాదం బడంగఁ జేయు
ప్రళయకాలాభీల సప్తఘోరనిర్ఘాత
ఘుమఘుమాటోపంబుఁ జులకఁజేయు
దివహసామహాహాకార కోలాహలోత్తాల
పాతాళనినదంబు భంగపఱుచు
గీ. గండపు మెఱసినరిపుకోటిగుండె లవియఁ
జంపగతి మ్రోయునీరణోద్దండభేరి
జయరమాసంగ! రాయవేశ్యాభుజంగ
అతులబలధామ! పెదకోమటన్న వేమ.
సీ. కానీనకాకోక కానీనకాకోక
కానీన కాకోకకాద్రవేయ
కాద్రవేయాధర్మ కాధవేయాధర్మ
కాద్రవేయాధర్మకాలకాల
కాలకాల ప్రాంగకాలకాలప్రాంగ
కాలకాల ప్రాంగకారకార
కారకారగ్రాహ కారకారగ్రాహ
కారకార గ్రాహగ్రాహగాహ
గీ. గాహగాహను గాహనుకైనధూమ
ధూమనాటీక నాటీకదురభిమాన
రమ్యగుణలోల! సంగడిరక్షపాల!
అమితగుణధామ! పెదకోమటన్న వేమ!
చ. ధరణిరొ బొమ్మరిల్లు వసుధావరపంక్తులు బొమ్మలంబుధుల్
గురుగులు చక్రవాళగిరి కోట నభం బది సేసకోర ని

ర్జనకుఁ గద్దెపీఁటలు యిందుచంద్రులు వేటినివాళిసల్లెసుల్
సుమశరకల్పునిఁ జైన పెదకోమటివేమనకీర్తికాంతకున్.

సీ. ఆకొంచు నున్నచో (అచ్చోంపు ప్రద్దండ?) అని వేమపురముచు
గ్రామంబు తోరణకట్టిరేని
ధరణికోటనుగల్గు ధనధాన్యవస్తువు
లరికట్టుకొని చూఱలాడిరేని
మునుకొనియభిమానముద్ద (?) భక్షింపంగ
సాకెక్కఁ జేతులు చాఁచిరేని
ఆశ్వంగనము నేయు నన్నగారికి [నన్న వేముకు] పెన్న
నూరెలో చెప్పులు నూటిరేని

గీ. కలఁగి శత్రులు [విప్రులు] సేయునాఘాత్యమునకు
నోర్చియుంటివి నీసాటి యుర్విఁగలఁడె
[ఒర్చికీర్తులు గాంచితివర్వోలోన
నెన్నరాజులు సాటిరా రెవ్వరైన]
సమదరిపువీర రాజవేశ్యా భుజంగ!
అతులబలభీమ! పెదకోమటన్న వేమ!

కాటయ వేమారెడ్డి.

ఈతఁడు కాళిదాసునాటకత్రయమునకు వ్యాఖ్యాత. కుమారగిరిచేఁ గొండవీటిరాజ్య మేలించినవాఁడు. "నప్తా కాటయశౌరేః పౌత్రో మారస్య కాటన్ృపసూనుః। వీరాన్నపోతన్ృపతే ర్జామాతా జయతి వేమభూపాలః":— ఈయనభార్య, కుమారగిరితోఁ బుట్టువు. కుమారగిరి తనయవసానకాలమున నీతనికి రాజమహేంద్ర ప్రాంతదేశమును పారితోషికముగా నొసఁగి యక్కడికిఁ బంపినాఁడు. తనయేకపుత్త్రుఁడు మృతినొందఁగా నీతఁ డారాజ్యమును దన యల్లుఁడగు వీరభద్రారెడ్డి కరణముగా నొసఁగి. యాతనికి బాసటయై యక్క-

పజీవితశేషమును గడపెను. ఇతని యనంతరము కొండవీటిరాజ్య మేలినపెదకోమటి వేమారెడ్డి కీయన విరోధి. పెదకోమటి వేమునికిఁ జెల్లెలగు రాజమహేంద్రరాజ్యము నీతఁడు హరించుట విరోధకారణము. శ్రీనాథుఁ డితని యమతుల్యుఁడని ప్రశంసించెను.

ఉ. మానుషదానమానబలమానితధర్మ రమామనోజ్ఞతే
ఖ్యానతభూతివిత్తములఁ గాటయవేమనఁ బోల్పు వాసవిన్
వానివిరోధి వానివిభు వానివిపత్తుని వానియగ్రజున్
వానిమఱంది వానిసుతు వానియమిత్రుని వానిమిత్రునిన్.

ఉ. ఓలి నరాతులం దునిమె నుగ్రతఁ గాటయవేమభూ
పాలుఁడు రాక్షసత్రిపురభంగముచేసిన ధీయుకీర్తి, నా
కాలపుఁ బాగ్ధ్వైఖరి జగంబును జాల నుతించుచుండఁగా
నాలిపరాభవంబునకు సంబుధి గట్టినరాముకైవడిన్.

అల్లయ వేమారెడ్డి.

శ్రీనాథుని కాశీఖండము కృతిగొన్నవీరభద్రారెడ్డి కీతఁ డన్న. భార్యమూలమునఁ దమ్మునికి వచ్చినరాజమహేంద్రరాజ్యము నీతఁడు నిర్వక్రపరాక్రముఁడై పెంపొందించినాఁడు. క్రీ. శ. 1440 ప్రాంతములదాఁక నీతఁడు కలఁడు. ఈతనిపయిఁ జెప్పఁబడినపద్యములు పెక్కులు శ్రీనాథకవికృతములు వి:-

సీ. వివిధవిద్యోద్దండ విద్వత్కుముదకాంత
హరిణాంక! రూపనారాయణాంక!
నీతోగ్రకరవాల నిర్జితారిస్ఫాల
సప్తాంగ! రాజవేశ్యాభుజంగ
సకలమహీరాజ్య సంరక్షణోద్యోగ్య
కులశీల! గుజ్జరిదళవిభాళ
భామాజనస్వాంత పరితోషణాలతాంత
[illegible] గంధ.

క. జయవిజయ నిస్సాణాంచజ హయసమాజ
ఖురవిపాటిత సంఘాతకపు తిలరేణు
…ఁచనిమిషఘనఘ్రాంతగతభువన
విజయరఘురామ! అల్లాడ విభునివేమ!

సీ. ఖండేందుమాళిపైఁ గలహంసపాళిపైఁ
గర్పూరధూళిపైఁ గాలుద్రవ్వ
సురస్త్రీతెజాలపై మించుతామరలపై
మహిమించుసుజలపై మల్లడించు
జంభారిగజముపైఁ జంద్రికారజముపైఁ
జంపకస్వజముపైఁ జౌకళించు
ముత్యాలసరులపై మొల్లక్రొవ్విరులపై
ముదికల్పతరులపై మోహరించు

గీ. వెండిమల యొక్కి శేషాహి వెన్నుఁద్రొక్కి
తోడఁబడి దుగ్ధాబ్ధితరంగలతోడ నలరి
కొంతనంబాడి నీకీర్తి నిండె నహహ
విజయరఘురామ! అల్లాడవిభుని వేమ!

సీ. దండయాత్రాఘోషితమ్మృటధ్వనులచే
గంతులు వేయించెఁ గన్నకొండ
కితవకాలాభీలకీలానలము చేత
నేలపాంగడఁగించెఁ బాలకొండ
? ఆరట్టజాఘట్టహాయఘట్టములచేత
మట్టితూర్పొత్తించెఁ బొట్టునూరు
ఘూర్ణప్రతాపాగ్నిఁ బటుమంబు వెట్టించె
విద్వేషులఁ గొండవీడుపురము

గీ. అనఁగ నతిశక్తిఁ జూడ శేషాద్రిరాయ
యరులఁ బడఁదుంచు మండువా యశ్వహరణ
బలియ ఘూళియమాళువబందికాఁడ
విజయరఘురామ! అల్లాడవిభుని వేమ!

వీరభద్రారెడ్డి.

శ్రీనాథకవి కాశీఖండము నితనికిఁ గృతిగా నెను. రాజమహేంద్రవరము రాజధానిగాఁ గృష్ణానద్యుత్తరతీరమునుండి చీకటి, చిల్కసముద్రముదాఁక రాజ్య మేలినవాఁడు. ఈయనయన్న యల్లయవేమారెడ్డి బహుసమర్థుఁడు. కొండవీడు రాజధానిగా నాంధ్రదేశ మేలిన పెదకోమటివేమారెడ్డికి ప్రబలవిరోధులు. పెదకోమటివేమారెడ్డియుఁ దత్పుత్త్రుఁడును స్వర్గస్థులయిన పిదప శ్రీనాథుఁడు వీరి యాస్థానమునకుఁ జేరెను. ఈయన పద్యములందును నొక్క శ్రీనాథునివి కలవు.

సీ. జయ రాజవేశ్యాభుజంగాంక నిశ్శంక
యభ్యుదయంబు రాజాధిరాజ
మంగళం బానత మండలీకరగండ
సంకల్పసంసిద్ధి కమనవిజయ
బ్రహ్మాండము పరిరాయబసవ శంకరముద్ర
వర్ధిల్లు గాయగోవాళ బిరుద
మహిమించు రిపుచెంచు మంచుమాఱకగాంక
స్వస్తి కర్పూరవసంతరాయ
గీ. ఆంధ్ర — — —సింధు యవనచేది
వీరలక్ష్మీస్వయంవర వీక్షణాఢ్య!
ధరణిఁ బాలింపు మాచంద్రతారకముగ
విక్రమోన్నిద్ర! యల్లయవీరభద్ర!
సీ. పృథ్వీశచ్ఛత్రరాజా వీఁవు భగనాఁ డన్ని
ఫణిసార్వభౌముని పడగ లెన్ని

ధరణీధ్రముఁ ద్రొక్కి గిరులెక్కి వరవార్ధి
దరిసతో వంశోధినరులఁ జూచి
అనిలమార్గము దాఁటి యినమండలము మీఁటి
శశిమాడ్కి నక్షత్రసమితిఁ గేలి
ఘనశింశుమారచక్రముఁ ద్రిప్పియతాఁతి
ధ్రువ మించి గోలోక శివ మహించి

— — —

గీ. పూర్ణవిధుగాత్ర నీయశోంబుజమహానేత్ర
జగము లన్నియు దాఁటినై సంచరించె
విమతలయరుద్ర! యల్లయవీరభద్ర!

గీ. భద్రమహత్వ శ్రీయాణగుణ శౌర్యసదానవినీతిశౌర్యసం
పద్రిక్షిమ ప్రశస్తిగుణవర్ణితుఁ డల్లయవీరభద్రుఁ డా
భద్రకభద్రభద్ర గజభద్రక భద్రకభద్రభద్రక
ల్పద్రుమ వీరభద్రబలభద్రసముద్రసురాద్రి భద్రులన్.

శ్రీకృష్ణరాయలు.

ఈక్రిందిసమస్య లొల్లలక్ష్మీధరపండితునిచేఁ బూరింపఁబడినది. ఈతఁడు కృష్ణరాయనియాస్థానవిద్వత్కవి.

శ్లో॥ శ్రీకృష్ణక్షితిపాలసత్తమణి భిర్విద్వత్కవీనాం గృహే
నానారత్నవిచిత్రకుట్టిమభువో రత్నాకరత్వం గతాః
అబ్ధిః కేవల వారిపూరనిలయ స్సంభావ్యతే సజ్జనై
రంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

ఇదే సమస్యకుఁ బ్రాచీనతరమగు వేఱొకపూరణము:—

శ్లో. అంబా కుప్యతి తాత! మూర్ధ్ని నిహితా గంగేయముత్సృజ్యతాం
విద్వన్ షణ్ముఖ కా గతి ర్మయి చిరంతస్యా స్థితాయా వద ।

రోషోత్కర్షవశా దశేషనపసైః ప్రత్యుత్తరం సత్వరా
సంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

సీ. కెడిపి రాణ్లు త్తినయడుగుఁదమ్మికలను
గట్టుపరెయ్యెడఁ జించి చుట్టికొనుచు
బయలై నకుచకుంభపాళులకును జంటి
శిశువుల మాటుగాఁ జేర్చుకొనుచుఁ
గసుగందులకువడగాలికిఁ జాటుగాఁ
గచభరంబులు విప్పి కప్పుకొనుచుఁ
వీడిపతురుమునీవియదాఁక సహలించి
చేలాంతము ముసుంగు చేర్చుకొనుచు

గీ. ఖానమల్కవజీరులమానవతులు
పాటుపరువున నీవు కల్బుర్గఁగొనినఁ
బ్రమసి దెసచెడి నలుగడఁ బఱతురోర!
ఆహవోపేంద్ర! కృష్ణరాయక్షితీంద్ర!

మ. ......రితి వేమి కృష్ణతతి దేవా! కృష్ణరాయక్షమా
తలనాథుం డనివారితాన్న మిడఁగా దద్బ్రాహ్మణాపోశనం
బులకుం బోయె సముద్రజీవన; మిఁకం బూరించునా రాజు ని
ర్మలితాన్నోదకదానధారల విచారం బేల ప్రాణేశ్వరీ!

మ. నరసాధీశ్వరుకృష్ణరాయజగతీనాథా! భవత్కీర్తికిన్
సురకల్లోలిని వీఁగి భర్గునిజటాజూటంబు ప్రాపించె నా
హరుఁ డవ్వాహిని వార్ధి ముంచుట భయస్వాంతాంగుఁడై పూనె నా
కరిజర్మంబు కపాలమున్ భసితమున్ ఖట్వాంగమున్ శూలమున్.

సీ. అమితప్రతాపబాలార్కవిస్ఫూర్తిచే
వదనగోల్పడియె నయ్యుదయశిఖరి

[illegible] నాదముచే
విచుకొంచ దుర్గ[illegible]
[illegible]
[illegible] కదన [illegible]
క్రూరనారాచతీక్ష్ణక్షురికధారలచేతఁ
గొలిచి చెట్టుపట్టఁ గొండవీడు

గీ. కూలె బెజవాడ కంపించెఁ గొండపల్లి
వగచెఁ గటకంబు గగ్గోలుపడియె ఢిల్లి
ఏకఘాటీగతి[illegible]
కీర్తిశోభాయమానరాయ ! కృష్ణరాయ !

పూసపాటివారు.

ఉ. ఆయతకీర్తి సజ్జనకులాగ్రణి మాధవవర్మ చిత్రలం
గాయులు కోసి యమ్ముకొను కర్తెలగుంటపనూజచావుకై
శ్రీయుతుఁడైన పుత్త్రుని తలచేతికినిచ్చె బెజాడపాడె నా[?]
పాయక నిచ్చె వార్ధిశశిబాణశకాబ్దములైనకాలమున్. 5.514.

ఉ. కర్తెలగుంటి... కర్తెదురఁగ వనపట్టిఁ దెచ్చి య
ప్పట్టునఁ జంపెఁ జిత్రమని భర్గుఁడు మెచ్చి సువర్ణవృష్టియ
ప్పట్టణభూమిలోఁ గురియఁ బంచెను మాధవవర్మ పాడి పెం
పెట్టిదొ యంచు నింద్రుసభఁ జేర్చుకొని [illegible] దేవసంఘముల్.

సీ. చిన్నతుకుఁ జేసు కత్తి కనకవృష్టి యంటు
సేలాజ్ఞ కురిపించె నేడుగడెలు
దారితవిదూరుఁడై దుర్గజగన్నాథు
మెప్పించె నేరాజు మేదినందు
భువనంబునకు భోయవదుఁ బన్నిశిను...
తవశిశుఁ జంపెను.....

చతురంగబలయుతులు శక్తితో సాధించి
సగతుల నేరాజు సలుపినాఁడు

గీ. భానువంశ్యుండు సహకారఖాండవుండు
ధర్మపాలుండు తమ... తాతతండ్రి
పాసగ నెవ్వారు నీసాటి ప్రాసపాటి
రాజకులదీప ! ఉద్దండరాచమాన !

చ. ఎనిమిదివేలదోరగలయేనుఁగులున్ నడి నేల[illegible]
క్కనివశలక్షవాజులను గాలుఁడు పోని
ఎనయఁగ దుర్గ యిచ్చె ధన మిద్ధధనంజయభీకరాంకుకున్
మనుజవరేణ్యతం బరగుమాధవవర్మకు గారవంబునన్.

సీ. మస్తఖండాపురాని ప్రాకులు తెగనొత్తి
మెఱయుమన్నీలకు మింటగీఁడు
పూని గంతులువేసి బోరుననార్చియు
మురియుమన్నీలకు మూఁకవిసు
కోపించి నడివీధి గుఱ్ఱంబుదట్టించి
వదరుమన్నీలకు వలపు వీటుఁడం
వనితలముందఱ వన్నెలుపెట్టుక
నిక్కుమన్నీలకు నెత్తిపిడుగు

గీ. అనుచు నర్థులు దిక్కులఁ నభినుతింప
వీరవిక్రమవిఖ్యాతి వెలసి తౌర
మన్నెసుల్తాన శాత్రవమానభంగ
వినుతనారాచ! చినతిమ్మవిభునిదాచ[illegible]

సీ. మనసు లోఁగవి వైరిమన్నెమేలుండ్రఁ
గదనాన గర్భ[illegible]

గంటించెను మన్నెకొండు భూపతులాంధ్ర
దేశ దక్షిణకోటికి దెచ్చిపెట్టి
శస్త్రాక్షిమానంబు లస్త్రగించెను మన్నె
హాటుకెం జెలచుంచు కోసివేయుఁ
కొసరక రిపుమన్నె దుక్కి పెద్దులఁ గాంచి
కరకరి నవలించి కసవు మేపుఁ

గీ. జెసుగుల్లాప్రమన్నెలఁ జెండియాడు
విధనగల్లాపుమన్నెల వెన్నుఁజఱచు
భూనుతాటోప గుణపేటి ప్రాసపాటి
రాచవిభుతిమ్మ! ఉద్దండరాచమాన!

క. కరకరి తిమ్మయరాచం
పఱిమఱి తురగంబు నెక్కి యాజిఁ గృపాణిన్
బఱువళ్లీ విడిచినంతనె
మొఱవెళ్లా దరాతిరాజ ముఖ్యులవీళ్లన్.

క. మన్నెసుల తానుబిరుదం
బెన్నఁగ గజరాజువీటు నెన్నఁగఁ దానున్
మన్నెలమనుచు వచ్చినఁ
దన్నును నీగొడుగువాఁడు తిమ్మయరాచా.

సీ. హిమాచలముదాఁక నేకఛత్రంబుగా
[illegible] భువి యేలె మేటితాత బుద్ధవర్మ
[illegible] తాత [illegible]ంచె మెఱని మాధవవర్మ
గరిమతో బెజవాడ గణుతి [illegible]
పొందె కేకయచోళ పరవీరబలయుల్లక
[illegible] భీమ[illegible] దేవవర్మ

పిడుగుము త్రియముగా నడి నేసె మీరాత్ర
భీకరంబుగఁ జికభీమనృపతి

గీ. చండవిక్రమ! ఘనవంశజలధిచంద్ర
బాపు! నగధీర రణసంగభైరవాంక
పొసఁగ నెవ్వారు నీసాటిపూసపాటి
రాచవిభుతమ్మ! ఉద్దండరాచమాన!

మ. అతిశౌర్యుండగు పూసపాటికులరాచాఖ్యుఁడు తమ్మయ్యతన
న్నతిగావించుచు నాశ్రయింతు రిల నన్నాటీ వరిచ్ఛేదికా
కితకోటప్రభులాత్మబాంధవతనో గెల్వంగలేకో మహా
చతురుండంచునొ ఖడ్గపాణ్ని శశభృచ్ఛాకాబ్దకాలంబులన్.

ఉ. కొందఱురాజు లప్పనము గొమ్మనియియ్యఁగ బంధువర్గమై
కొందఱు గొల్వఁజేర్చు డివి కొందఱు మ్రొక్కఁగ నూడిగంబులన్
ముందటఁ గొందఱుంబిరుదు మ్రోసఁగ రాజుల పూజలింగనై
యందున మించె రాచమనుజాధిపుఁ డమ్మన రాజమాత్రుఁడే.

పత్సవాయవారు.

ఉ. అరయ పత్సవాయతెలగాధిపనందన నారసింహ! మీ
ద్వారము గర్వితాహితవిదారము సత్కవిబంధురక్షణో
దారము సత్యశౌచనయధర్మవిచారము కామలోభవి
స్తారనివారము న్సదుపచారము దైన్యనివార మారఁగన్.

క. రాచర్కవ మనఁగఁ జందేపుఁ
బోఁచా మత్తి రిపులఁగలిచి భూనుతకీర్తిన్
యాచకుల కియ్యఁగలుగుటె
రాచర్కము పత్సవాయరామనృపాలా!

మ. ఇతఁడా రంగదభంగసంగరచమూహేతిచ్ఛటాపావకో
ద్ధతకీలాశలభాయమానరిపురాడ్దారాశ్రుధారానదీ

సతతంబు న్సబలాసమాగమసుఖానందైకతృష్ణాన్వితుండా
యతనిన్ శ్రీసౌఖ్యజ్వాలఁదైనసత్సుఖాయురారోగ్యైశ్వర్యం బిడుఁడా!

మ. మహి నాంధ్రప్రభుఁడైన శ్రీవిజయరామస్వామివా ల్లోకినా
ద్రిహులాకీఖానునిమస్తకిం బనిమోటన్ రెండవయ్యోరెండవయ్యోన
వ్యూహంబొక్కటిఁ ఘోలుకొమ్మండం బట్టుచు రంభాకంచుకగ్రంథియున్
రహిఁ రెండవయ్యో జనానుబాళ్ళనుచున్ దప్పేదిరా వేఁటాడినన్.

ఉ. లేఁకువతోడ నత్న్న యతిమ్మఁ జగత్ప్రతిప్రాపుసేరితిన్
రాకు పరిభ్రమా యింకఁ బరాకునసైన గిరాకునైన నీ
పోకలు సాగ వింకఁ జెడిపోనిక మాపగవారిఁ జేయమా
దీకొనివచ్చితేని నినుఁ దిట్టక కొట్టక మాన నిమ్మహిన్.

క. డాబాలోఁ గూర్చున్నాఁ
డేబాలుఁడు ముద్దుగుమ్మ యెవ్వరె చెపుమా
చాబాషు నీ వెఱుఁగవె
శాబాజీ బుచ్చితిమ్మబహాదరె చెలియా!

ఈకొండమనేఁడే రావుసింగమనేనియన్నను నేనిబావ. → ఝూపల్లివారు

సీ. చటులశాత్రవకోటిఁ జక్కుగా నలిక వే
పిలిచి బిడ్డలపేర్లు పెట్టుకున్న
మత్తారిసంఘంబు మట్టిమల్లాడవే
పరతెంచి పడుపులఁ బడకయున్న
చెనఁటివిరోధులఁ జించిచెండాడవే
రొలమితోఁ గానుక లియ్యకున్న
గబ్బివైరులఁ బట్టి కసవుదిన్పింపవే
వేవేగ శరణంబుఁ వేఁడకున్న

తే. గండభేరుండగండరగండబిరుద
గుయతతోద్దండప్రబలయమారోగ్య [illegible]

శుభకరాకారకొండభూవిభుకొమార
దీక్షిత్రాటోప! జూపల్లితిమ్మ భూప!

సీ. రభసంబుతో వైరిరాజన్యపక్షులఁ
గొట్టుచుక్కలఁ జూపచుట్టుగాను
చటులారివరవీరచక్రవాకంబులఁ
జించు గోళ్ళను బటాపంచగాను
కపటశాత్రవ విహంగమకోటి శరసులు
చెండు ముక్కున గంతతుండెములుగ
ఘోరవిద్వేషిశకుంతమాంసంబులు
భక్షించు వేడ్కతోఁ గుక్షినిండ

గీ. అవుర నీగండభేరుండ మహరహంబు
తివిరి యీరీతివిహరించు దిక్కులందు
శుభకరాకార కొండభూవిభుకుమార
దీక్షిత్రాటోప! జూపల్లి తిమ్మభూప!

సీ. బిరుదైన నీగండభేరుండ బిరుదంబు
తమదన్నవాఁడు నీతమ్మదిండి
పెంపైన నీగండభేరుండబిరుదంబు
పెట్టెడువాఁడు నీబైస్సవాఁడు
తీరైన నీగండభేరుండబిరుదంబు
గుతిఁబూనువాఁడు నీగోడుగువాఁడు
చేవైన నీగండ భేరుండబిరుదంబు
కోరెడువాఁడు నీకుంచెవాఁడు

గీ. మండలంబున గండభేరుండ బిరుదు
నీకె తగుఁగాక దూబమన్నీల కేల

భవ్యచారిత్ర ! కొండమాంబాపుత్త్రి
దీపితాచార ! జూపల్లితిమ్మభూప!

ఉ. మండితకీర్తి సింహజలధిమాఘచతుర్దశినాఁడు గండభే
రుండముఁ జేసి క్రీడించి యూర్జిత నెల్లకిరాటుఁ ద్రద్దిరా
కొండమతిమ్మనిన్ శరణుగోరెను జూపలివంశచంద్రు ని
మ్మండలమందుఁ గొండపలిమాన్యులు సాక్షిగఁ గృష్ణసాక్షిగన్

క. గండర గేరుండపిరుదు
కొండయతిమ్మక్షితీశునకు భూషణమై
యుండెడి పలి కనకశైలము
కొండుక పరిపంథిచాపగుడిసెలఁ గలదే.

క. కొలువక యిచ్చుట త్యాగము
కొలిపించుక యిచ్చు టెల్లఁ గూలిప నింతే
కొలువునకుఁ బసర మీదా
పొలుపుగ జూపల్లి కొండభూవరుతిమ్మా!

క. కొండపలిబయలు బిరుదులు
నిండిన వేడుకలఁ బెట్టి నీ కెదిరించే
బండీలఁ బట్టి ముక్కులు
చండుడు వచ్చేటిఁ గొండజనవరుతిమ్మా.

సీ. కొండపంతభుజశక్తిఁ గొండలు సాధించి
యవలీల గడికోట లాక్రమించి
పాడుపల్లెలు మేటిపట్టణంబులు చేసి
ఘనతటాకము లనేకములు నిల్పి
బహుగ్రహంబులు పెట్టి బావులు త్రవ్వించి
తోటలెండింద్లు పరగఁజేసి

చిరతకట్టుచేఁ బ్రజాపాలనం బొనరించి
మఱియు శాత్రవకోటిమద మడంచి
సీ. ధరిత్రసత్కీర్తిచేత భూభార మెల్ల
నేలుచున్నాఁడు మఱియును నేలఁగలఁడు
బలిమిఁ గనుపట్టి రామభూపాలుపట్టి
శ్రీవిశాలుండు జూపలిచెన్నఘనుఁడు.

క. ఏరువ సింహాసమున
కేరి పాలింప రాజు లిల సత్వముఁ జా
నేరుపునఁ గలిమిబలిమిని
పూరత నిన్నెన్ని యెన్న జూపలిచెన్నా.

క. అడపాలు కుంచె లరిగెలు
ముడిచెడఁగాఁ జింతకుంటము త్తఁడుచన్నీ?
తడఁబడుచు వేసి పాఱఁగ
సుడివడఁగా నొడిచితౌర జూపలిసింగా.

చ. శుభచరితాంగ లింగవిభుజూపలికొండలరాయభూప యా
రభటిని వైరిభూపులు గురంబున నిల్చియు నీఘమామి దా
గుభులు గుభుల్లుటించు నడిఘూర్ణిల! మ్రోవఁగ వారిగుండియల్
గుభులుగుభుల్లుటించునడిమూర్ణిలఁ బ్రోవ నగుం బ్రతిధ్వనుల్!

చ. అరిబలభేది లింగవసుధాధిపుకొండలరాయచంద్ర సం
గరమున నిన్ను మార్కొనినగర్వితరాజకుమారకోటి భీ
కరముగ నీకరాసిఁ దెగి క్రిందుగ నాదివికేఁగుచ త్తఱిన్
సరసిజమిత్రమండలము జంత్రగబిళ్లై తెఱంగు దాల్చదే!

ఉ. కొండనృపాలుపౌత్త్రి నయకోవిద భోగజయంత లింగభూ
మండలనాయకేంద్రుని కొమార ద్వయాకర స్ఫూర్తి పుష్పకో

దండిగ నానావిధంబుల నిరతంబును నిన్నును బ్రస్తుతింతురా
కొండవీటిరాయ కైరవ్యక్షుండవు జూపలిశాసనోత్తమా!

ఉ. పండితమండలాప్రవిగమాలవమత్స్యవిదేహకాశభూ
మండలరాజముఖ్యములు మచ్చిక నెంతురు నిన్ను గండభే
రుండనుచుం బ్రచండుఁ డని రూక్షిగ నద్దలు జూవ్యాకాండ మా
కొండవీటిరాయ నిజ సుకవికోవిదరాయనిఁ బ్రస్తుతించెదఁగా

జూపల్లివారు.

సీ. కలితశస్త్రశ్శాస్త్రఖని ధర్మజుఁడు గాని
పరభయంకరభుజాబలము లేదు
పరభయంకరభుజాబలుఁడు భీముఁడుగాని
వివిధాస్త్రశస్త్రకోవిదత లేదు
వివిధాస్త్రశస్త్రకోవిదుఁ డర్జునుఁడుగాని
సతతదానకళాభిరతియు లేదు
సతతదానకళాభిగతుఁడు కర్ణుఁడుగాని
పరవంశసంగతత్వంబు లేదు

గీ. అనుచు ధర్మజభీమార్జునార్కసుతులఁ
బరిహసింతువు ఘనధర్మబాహుసత్వ
శస్త్రపటిమ వితీర్ణి భాస్వత్కులముల
గురుతరాటోప ! జూపల్లి గోపభూప !

సీ. శ్రీకీర్తి రక్తు సంచితగండభేరుండ
బ్రహ్మాదరూ కరవాలభైరవుండ
అభివృద్ధి రస్తు రాహుత్తమువ్వారగండ
శుభమస్తు రాదివి [విశ?] చూటుకార
శూలంబు దుష్టగోకులమానమర్దన
కటకహన్నిబ్బురగండబిరుద

శత్రుక్షయోస్తు చేత్యథ క్తిపాకీణ
భద్రంబు నీకు విశ్వస్త గోత్ర
గీ. ఆయు రారోగ్య ముత్తమనాయకేంద్ర
అన్యుని సంకల్పసిద్ధి నీ కనుదినంబు
వైభవాకార! అప్పయ్యవరకుమార
రాజదేవేంద్ర! జూస్త్రి రామచంద్ర!

సాయపనేనివారు.

సీ. అదిగో సాయపనేనియాదట్టఘోట్టాణ
ఘాటికాఘోటికాపళితరజము
ఇదిగో సయ్యన క్రీడహేలాక్షమామికా
ఘాంఘణాఘాంఘణధ్వనితరవము
అదె వచ్చెఁ జినవేంకటాద్రినాయకసింహ
బలుఁడు బాహాబలప్రౌఢిశాలి
ఇదె దిగ్గపట్టించె నెట్టణ పలికొంత
ఘనదుర్గభటజనుల్ కడునదంకఁ
గీ. గినిసి మన్నీలు చూడంగ నొనరితాని
గరిమ నడపించి పలికొండఁ గట్టితార
సముదహంవీరనిశ్శంకసార్వభౌమ
ధీరదేవేంద్ర! వేంకటాద్రిక్షితీకద్ర!

పెమ్మసానివారు.

సీ. జూటూరి ముందర శూరత్వ మేర్పడ
రణభూమిలో సల్కురాజు గెల్చి
శౌరి షేతముచెర్ల కోట ధూళిగఁజేసి
చింతగుంట్రఘుపతిపంత మణఁచి

రాజనగంటికి యుద్ధరంగక్షితికిని నిచ్చి
వెండియు నల్లని పనుగనోటి
సాహసుం డైనకట్టిసహాయయ్యఖానుని
నదలించి యూపన నంతలోన

గీ. త్రిమ్మ నైనకట్టిసల్క యతిమ్మవిభునిఁ
బ్రసంచి రాయలఁ బట్టాన నుంచితౌర
కృతకల గెల్పుల సురఘాణి పెమ్మసాని
చిన్నవిభుఁ డాముకింగ! తేజసతంగ!

సీ. నేలిమి తేజీలు వాలుపచామీలు
చిక్కేలగోకీలు సింగిణీలు
ఖడ్గాయిపట్టీ లుకఫిరంగిసురటీలు
తలతేనిసైజాలు తోదుమీలు
హాఁకేట్లజల్లులు జవ్వాదిపిల్లలు
తెలివిముత్తెపుఁ జేర్లు బలుగుడార్లు
పన్నీటిచెంబులు పైడికేడెంబులు
నందలంబులు జహాజాందవములు

గీ. కొల్లగొనివచ్చె నీమూఁక కొంకులేక
క్షితిఁ బ్రణుతధర్మమూర్తి దుతరచేలభర్త
సిద్ధగజకర్త పెమసానిచిన్నతిమ్మ
వితరణాగుణేంద్ర! భోగనిర్జితసురేంద్ర!"

సీ. అభయంబొసంగుము హత్తుమువ్వురుగండ
కాపుము వాఁడిచేకంపబిరుద
క్రోధించకుము గండికోటదుర్గాధ్యక్ష
కరుణించు గండరగండబిరుద

రక్షించు గరుడనారాయణాంక విహార
మనుపుము శాస్త్రవహదవిఘాల
నిగ్రహింపకుము హన్నిబ్బరగండ చే
పట్టు గండరసూర్యభద్రచిహ్న.
గీ. అనుచు నీచేతిహేతికి వడకి రిపులు
శరణుఁ బొందిరి భవదీయచరణములకు
ధీర పెమసాని యక్కపార్థి వకుమార
భోగదేవేంద్ర! చినతిమ్మ భూపచంద్ర!
సీ. వేలసంఖ్యలుగదా వినుతింప నీయీవి
స్థిరసత్యసల్లాప తిమ్మభూప
తసరు వజ్రీలమీఁదనె కదా నీఘాటి
ధీరతరాటోప తిమ్మభూప!
మన్నెరాజుల కదా నిన్నుఁగొల్చినవారు
దేవేంద్రసమరూప తిమ్మభూప
రాయదేవుఁడె కదా రహిమించు నీకొల్వు
కమ్మవంశసుదీప తిమ్మభూప!
గీ. ఎంతమన్నీఁడ వౌరౌర యెంచిచూడ
గండరాదిత్య ముఖ్య ప్రచండబిరుద
భీకరాహవసేనాని! పెమ్మసాని
యక్కభూపాల చినతిమ్మ యలఘుధర్మ.
సీ. రమణ మీపెదతండ్రి రామలింగవిభుండు
ముగురుపజీర్లను మెక్కపఱిచె
మీతండ్రిపెదతిమ్మ భూతలాధ్యక్షుండు
దస్తూరిఖానుని మస్తరించె

మీయన్న బళి చిన్ననాయకేంద్రుఁడు మస్త
ఖానుని బలము చీకాకుపఱిచె
అది విచారించి నీవశ్వరాయని బల
మడఁచవే జమ్ములమడుఁగు బయల
గీ. అహహ నీగెల్పు సెన్నంగ నవనిలోనఁ
దరమె శేషునికైన ముష్కరతురుష్క
మస్తకన్యస్త చరణ సమస్త శస్త్ర
నవబిరుదసింహ పెమసాని నారసింహ.

తిమ్మరాయ బుక్కరాజు.

సీ. పరవీరనరపాలశిరములు పొక్కిళ్లు
భద్రేభకుంభముల్ భాండసమితి
లలితప్రతాపానలం బగ్నికీలలు
కపటారిశల్యముల్ కాష్ఠసమితి
కడికండలై యుండు తురగాలుఖడ్గాలు
నిబిడారిసతుల కన్నీరుజలము
కుటిలారిమాంసంబు కూళ్లనుగూరలు
ప్రత్యర్థిరక్తంబు పానకంబు
గీ. ఇన్నియునుగూర్చి సమరోర్వి నిష్టమహిమ
నామెతలు పెట్టి భూతాళి కర్పితముగఁ
బ్రేమదళుకొత్త జయకాంత పెండ్లిగోరు
భోగసురరాజు తిమ్మయబుక్కరాజు.

శాకమూరివారు.

సీ. శ్రీమించుమన్నియ శేఖరాధిపవర్య
శౌర్యగాంగేయ సౌందర్యమదన

సమదారిగజసింహ సర్వజ్ఞత్రిపురారి
పరశత్రుభేదన పరశురామ
సత్యహరిశ్చంద్ర నిత్యవైభవసాంద్ర
మానదుర్యోధన దానకర్ణ
పాకారిసమభోగ భానుసన్నిభతేజ
అద్రిధైర్య ... మానభద్రమూర్తి
గీ. నిన్ను వర్ణింపఁ గవులకు నేర్పు గలదె
శాకమూరన్వయాంభోధి శర్వరీశ
ఘాటిరఘునాయక ప్రభు మేటితనయ
సైరిభేంద్రసింహ! వేంకటనారసింహ.
సీ. దర్పితాహితరాజ దర్వీకరాళికిఁ
బరగఁ బత్త్రిరథాధిభర్త వయ్యె
ప్రత్యర్థివరవాల భద్రేభసమితికి
సంహారవిక్రమసింహ మయ్యె
ఘనవైరికుమార త్రిపురసంఘములకు
రౌద్రవీరావేశ రుద్రుఁ డయ్యె
కుటిలారిపృథ్వీశకుల మేఘపటలికిఁ
బ్రళయకాలాభీలపవనుఁ డయ్యె
గీ. నీప్రతాపంబు వర్ణింప నెవరితరము
శాకమూరన్వయాంభోధి చంద్రబింబ
ఘాటిరఘునాయకప్రభు మేటితనయ
సైరిభేంద్రసింహ ! వేంకటనార సింహ.
సీ. ప్రత్యర్థిమత్తేభపంక్తికి మృగరాజు
పరసర్పవితతికిఁ బక్షిరాజు
శాత్రవనీహారచయమునకు దినరాజు
అహితగోత్రాళికి నమరరాజు

దర్పితాహితపద్మదళముల కుముదరాజు
నభియాతిఘనులకు ననిలరాజు
పరిపంథిమారుతప్రతతికి నహిరాజు
నరివనంబులకు దావాగ్నిరాజు
గీ. అనుచు విమతులు నీధాటి నడరి బెదరి
యణఁగియుందురు శాకమూరన్వయేశ
గురుగుణోదార రఘునాయకులకుమార
వైరిజిద్రంహ! వేంకటనారసింహ.

మేదరమెట్లవారు.

సీ. కాల్బలంబులమీఁద ఖడ్గంబు వైవఁడు
రాయరాహుత్తుల వేయుఁగాని
యాజి కెక్కినహయారోహుల డాయఁడు
వీరసాహసులను డాయుఁగాని
వెన్నిచ్చి పఱచుభూవిభులవెంటాడించఁ
డెదిరించురిపులపై నెక్కుఁగాని
సామాన్యయోధుల సరకు సేయం డాజి
మించునెక్కుడుకాండ్ర డించుఁగాని
గీ. వెఱచి పఱచినఁ గసువులు కఱచి మఱచి
గట్టెక్కిన నరచినఁ గాచు రిపుల
బళిరె మేదరమెట్లయాబళసుతుండు
మన్నెమాత్రుండె నరసనక్ష్మావిభుండు.
సీ. బాహాబలాటోపపటుగర్వముల మించు
కూటువమన్నెలగుండెదిగులు
ఆహవక్షోణిలో నరిసేనఁ బొడఁగని
పాఱెడు మన్నెభూపతులవిటుఁడు

పలుకుపంతము లొక్క భంగిగా మెలఁగక
యడరెడికొదమనాయఁకులమగఁడు
పాడవనిపోటును నిడనిత్యాగంబునై
యిలనొప్పుమన్నీల యింటిభర్త
గీ. అతఁడు పువునూరిభువనవిఖ్యాతయశుఁడు
అతఁడు గజపతిరాజసాహాయ్యకర్త
అతఁడు సుల్తానగర్వసర్వాపహర్త
నారసింహుండు మేదరనరసవిభుఁడు.
సీ. గజపతిమన్నీఁడుకమలాక్షి! యితఁడఁచ్చే
సఖి రాజవేశ్యాభుజంగుఁ డితఁడె
కోమలి! కోటలగొంగ యీతండఁచే
కాంత! రాచూరిదుర్గాపహరుఁడె
నారి! యీతఁడు పువునూరిసింహం బచే
అలివేణి! కొదమనాయకుఁ డితండె
చెలియరో! సురుమాయిచిహ్న మీతండఁచ్చే
అతివ! గగ్గోలురాయాంకుఁ డితఁడె.
గీ. అనుచుఁ బౌరాంగనలు మహాహర్ష మొదవ
నొండొరుల హెచ్చరింపుచు నుందురహహ
బళిర మేదర మెట్లఅయ్యలకుమార
మన్నెదేవేంద్ర! నరసింహమండలేంద్ర!
క. కంటకపురిపులఁ బొడఁగని
గెంటుచు వెన్నిచ్చి పోక కినిసినయపుడే
బంటైనవానికెల్లను
కంటై నిలిచేది వరుసకదరయ నరసా!

సీ. మాటాడితప్పెడిమన్నీల నేవేఁప
భట్టునేర్తని లోభిపందఁ బొగడ
వెన్నిచ్చుమన్నీని వినుతిసేయఁగ నొల్ల
కొలువెఱుంగనిమొద్దుఁ గొలువ నొల్ల
ప్రజ్ఞమీఱనిమన్నె బజగెల్లఁ బ్రణుతింప
నీతిచాలనిమన్నెనీచు నొల్ల
పరువెఱుంగని మన్నెవానిఁ గన్నులఁ జూడ
మహిని దుర్మన్నియమాట నెంచ
గీ. నిన్ను నీవంటిమన్నీల నెంతుఁగాని
ఆహవోద్దండ కొదమనాయఁకులగండ
వనధిగంభీర! అయ్యాలవరకుమార
మేటిరణతస! ... మేదరమెట్లనరస!
ఉ. బట్టును నేను కమ్మకులపట్టపురాజవు నీవు కావ్యవా
గ్ధట్టుఁడ నేను, శౌర్యనయధర్మవిదగ్ధుఁడ వీవు, నేల యీ
పట్టునఁ దొంటియట్టు నయపద్ధతిఁ బ్రోచికృపానిరూపముఁ
మెట్టగదయ్య యయ్య! ఘనమేదరమెట్లనృసింహభూవరా!
సీ. విజయంబుగజపతినిజమన్నెభాగేయ!
ఆహవోద్దామ కేశాదిరాయ!
షేక్షైనసురుమాయిబిరుదాంకమూర్ధన్య!
ప్రతిపక్షసంహార పరశురామ!
హంవీరపువునూరిసింహాసనధురీణ!
గగ్గోలురాయ సంగ్రామభీమ!
ప్రకటకోటలగొంగ ప్రత్యర్థిమదభంగ!
జగదీశరాజవేశ్యాభుజంగ!

గీ. అనుచు సుకవులు నిన్నెంతు రన్నిదిశల
మిహిరసమ తేజ మేదర మెట్లభోజ!
నారసింహార్యసత్పుత్ర! నవ్యగాత్ర!
గీతగుణసాంద్ర! రమణపృథ్వీతలేంద్ర!

సీ. దురములో రాచూరుదుర్గాపహరణాఖ్య
బిరుద మేమన్నెభూవరుఁడు చెందె
రణములో నేమన్నెరాజన్యుఁ డింపొందఁ
గొవనునాయంకరవిదితుఁడయ్యె
బవరాన నేమన్నెభార్గవుం డెక్కుఁడై
గగ్గోలురాయాంకఘనతఁ దనరె
కదనాన నేమన్నెకంఠీరవుఁడు హెచ్చె
కోటలగొంగాఖ్యగురుతుమీఱె

గీ. నిన్నిబిరుదులు నీయంద యెన్నఁగలిగె
మిహిరనిభ తేజ మేదగ మెట్లభోజ
నారసింహాంక సత్పుత్త్రి నవ్యగాత్ర
పూతగుణసాంద్ర! రమణ పృథ్వీతలేంద్ర

సీ. సిరిమించుసురమాయిబిరుదుమన్నెకుమార
భీమప్రతాప సంగ్రామవిజయ
గజపతిసామ్రాజ్యగజమన్నెసింహామ
శేఖాదిరాయ గాంగేయశౌర్య
కమ్మకులాధ్యక్షు ఘనకీర్తివిస్తార
తమ్మలూరిసుగోత్ర దానకర్ణ!
సత్యహరిశ్చంద్ర నిత్యాన్నవరదాన
భటకవిసంస్తుత్య బంధుమిత్ర

గీ. మిత్రజనపోష మేచన మిక్ష్మాపవంశ
జలధిసారంగ! లోభివేశ్యాభుజంగ!
మల్లభూపాలసత్పుత్ర మంజుగాత్ర!
భవ్యగుణగణ్య! కొండపప్రభువరేణ్య!

మాణిక్యరావువారు.

సీ. సుషమాప్తికాకల్ప సుప్రతీకంబుతో
కంబుతోఁ బుండరీకంబుతోడ
పల్లవకుసుమ సంపాదనై కాంతుతోఁ
గంతుతో రోహిణీకాంతుతోడ
అధిగతపరమోగ్రుఁడైన స్వర్భానుతో
భానుతో సలచిత్రభానుతోడ
చండిగాండీవ కోదండాభిరాముతో
రాముతో నందనారాముతోడ
గీ. నీదుసత్కీర్తి నీమూర్తి నీప్రతాప
దీప్తి నీదోర్బల స్ఫూర్తి దీటుమిగిలి
యలరె మాణిక్యరాయవంశాబ్ధిసోమ
భాసురగుణాళి భావభూపాలమాళి.
సీ. ఒకతాత కుతుబుశా ప్రకటదక్షిణభుజా
దండుఁడై కోవెలకొండ యేలె
నెలమి రెండవతాత యిభరాముపాదుశా
పంపునఁ బెదకొండపల్లె యేలె
మహిమించు ముమ్మడిమాణిక్యరాయఁడు
వినుతి కెక్కినకొండవీటి నేలె
రాణించురఘుపతి మాణిక్యరాయండు
పరభయంకరవృత్తిఁ బరిఢవిల్లె

గీ. తండ్రికంటెను పెదతండ్రి తండ్రికంటె
తాతముత్తాతలకు నెల్ల ఖ్యాతిదనర
వన్నెగంటి కృష్ణానేనివంశమునను
నిర్మలాపాయ బళిర మాణిక్యరాయ.

సీ. దురములోఁ గదిసిన దొరలశిరంబులు
ఛేదింప బలుదిట్ట నీదుపట్టి
కదనరంగమునందుఁ గదిసిన పరరాజ
నిచయంబులను దాఁకు నీదుబాకు
జన్యసంతోషులై చనుదెంచువైరుల
నిముసంబులో ద్రుంగు నీదుచాంగు

గీ. సౌరిదినీడాలు వైరులచుక్కవ్రాలు
బళిర నీ పౌరుషం బెన్నఁ దరము గాదు
అనని మాణిక్యరాజసంశాబ్ధిచంద్ర
రాజవేంకటగోపాలరాయభూప!

సీ. శ్రీకర విజయ కీర్తి విరాజితవైభ
వేంద్రుండు సద్గుణసాంద్రమూర్తి
మాణిక్యరాయవంశమందారభూజంబు
పద్మనాయకమనఃపద్మహేళి
మన్నెవసులోద్యానమధుమాసపికంబు
కామినీమన్మథాకారవేషుఁ
సతిపుణ్యపరిగోత్రవితతాబ్ధిచంద్రుండు
పర్థిచాతకవాగ్ఘనాంబుదంబు

గీ. అని జనుల్ మెచ్చఁ గీర్తిచే నలరె తహాహా
చరితవేశాంత సత్కవీశ్వరనితాంత

వర్ణితసాధ్వంత! రేపల్లెపూర్ణిమాంత
దీపితాటోప! వేంకటగోపభూప!

అట్లూరి వేంగళన్న.

సీ. పరగధర్మాత్మధర్మపద్ధతుల్ దిగనాడు
దుండగీఁడగుకమ్మ గుంట్లకమ్మ
అగణితవిఖ్యాతి నెగడ నేర్చినయట్టి
మన నెఱుంగనికమ్మ మాచకమ్మ
కడఁగివైరులమద మడఁచిపుచ్చఁగలేక
యడఁగియుండెడుకమ్మ యాకుఁగమ్మ

గీ. కమ్మలందఱుఁ గమ్మలా! కమ్మ లరయఁ
గమ్మలకుఁ గీర్తిఁ దెచ్చినకమ్మ వీవె
ప్రథితగుణహార! నారమాంబాకుమార
విక్రమోపేంద్ర! అట్లూరివేంగళేంద్ర!

జల్లి అంకభూపతి.

ఉ. జల్లికులావతంస బలశాసనవైభవ యంకభూప నీ
సల్లలితైకకీర్తిరుచిజాలము మిక్కిలివన్నెవెట్టు జా
బిల్లికిఁ బాలవెల్లికిని భీష్మునితల్లికి నాణిముత్తెపుం
జిల్లికిఁ గల్పవల్లికిని సాగరగర్భవధూమతల్లికిన్

కాళభూపతి.

ఉ. ఏమిదరిద్రమా! సుకవి యేమిఁ? పొమ్మిఁకఁ; బోకయుండినన్
నీమొన లేమిచేయు; నది నీవె యెఱుంగుదు పైనఁ జూడుమా
సామజ కాళభూపతి కృపాంబుధిచే విలసిల్లుదానము
క్షామితహేమధారయనుఖడ్గముచే నణఁకింతు ధీరతన్.

జగ్గరాజు.

ఉ. కోఁచులసెంబడిన్ మునుపు కొన్నిదినంబులు సంచరించి నీ
యాంమును వారి రోసి మహదాశ్రయ మంచును మిమ్ముఁజేరితిన్
సంచకులై సదుప్రభుల వాకిటికిన్ మగుడన్ జనంగ నా
కించుక బుద్ధి పుట్ట దిఁక నేమియుపాయము జగ్గరాణ్మణీ!

వేజెళ్ల—వేంకటకృష్ణరాజు.

మ. చెలఁగెన్ వేజెళసార్వభౌముఁడు జయశ్రీశాలి సింహాసన
స్థులలో నేడవరాజు దిగ్విజయకీర్తుల్ వానివే వానితోఁ
గలహం బెప్పుడువద్దురా రిపునృపుల్ గర్వించి మార్కొంటిరా
పులితో లేళ్లు విహంగపుంగవునితోఁ బూరేళ్లు పోరాడుటల్.

నూజివీటి—యప్పారావు.

చ. వెలమకులంబునందు నిలునెల్లరు కొంత లటుంచుఁ బల్కిన
ప్పలుకు లబద్ధమయ్యెఁ గులపావనుఁ డీఘనుఁ డప్పరాయరా
డ్కలభము కీర్తికాంత కృతికాంత మహీజయకాంత యిప్పుడీ
కలిజగమంతటన్ దిరుగఁగాఁ గనుఁగొంటిమి చిత్ర మారయన్

వాసిరెడ్డి—వేంకటాద్రినాయఁడు.

సీ. లోకప్రతిష్ఠితోల్లుట్లనామకగోత్ర
పద్మపంకేరుహ బాంధవుండు
వాసిరెడ్యాఖ్యాన్వవాయపారావార
శారదరాకా నిశాకరుండు
రణరంగఫల్గున రాజజగన్నాథ
భూజానిసింహ తనూజవిభుఁడు
లక్ష్మీసతీతుల్య లక్ష్మీసతీగర్భ
శుక్తికానర్ఘోరు మౌక్తికంబు

గీ. కొండవీడాది వినుకొండ కొండపల్లి
బందరు నిజాముపట్టణ ప్రముఖరాజ్య
విభుఁడు జగదేకవీరుఁడు వేంకటాద్రి
నాయఁడు బహద్దరు ధరాధినాయకుండు.

సీ. శశిలోనిమృగము పచ్చలభిత్తికాంతులు
దూర్వాంకురము లని దుముకఁ జూచు
మలచినకెంపుపట్టెలఁ జూచి మదనుండు
తనమానికపుదొన తలఁచు వెదకఁ
బవడంపుఁ జూరు కల్పకశాఖి చిగు రని
కామధేనువు మేయఁగా యతించు
వజ్రనీలస్తంభవర్ణముల్ శివవిష్ణు
తనువులంచు నగాబ్ధితనయ లెంచు

గీ. సార నవరత్నబద్ధానుకారి ముకుర
నికరరుచి వేంకటాద్రీంద్ర నిరుపమాన
లలితకలిత సౌభాగ్యవిలాసనామ
సౌధవైభవ మగణితసరణి నొప్పు.

సీ. ఏవంకఁ జూచిన హేమరౌప్యాంచిత
స్తంభంబులకడింది తళుకులెసఁగు
ఎచ్చోటఁ జూచిన హెచ్చై చనమ్మృదుహేమ
పటచిత్రశయనోప బర్హణములు
ఏచెంతఁ గనుఁగొన్న నెంచి చెప్పఁగరాని
నిలువుటద్దపు నిగన్నిగలు గ్రమ్మ
వీక్షిడఁ గనుఁగొన్న నెంతో వింతఘటించు
చిత్రవస్తుసమృద్ధి చెలువుఁజూపు

సీ. ఏదరినిఁ జెయ్యిసాచిన నెనసి చుక్క
లందుకొనవచ్చు శ్రీవేంకటాద్రిమనుజ
రాణ్మహేంద్ర విలాసహర్మ్యంబు మహిమ
వర్ణనముసేయఁ దరమె యెవ్వారికైన.

క. ఇలఁగలనృపతులు నీతోఁ
దులదూఁగకయున్న నీవు తులదూఁగితివో
బళిబళి బంగారముతో
బలసాంద్రా! వేంకటాద్రి పార్థివచంద్రా!

మ. మురుగుల్ గొల్సులు చంద్రహారములు సమ్మోదోక్తినిద్దంపుటుం
గరముల్ పోగులు పల్లకీలు హయసంఘం బగ్రహారంబులున్
మెఱయం జాలినసేలువుల్ ధనము నెమ్మిన్ వేంకటాద్రీంద్రుచే
తఱచున్ గొన్న బహుస్థితుల్ గలిగి విద్వాంసుల్ సుఖంబందరే.

సీ. వైభవోపేంద్రుఁ డైనట్టివాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁ డొకపెండ్లివేళయందుఁ
జిన్నదొరలకు నత్తరుకొన్నకర్చు
పృథ్విఁ గలరాచవారికిఁ బెండ్లికర్చు.

శా. తేజఃకాంతివితీర్ణిభోగకరుణా ధీసారతన్ బద్మినీ
రాజున్ రాజును రాజరాజు సుమనోరాజున్ నదీరాజు వా
గ్రాజున్ బర్వతరాజు మీఱితివి నీకా సాటి భూరాజు లో
రాజశ్రీయుతవాసిరెడ్డికులచంద్రా! వేంకటాద్రీశ్వరా!

క. వెన్నెలవలెఁ గర్పూరపుఁ
దిన్నెలవలె నీదుకీర్తి దిగ్దేశములం
దౌన్నత్యంబున వెలసెను
విన్నావా వాసిరెడ్డివేంకటనృపతీ!

సీ. దేవరకోటాఖ్య దేశాధిపత్యంబు
గణ్ణించిన యేర్లగడ్డవారు
సేనాధిపత్యంబు చేతను మెప్పించు
పంచపర్యాలు శాకమూరివారు
అరయంగఁ బనుచాసి నసురించెదుమంచి
చేసచే మించెదు చేవవారు
కులగోత్రసంపద గలిగి రాజప్రీతి
మెలఁగినట్టి చిలుమామిళ్లవారు
గీ. మొదలుగాఁగల బంధువుల్ మోద మలర
మన్నెసుల్తాన్ బహద్దరు మంచినృపుడు
మఱియు బంధుసముద్రుండు మానఘనుఁ డ
టంచువర్ణింతు రెపుడు నాయనిపతిని.
సీ. డీపాలమిసిరవల్ తాఁపినబంగారు
టోపీ శిరంబందు నేపుసూప
రంగైనసీమ స్త రంగీజరీచెట్ల
లుంగీ హరాయల్ మీఱి చెంగలింప
గుజరాతికెంపులకూర్పు తిన్ననయొప్పు
పల్వారుపై నవ్వుచెల్వు దనర
మేచారమునఁ బచ్చపోచీ కరంబదు
మేల్మిజీలులముద్దు లల్మికొనఁగ
గీ. అరసిచిగురాకుఁ దరవారు మరువజీరు

... ...

శ్రీవేంకటాద్రినాయనివా రొకదివమున "నందన" మనెడి యమరావతియందలి వారిస్వీయోద్యానంబున విహరించుచుండ ములుగు పాపయారాధ్యులవారు దర్శించి యీక్రిందిపద్యము చెప్పిరట.

సీ. సురసరిద్ధరిణరుగ్ద్విరదభిద్ధరకుభృ
ద్ధరశరచ్ఛరదర స్ఫురితకీర్తి,
హరసఖస్వరుహరి ద్ధరికరోద్ధురభయం
కరశరోత్కరముఖ త్కరదరాతి
సురభికిన్నరకులే శ్వరసుతస్మరమరు
ద్వరజసుస్సురుచిసుందరతనుండు
తరణిభూశరదనిర్జరకురుట్సురగవీ
హరసఖామరమణీ వరవితీర్ణి
గీ. నృపతిమాత్రుండె యాశ్రితనివహపద్మ
భానుఁడై భూరిధీరతానూనరత్న
సానుఁడగు వాసిరెడ్డివంశప్రసిద్ధ
వేంకటాద్రిప్రభుండు రవిప్రభుండు.

: నాయనిగారు "తాతా! యిట్టియుద్యానవన మున్నఁదులకుఁ దగినఫలము లభింపదయ్యెను. ఇది మీబోఁటికవిశేఖరులకే యనుభవయోగ్యము గాఁదయ్యెను. సౌరభభరిత పుష్పగుచ్ఛము లెన్నియున్న నేమి ఫలము? మిముఁబోఁటి కవివరేణ్యులచే గండోపలప్రహారంబుల ననుభవింపవలసె" ననిరట. అంత పాపయారాధ్యులవా రీక్రిందిపద్యముఁ జదివిరట.

సీ. భములతో సురపాదపములతో గంగోప
కములతో నీహారకములతో శ
శ్వేతితో నమరేంద్రవీతితో నైలింప
వీతితో పరమేష్ఠిసూతితో వ
సవ్వుతో విరిమల్లెపువ్వుతో జేజేల
బువ్వతో పలుకులయవ్వతో డఁ
కూలితో గూఢపాత్కాలితో మౌక్తిక
పాలితో సారంగపాలితోడ

గీ. మొల్లమున నల్లిబిల్లియై యెల్లజగము
నల్లుకొని నీయశోవల్లి యుల్లసిల్లు
శ్రీవిభాసితజగ్గభూభృత్తనూజ
వెంకటాద్రీంద్ర నృపచంద్ర విజయసాంద్ర.

క. జలజారికళలయందును
గలశాంబుధియందుఁ బన్నగప్రభునందున్
నెలయై యలయై తలయై
యలరెన్ నీకీర్తి వేంకటాద్రిమహేశా !

సీ. ధరణి నేవిభుఁ డద్భుతనభోజరాజంచు
విద్వద్గణంబుచే వినుతిగాంచె
నెరయ నేఘనుఁ డిదానీంతనరాధేయుఁ
డని రాజసభలఁ బ్రఖ్యాతిఁ గాంచెఁ
నేనృపుం డైదంయుగీ యార్జునుండని
శూరులచేతఁ బ్రస్తుతివహించె
నేమహాప్రభువర్యుఁ డిల నధునాతన
రుక్మాంగదుండని ప్రౌఢిమించె

గీ. నఖిలవిద్యాపరిశ్రమా త్యంతదాన
శౌర్యహరివాసరవ్రత చర్యలందు
నట్టిశ్రీవాసిరెడ్డివం శాబ్ధిపూర్ణ
చంద్రుఁడగు వేంకటాద్రిధాత్రీంద్రుఁ డలరు.

మ. సురభూమీరుహపంచకంబున దమా సూనుండు నొక్కొక్కశా
ఖ రహిన్ గైకొని వాసిరెడ్డికులరాకాచంద్రుఁడౌ వేంకటా
ద్రిరసాధీశుని పంచశాఖముగఁ గూర్చె న్నేఁడు మాకు న్మహే
శ్వరపూజాతిశయం బటంచు సురభూజంబుల్ ముదంబందెడిన్.

ఉ. సోముఁడు లేనిరాత్రివలె సూర్యుఁడు లేనిదినంబురీతి శ్రీ
రాముఁడులే నయోధ్యవలె రాజకులేంద్రుఁడు వాసిరెడ్డి సు
త్రాముఁడు గానరాని యమరావతిపెంపఱెఁ గాలమానమున్
గామవిరోధికిం గడవఁగాదుగదా మది శంక లేటికిన్.

ఈక్రిందిసీసము పాపయారాధ్యులవారు శ్రీవేంకటాద్రినాయనింగారి పిన తండ్రికుమారులైననాయఁడమ్మగారిపైఁ జెప్పినది:—

సీ. ఘనసారశరశః ద్ఘనసారసేశాప
ఘనసారమైయొప్పుఘనయశంబు
విక్రమార్కునితోడ విక్రమింపగఁజాలు
శక్రాభనిర్వక్రవిక్రమంబు
కల్పభూమీజసం కల్పభూశతజన్మ
కల్పభూరిత్యాగ కాంతతాప్తి
రాజరాజనిలింప రాజరాజత్సుధీ
భాజనంబైనట్టి భాగ్యగరిమ

గీ. స్థిరతవిలసిల్లువలెఁ బార్వతీసమేత
రామలింగేశ్వరకృపాభరంబువలనఁ
బ్రకటతరరరంహా వాసిరెడ్డి కులసింహా
నరులకల్పద్రుమముపుఁ గొమ్మ! నాయఁడమ్మ.

వాసిరెడ్డిరామనాథబాబు.

ఈయన వేంకటాద్రినాయనికుమారుఁడు. వీరికాలముననే వేంకటాద్రినాయనింగారార్జించిన ప్రాజ్యమగురాజ్యము యథాయథ లయినది.

సీ. సుల్తానుబహాదరీచూపించినలఖాబు
ఇచ్చువచ్చినలచ్చులిచ్చు జేబు
కయివారములుసేయు వికిచ్చుతసితరీబు
కానుక్షీతోఁగూడు... కాబు

అలకాధిపతికైన నప్పు లిచ్చువరీబు
చలపట్టి సేయుమైరులఖరాబు
వాసిరెడ్డికులాబ్ధి వర్ధిల్లుమహతాబు
సర్కారు సారించుసరిజబాబు

గీ. జబరదస్తులకెల్ల దుస్రానశాబు
కన్ను వేసిందిమా తమ్మికంటిబూబు
నవనీవోల్లాసి మారామనాథబాబు.

శ్రీధనంజయధాత్రీరాజు.

ఈతఁడు విశాఖపట్టణమండలమందలి పార్వతీపురప్రభువు. పంతుల బ్రహ్మయ శాస్త్రియను కవి యాతనిఁగూర్చి చెప్పిన పద్యములు:—

సీ. భటులకోలాహలార్భటుల గుండెలుపఁ్రీల
పుండరీకంబులు బెండుపడఁగ
బలువేఁటకుక్కల ఘాఘారవంబుల
నడవిపందులు గుండెలవిసిపడఁగ
తమతుపాకీవేట్ల ధనుధనంధనముల
క్షణములో మృగములగములుఁగూల
కెలఁకుల జనులెల్లఁ గేరి కేకలువేయ
జయజయధ్వని వందిజనము సేయ

గీ. వేఁట గావించితిరి వనవీధియందు
నర్జునపరాక్రమంబుచే నతిశయించి
మహితశ్రీవీరమాతో రుద్ర మాల్బిరుమన
శ్రీధనంజయధాత్రీజ! క్షితిబిడౌజ.

సీ. సొగసైనరత్నాల జిగిగుల్కుమేల్తాణు
హొరాసుగా నొదలవాసినింప

ముఖచంద్రు నిరుత్రేవ మొనయు కీర్తులపోల్కి
వజ్రాలచౌకట్లు వన్నె లొలుక
సరసకవీంద్ర రక్షణవిచక్షణ నేత్ర
రాజీవముల దయారసము గుల్క
సకలవనీ పకశ్రవణంబు లింపొంద
శుచిధామ మధురవాగ్రచన లెసఁగ
గీ. నలుత హారుమంజిముత్యాలసరులు దనర
గంతుని జయంతు నలమహీకాంతు గెలిచి
వెలయుమిముఁ గన్నఁ గనులకు విందుగాదె
శ్రీధనంజయధాత్రరాజ! క్షితిబిడౌజ.
సీ. నుదుటఁ బాపటబొట్టు పదనుకస్తురిచుక్క
మెడను గందపురేక మేల్మిసుంగు
సొగసుచెక్కులనింపు జునపాలబలుసొంపు
మోవియందు బులాకిముత్తియంబు
పైటిణీరైక క్రొంబట్టు కుచ్చులజడ
తళుకుతాజేదు జల్తారువాణి
మొలనూలుగంటలు జిలుఁగు పావంజీలు
మోమందుఁ జిఱునవ్వు మొలకలెత్త
గీ. రంగుమీఱంగ మదనసామ్రాజ్యలక్ష్మి
విధముగా వచ్చి కప్పురవిడియ మిచ్చి
కౌఁగిటను గ్రుచ్చి బావిలీ ల్కదల మెచ్చి
మచ్చికిచ్చిన ముద్దును మఱవకద్దు,
గీ. కుంతులనంత బ్రహ్మకవి పార్థివ లోకలలామ! దేవిడీ
చెంతకుఁ జేరి దర్శవముఁ జేయఁ బ్రతీక్షయొనర్చుచుండెన

త్యంతేదయా రసార్ద్రహృదయంబున సన్నిధిఁజేర్చు నాజ్ఞ ద్వా
రాంతరవర్తి కిమ్ము సముదారధనంజయధాటరాణ్మణీ.

క. ననవలె ననవలె చెఱకుం
గనవలెఁ గనవలె మృదుత్వగరిమ మధురిమన్
ఘనమగు ఘనత్కవిత్వం
బనుపమ తేజా! ధనంజయనృపబిడౌజా!

మంత్రులు.

సీ. వ్రాయను జదువను వరుసతో మాటాడ
నావలీవలిపల్కు లాలకింప
పరదేశభాషలు ప్రభువుకు వినిపింప
సభదుర్గుణంబులు సర్దుచేయఁ
మనవులు గదియింప మనసులేకముచేయ
గపటనిష్కపటముల్ కలయ నెఱప
కలిపింప విడిపింపఁ గరుణింప మన్నింపఁ
బరనృపాళికి రాజ్యపదవిఁ దీర్ప

గీ. సభలఁ గూర్చుండి చిత్రప్రసంగ మాడ
సరససంగీతసాహిత్యసరణి నెఱప
వినయగాంభీర్యచాతుర్య వితరణముల
నేర్పుగల్గినమంత్రులు నీతిపరులు.

దేవనారాయణమాహాత్మ్యము.

శా. క్షిత్యాకాశదిశావకాశముల ముంచెన్ దేవనారాయణా
మాత్యగ్రామణికీర్తిచంద్రికలు ఝంపాతాళమానక్రియా
నృత్యద్ధూర్జటిజూటకోటరకుటీ ప్రేంఖద్వియద్వాహినీ
ప్రత్యగ్రోద్ధవిశుద్ధఫేనపటలీపాటచ్చరప్రౌఢిమన్.

రాయని భాస్కరుఁడు.

చ. కరములు వేయునుం గలుగఁగా ఫల మేమిటొ నర్చు భాస్కరుం
దరులను వేడుకొంచుఁ దిరుగాడును బంగరుకొండచుట్టు శ్రీ
కరుఁడగు భాస్కరేంద్రుకులగణ్యుఁడు రాయనిభాస్కరన్న వే
కరములు యాచకాంబుజవికాసకరంబులు శ్రీకరంబులున్.

ఉ. ఆకులవ్రాలువ్రాయ సచివాగ్రణి బాచనకే ఘటిల్లెఁబ
ల్లాకికమంత్రినందనులు గంటముముట్టి లిఖించినట్టి వ్రా
లాకులు రాటపాకులు చెవాకులు బ్రాహ్మణవీథిలోనిపు
ల్లాకులు లంజెలిండ్ల పలుగాకులు గాక నిజాన కాకులే!

ఉ. వ్రాయుఁ బసిండిగంటమున రాజహితై కరహస్య కార్యముల్
వ్రాయు ధనార్థికోటినిటలంబున శోభనభాగ్యసంపదల్
వ్రాయుఁ జకోరలోచనల వక్షమునచన్నుల మన్మథాంకముల్
రాయనిమంత్రి భాస్కరుఁడు వ్రాసినవ్రాఁతె లసంఖ్యముల్గదా.

కోట సింగమంత్రి.

ఉ. భానుజుఁ డర్థముం గుముదబాంధవుఁ డాయమృతంబు మేఘుఁడున్
దానజలంబు సన్న మదిధర్మజుఁడున్ గలవేళ నిత్తురా
వానిని వానివాని మఱివానినిఁ జెప్పకు కోటసింగఁడే
మానక కాంచనామృతసమానజలాన్నము లిచ్చు నెప్పుడున్.

గుంటుపల్లి — ముత్తయమంత్రి.

చ. ఎలమినిమించి బంధుజనులెల్ల నుతింప్ప త్తఁ బ్రభుత్వమైనరా
జులు సభలన్ మహామహిమ నూచుచు మ్రొక్కుచుఁ జేతులెత్త మా
ర్మలయు ప్రమత్తకృత్తరిపుమంత్రులు పాచము లొత్తఁ జీవిమై
వెలసితివౌర గుంటుపలివీరయముత్త వదాన్యశేఖరా!

శా. ముత్తామాత్య పరాకు! నందనగరీమూర్ధన్య! మత్తారిరా
హుత్తోన్మత్తస జీవవారపరివారోద్దాత సాహోనమ
ద్దత్తోపాయనదానలోల యిదిగో దండంబు లర్పించెదన్
ఉత్తా, భ్రమర హాపీక్షశోభితమహాచేతోభవారాతికిన్.

మ. శతమన్యుం డమరావతేలఁగ సురల్ సత్త్రిలపాలైరి సం
గతిఁ బాతాళము శేషుఁడేలఁగ ఫణుల్ గాలావటించుండె నీ
క్షితి నీవేలఁగ వీరముత్త! మనుజుల్ శ్రీగంధముల్ బుష్పముల్
హితరాజాన్నము గల్గి యుండి సుఖులై రెల్లప్పు డుల్లాసులై

శా. నావిద్వత్కవితావిశృంఖలనచో నైపుణ్యధారాళ ధా
రావష్టంభవిజృంభణంబునకు నారా వీరముత్తప్రభా
నావిర్భూతవితీర్ణికల్గనలె లేదా యన్యుల న్వేఁడనా
చీ వాచాస్ఫుటి! చీ కవిత్వము!చిచీచీ!! యర్థకాంక్షారతుల్!

చ. కమలభవాండభాండమునఁగల్గిన! నందవరంపు టింట్లలోఁ
బ్రముఖుఁడు రాయనప్రభుని భాస్కరుఁడే నెఱదాత; పిమ్మటన్
విమలగుణౌఘుగుంటుపలి వీరయముత్తఁడె దాత భట్టసం
భ్రమఘనదానధీనొకపాటిసదాన్యుల నెన్న నేటికిన్

క. నాలుగుదుర్గంబులు పస
నాలుగుదేశముల ప్రజల నయమార్గమునన్
లాలించుచుఁ జిరకాలము
పాలించెను ముత్తమంత్రి ప్రభుమాత్రుండే

క. పొందుగ శరజలనిధిహరి S. 1545
చందనతరుచంద్రసంఖ్యశకవర్షంబుల్
దుందుభి నామాబ్దంబున
నందముగా వీరముత్తఁ డరిగెన్ దివికిన్

సాళ్వతిమ్మరుసు.

క. ఏతెంతురు తమ్ముఁ దామే
దాతలసన్నిధికి నర్థితతు లర్థి కొఱక
ప్రాఁతమునకుఁ జాతనుహీ
జాత మ్మఁపితివె క మ్మ! సాళువతిమ్మా!

కోనమరుసు.

క. చేపట్టిన ప్రభువులవుదురు
కోపించిన రంభఁగూడుకొందురు జగతిన్
స్థాపింపఁ బోదున నేరని
యాపందలు సాళ్వకోనమరుసు న కెనయే

మహిమలూరి పెమ్మయసింగన.

క. సంపదలు జలతరంగము
లింపలరఁగ నిచ్చుఁ బోవు నిమ్మహిలో మేల్
సంపాదింపఁగ నేరా
పెంపలరఁగ మహిమలూరి పెమ్మయసింగా!

సింగయరామన.

క. చేతికి గంటము నత్తే
ప్రోఁతికి సిరి మెత్తినట్టు కొండఱుమంత్రుల్
నీతియొఱుంగక బిగుతురు
సీతారామాభిరామ సింగయరామా!

భట్టిప్రోలు మల్లయమంత్రి.

ఉ. నీవలెనిచ్చుదాత ధరణీస్థలిలో మును కర్ణుఁ డొక్కఁడే
నీవలె మాటలాడుతరి నేర్పరియౌ నిల శేషుఁ డొక్కఁడే

నీవలెసుందరాంగకమనీయతరుఁడు జయంతుఁడొక్కఁడే
భావితబట్టిప్రోలు కులపావనమల్లయమంత్రి ధీమణీ.!

మాదిరాజు వేంకటమంత్రి,

క. అన్నా మంత్రిశిఖామణి
నిన్నెప్పుడుఁగోనసీమనియోగ్యాగులలో
నెన్నికదాతవటంచును
విన్నారముమాదిరాజువేంకటమంత్రీ!

డొక్కా సీతమ్మగారు.

ఈమె నిరతాన్నప్రదాత్రిగాఁ గోలఁది కాలముక్రింద రాజోలు తాలూకాలో నున్నదట! ఈమెభర్తపేరు జోగయ.

సీ. శ్రీగల్గురాముఁ డీజోగాభిధేయుండు
ధరణీతనూజ సీతమ్మగారు
కాశివిశ్వేశుఁ డీఘనుఁడు జోగయగారు
తగునన్నపూర్ణ సీతమ్మగారు
సురకులాధీశుఁ డీజోగాభిధేయుండు
నభిరవవాణి సీతమ్మగారు
దానచంద్రుఁడు జోగమానవశ్రేష్ఠుండు
నెమ్మిరోహిణియు సీతమ్మగారు

గీ. అనుచు మిము యాచకులుకొనియాడుచుంద్రు
అహహ తమభాగ్య మేమని యభినుతింతు
అతులగుణధామ డొక్కాన్వయాబ్ధిసోమ!
అవుర! జోగయనామ! సీతాభిరామ!

లోభి.

క. యాచకుఁడు లోభివానికి
రాచూరిఫిరంగి దానరాధేయునకున్

సూచింప దేవరాయలు
నీచపుఁబగిడీల నెన్న నేటికిఁ బుడమిన్.

గీ. దాతగానివాని ఖ్యాతిగా నెన్నిన
దాతయౌనె వాఁడు ధరణిలోన
గడ్డిపరకపేఁకి గంగ నల్లార్చిన
దర్భయగునె యజ్ఞతంత్రమునకు.

ఉ. తిట్టిన రోసముంబడఁడు దీవనయిచ్చిన సంతసింపఁ డా
కట్టెఁడిలోభి కెంతయధికారముగల్గిన నేమి? లేకయే
బెట్టుగనున్న నేమి? నడపీనుగుకున్ మణిభూషణంబులన్
బెట్టిన మొట్టినన్ సరియె మెచ్చునొ నొచ్చునొ కాళికేశ్వరీ!

ఉ. ఎవ్వరిసొమ్ము సెంతదిన నెవ్వరికున్నదొ ప్రాప్తికల్గినన్
దవ్వులనున్నఁ బిల్చి తమఁదారయొసంగుదురంతయంతపై
నవ్వల నెంతవేఁడినను నాప్రభు వెంతయొసంగఁజూచినన్
గవ్వయు నివ్వనీదు తనకర్మము పెమ్మయసింగధీమణీ!

క. అంటేవేళకు నంటును
నంటనితఱి నంట దెంతయలమటపడినన్
అంటే భాగ్యంబుంటే
నింటికిఁ దా నడచివచ్చు నిమ్మహిలోనన్.

ఉ. క్రూరగణంబు మందు విషగుంభితవాక్యము గుండు పద్యమా-
ఘోరపుబల్ ఫిరంగి కవికోపము వహ్నియు నంటి సూటిగాఁ
గూరిక బారుసాగి కొనగుండు దడాదడి దూఁకి తాఁకినన్
సారెకు లోభి కూలఁబడు సాలమహీజము కూలునట్లుగన్.

ఉ. మొండికిఖండిలోభులను ముఖ్యజనావళి వేఁడఁబోయితే
దండమనేది, రెక్కలలు తొలు మనేది, మఱింతనొక్కితే.

నుండు మనేది, యీదివస మోర్చు మనేది, సహించిచూచి తే
మండిపడేది మొండిచెయి మాటుకొనేది వివాదపద్ధతిన్.

శా. ఇచ్చే దెన్నఁడులేద యిత్తు ననెనా యీప్రొద్దురా రేపురా
వచ్చే యేటికిరా యమాసపయిరా పెద్దమ్మగారా ధరల్
హెచ్చేటప్పుడురా మఱొక్కపుడురా యీమధ్యతంటాలచేఁ
జచ్చేనన్నను గవ్వలేదుగదరా చాగంబు లోభిప్రభూ!

ఉ. ఇంతుల కిచ్చినట్లు సుకవీంద్రుల కియ్య రదేమిచోద్యమో
యింతులు చెంతఁజేరి యొలయింతురు పైకొనువేళ మోవి నా
కింతురు గాఢబంధరతికేళిసుఖంబున నోరితమ్మతి
న్నింతురు చెక్కునొక్కి మరపింతురు మే నిఁక నేమిచోద్యమో!

గీ. విత్తమొకని కిచ్చి విత్తాభరణంపుఁ
జిత్త మొకని కిచ్చి చెఱచినాఁడు
బ్రహ్మయాలిత్రాఁడు బండితేవునఁ ద్రెంచ
రెండు నొకని కీక బండుచేసె.

తంగెడకొండఁడు.

ఉ. పింగళి యేకచక్రపురి పెంపుగ నందు వసించియున్నయా
తంగెడకొండఁడే బకుఁడు తథ్యము మానవులార! వాని బా
ధం గడముట్టఁ జేసె మును ధర్మజు తమ్ముఁడు భీముఁ డిప్పు డా
యొంగిలిముచ్చుఁ జంపుటకు నీశ్వరు పేఁడుఁడి భీముఁ డయ్యెడున్.

వనమయగారితుక్కన.

చ. మును పాకకేల రావణుఁడు మోదమునన్ రజతాద్రి యెత్తినం
తనె హరుఁ డోషఁడే తనపదంబునఁ ద్రొక్కి పదంబు లొప్పఁగా
వనమయగారితుక్కనచివా యల్లశ్రీగిరి గడ్డపాఱలన్
గనలుచుఁ ద్రవ్వి సర్వమును శైశవనీ కిపు: డాతఁ డోపఁడే!

బాచమరుసు.

[పలుకలూరి గోపన చెప్పినది]

గీ. గోలకొండమలక గోవులభక్షించుఁ
గొండవీటి విప్రకులము నెల్ల
బాచమరుసు చేరి భక్షించుచున్నాఁడు
పులకమేలొ బాచమరుసు మేలొ.

బెహరాదారన.

ఒకానొక బాటసారి 'బేచిరా' కయిన దని రోయుఁగక క్రింది యగ్రహారము పేరువిని వెళ్లి వెదకి కానక విసిగి చెప్పినపద్యమట!

ఉ. కాసరకూసరై మిగులగందరగోళపుమూలమై రసా
భాసపుహేతువై వికటపద్ధతియై పిగపట్లగోత్రమై
దాసరిపాటయై బెహరదారన చేసిన యగ్రహార మా
కాశముముట్టి తోఁక తెగి గాడిదవాలకమయ్యెఁ జూడఁగాఁ

పుత్రేపు-- వేంకట్రాయఁడు

క. పుత్రేపువంశభవ వెం
కట్రావా! దుస్స్వభావ! గార్ధ(!)గ్రీవా
నిట్రాచట్రావిభవా
భట్రాజులకియ్యలేవు బడవా! చెడవా!

పేరులేనివాడు.

సీ. వేశ్య నిద్దఱతోడ వీథిలో నిలుచుండి
జోడుగా ముచ్చటలాడ భయము
కొంప సొరుగఁ గట్టుకొని కాపురంబుండి
తెల్లనిబట్టతోఁ దిరుగ భయము
గంధాక్షతలు పెట్టి కడుపార భుజియించి
నిండార వీథిలో నిలువ భయము

శుభశోభనములందు సొంపుగా స్త్రీలతో
రాగిల్లి యూరనూరేఁగ భయము
గీ. నెట్టి సంగీతొడిగి పొగచుట్టి భయము
బ్రాహ్మణులపాలిమృత్యువు పాపజాతి
కఠినచిత్తుఁడు పేఁడమ్మకడుపుగాల
... ...

మఱికొందఱు.

ఉ. బానెఁడుజొన్నవంటకము పంటెఁడుపాలును మేటిచారు లేఁ
తేనియుఁ బుల్లఁగూర కడుఁదేరినమజ్జిగ పెద్దచెంబెడున్
బూనిచి కమ్మచాదరులు బొజ్జలు పెంచుక కొండవీటిలోఁ
గానరు కుంభకర్ణ గజకర్ణ హిడింబ బకాసురారులన్.
ఉ. తిండికిఁ గుంజరంబులు విఘ్నికిఁ గంటకిభూరుహంబులున్
దండ ... గృహంబులకు దండధరుల్ రణరంగభూమికిన్
ముండలు కుండగోఁకరులు ముచ్చటకుం గొఱగానివార లి
మ్మండలమందుఁ గొంక అధమాధమకమ్మబికారిత్రిమ్మరుల్.
క. పిండెంత పొట్టెయంతే
మండలపతిమును నదెంత మానుష మంతే
గుండెంత తూనికంతే
మిండనియా వెంత లంజెమేలను నంతే.

చౌకదనము.

సీ. అత్తవారింటిలో నల్లుఁడు తఱచుగాఁ
జనవున మెలఁగుట చౌకదనము
పరమాప్తులయినను బాంధవులిండ్లకు
సారెకుఁ బోవుట చౌకదనము

ప్రజకు సమ్మతిలేని పారుపత్యము చేసి
చాలించుకొనియుంట చాకదనము
తనభూమిఁ గోల్పోయి తా నెంతరాజైన
పరివారిఁ జేరుట చాకదనము

గీ. గాన యక్షేమానసంతుఁడు గౌరవమున
మారయున నుండి మర్యాద తొలఁగకుండ
సంచితం బగుయశము రక్షించుకొనును
వేంకటాంధ్యక్ష వికసితపంకజాక్ష!

తీర్పరి.

సీ. తగవునఁ గూర్చుండి ధర్మంబుదప్పెనా
తప్ప కాతనికశత్రములకుఁ దాఁకు
అర్థంబు నేసాటియాసించి చెప్పెనా
యుభయవంశంబులు నుడిగిపోను
పక్షపాతము చేసి పాప మార్జించెనా
తొలఁగక యతనిపుత్త్రులకుఁ దాఁకు
కపటియై తగ నెఱుంగక తప్పఁజెప్పెనా
కాలునిపురికిఁ దాఁ గదియనేఁగు

గీ. వాదిప్రతివాదిమాటలవరుస నెఱిఁగి
యుభయసాక్షుల పల్కుల నుచిత మెఱిఁగి
సత్యమైనట్టిమాటలజాడ రెఱిఁగి
తగవుతీర్చినయతఁడెపో ధర్మరాజు.

క. ధర్మముచెడి రంజాడిన
దుర్మార్గుఁడుగృహముపట్టు తుడిచివధూళై
నిర్మూలోన్మూలంబై
ధర్మజా పురికేఁగి మలముద్రావుచునుండుꣳ

చ. ప్రమమిని సత్యసంధుఁడగు పుణ్యునినోరు పవిత్ర మెప్పుడున్
మడియతఁడాన నూటి కొకమాటయినన్ నిజమౌనె రనా
గడుసునినోరు నోరె యతికష్టపుఁగంపిడిబేజలారిసి
స్వేదపెడిక్రంత తుంపెరపుఁచిహానుమంత్ర నితాంతత్వైభవా.

తూర్పునాడు.

సీ. శ్రీరామ? పతివేళ్లు దొరలు రాచకొమాళ్లు
వెలమనాయళ్లు చేవెళ్లు గోళ్లు
కాళ్లను బాంకోళ్లు కడునోరసిగముళ్లు
వింతకట్టురుమాళ్లు బంతిపూళ్లు
చెవులపోఁగులజోళ్లు చేయాఁకెపదిమాళ్లు
మాటవ్యక్తపునోళ్లు వేఁటకాళ్లు
పెలిరాపుమగనాళ్లు పెనుబాలకావళ్లు
గొల్లబోయళ్లు పైఁడెల్లజోళ్లు
గీ. చాలుమామిళ్లు తాళ్లు వజ్రాలరాళ్లు
నీళ్లు గలయూళ్లు నడవిసుండేళ్లు లేళ్లు
మహాలుకట్లళ్లు పాఁతళ్లు మానుజోళ్లు
మెప్పు నడవళ్లు తూర్పున నుప్పుమళ్లు.

కర్ణాట దేశము.

సీ. జిలుగువన్నెరుమాళ్లు చెవులముత్యపుజోళ్లు
వెగటైనవడదోళ్లు వేఁటకాళ్లు
వారకాంతలయిళ్లు వచ్చురాచకొమాళ్లు
నారీమణులపెళ్లు నారికెళ్లు
వాసించువిటివేళ్లు వారిజాక్షిసగళ్లు
దాసరిదేవళ్లు తఱచుగుళ్లు

శృంగారమైన వళ్లు బంగారు మెడవాళ్లు
నిగ్గైనముద్దుగళ్లు నేర్పుకాళ్లు
గీ. ఎట్టివారికిఁ గలరయా యిద్దఱాళ్లు
సంతతంబును దమయొద్ద బంతివాళ్లు
మాటనిలుకళ్లు మతిమంచినీటుకాళ్లు
పొందుకర్ణాటదేశపుఁ బొందుకాళ్లు.
సీ. కాసుపట్టనియూళ్లు కఱవు మట్టగనీళ్లు
పడిపాళ్లసేవళ్లు పాడుగుళ్లు
వరిసేసిపోవళ్లు మొఱలు పెట్టువళ్లు
పరుగుపెత్తెడిలేళ్లు పలుఁగుఱాళ్లు
నోటవాఁగులనీళ్లు సరకు లేనంగళ్లు
పెనులోభులనగళ్లు పిచ్చవళ్లు
నాలుసమిందపలసోళ్లు మడ్డిచెక్కలపోళ్లు
తెలిసి[?]శినపాళ్లు తెల్లనూళ్లు
గీ. చవికిపోయిసంధిళ్లు చింపిదళ్లు
పెసరాచదాఁపాళ్లు తబ్బిబ్బుపేళ్లు
తోడుఁబోతులవడుసుళ్లు తుమ్మబీళ్లు
పోరుమామిళ్లసడనళ్లు పూటకూళ్లు.

కొండవీటిసీమ సముతులు.

సీ. కొండవీటిసీమకోర్కులు దీర్పంగ
దండిసముతులు పంద్రెండు రెండు
ఎలమితోఁ జెప్పెను, ఏటేదియంటివా
పాలడ్గు పులిపఱ్ఱు ప్రత్తిపాడు
సంతసరావూరు సరసను నూతక్కి
కొంతను చేబ్రోలు పొన్నునూరు

మంగళగిరియును మఱి మంచిమునుగోడు
రంగైనసాతెంప్ల రాయపూడి
గీ. దాచినధనంబునంటిది కూచిపూడి
పంట లధికంబు గుంటూరు ప్రజలకెల్ల
పాడిపానలు గలిగుండు తాడికొండ
పరమమల్లేశ శివలింగ! పార్వతీశ.

మారెళ్లసీమ.

సీ. సిరిమించుమారెళ్ల సీమదేశంబునఁ
దుదముట్టఁజూచినఁ దువ్వభూమి
ఆభూమిపంటలు నారికె కందులుఁ
చామలు నులువలు సజ్జలు మఱి
కొరసతోఁ గొఱ్ఱలు వరిగ లల్చందలు
నువులు పెసరును నాముదాలుఁ
ప్రత్తియు రాగులు పాళెపుజొన్నలు
పసునాల్గు వన్నెలపంట గలదు.
గీ. అందుఁగూరగాయ లనునైనగోఁగులు
ప్రచ్చకాయ తుమ్మిక్రపులుసుఁగూర
పాలుపెరుగు నెయ్యి పరిపాటిగాఁ గద్దు
ఇంతకన్నలేద యెంచిచూడ.

వీరవసనుపూరు, కొల్లూకుదురు.

ఈరెండుగ్రామములును నెల్లూరిదగ్గఱనున్నవి..

ఆ. వె. ఊరిచుట్టుముండ్లు నుదకంబు మత్స్యంబు
పాడిపంట సున్న ఫలము నాస్తి

తీరు దినుసు లేనివిరసకనుపూరు
పాడుకొంప దీస్కు త్రాడు త్రెంప

ఆ. వె. ఒక్కపా లెగేసి యొక్కపాలు దిగేసి
ఉన్నయూరిమీఁద మన్నుబోసి
పాపరాజుపోయెఁ బారుపత్తియుఁబోయె
కొల్లుకుదురుమీఁదఁ గొఱవిపెట్టి.

ఉదయగిరి రాజ్యలక్ష్మి.

క. ఉదయగిరి రాజ్యలక్ష్మికి
సదనము నెల్లూరు, అట్టిసాధ్వీమణికిన్
వదనంబు కందుకూరున్
బదయుగళం బాత్మకూరు బట్టెపాడున్.

కొప్పోలువృత్తాంతము.

"శ్రీకృష్ణదేవరాయలచేఁ గొప్పోలుగ్రామము బొడ్డుచెర్లతిమ్మన యగ్రహారముగాఁబడసెను (ప్రథమభాగముచూచునది.) ఆతిమ్మనమంత్రికుమారుఁడు వెంగన్న, యాకొప్పోలుగ్రామమునకుఁ బాపఘ్నినదినుండి కాలువత్రవ్వించి నాగులకుంట యనుపేర నొకచెర్వునిర్మించి యానీటిచేతఁ దనయగ్రహారమును నదీమాతృకము చేసికొని యుపపన్నుఁడగుచుండెనట! దానికోర్వక తమకేదో నష్టము కలుగుచున్నదని తెంబాకనాగిరెడ్డియనునాతఁడు తద్గ్రామాధికారిగా నున్నపోచిరాజు ఓబన్నతోడ్పాటున వెంగన్నమీఁదఁ దగవు సాగించెనట! అప్పుడు దేశాధీశ్వరుఁడుగానున్నమట్ల-కుమారనంతరాజుగారికడ కేఁగి బొడ్డుచెర్లవెంగన్న విన్నవించుకొన్న విధము:—

సీ. కొప్పోలుకవి దిశాకుంజరంబులమీఁదఁ
గోలాహలంబాడెఁ గోలకట్టి
తగఁగృష్ణరాయేంద్రదత్తాగ్రహారంబు
నాశంబుగాఁ జూచె నాగిరెడ్డి

యోరాజ(?)సరనాథకృతమైన పెనుగాల్వ
కూలఁద్రొబ్బఁగఁ బుట్టెఁ గుంటకట్టు
నెంచ వామనమహోత్సవశాసనంబులు(?)
తల్లడంబులు చేసె నల్లఁ డహహా

గీ. విని పరామరిసించు మావిన్నపంబు
చిత్తమున నుంచు పోషితాశ్రితకలాప
మల్లకులదీప! మత్తారివంశహరణ
సర్వత్రప్రతాప! కుమారనంతభూప!.

దీనిపై వసంతరాజుగారు వెంగన్న కనుకూలముగాఁ దగవు తీర్చిరట!
పోచిరాజు - ఓబనమీఁద బాహ్లుపెద్దవెంగన్న చెప్పినపద్యములు.

సీ. మహిమేలుమల్లకుమారవసంతాన్వయ
మూర్ధాభిషిక్తనిబుడు లేక
అ....................నాథ
మంత్రిశేఖరుఁ డసమ్మతము లేక
కడుఁదిట్ట దీవించఁగాఁగలకొప్పోలు
వరకవిశ్రేష్ఠుఁ డెమ్మెయుక లేక
అభయంబుగా నుండియున్న పన్నులఁ బెట్టి
మనుమేటికాప్రులమాట లేక

గీ. కాలనష్టంబుగాఁ గుంటకట్టు మనుమ
నిచ్చె లేఁబాకనాతికి సున్నకమ్మ

... ...

గీ. గొడుగు కాలి పోయె సున్నంబు చనిపోయె
నాలు తొలఁగిపోయె నల్లఁ డలిగె
నాడు మాటిపోయె నూరికి రాకురా!
ఓరి పోచిరాజు నోబ! దూబ!

బాలకుల పద్యాలు.

సీ. కోజేలసుమబున్వ ! శిశువుని యాడించువ్వ !
జాబిల్లి రాఁగదే చందమామ
నిండుచీఁకటిగొంగ! మెఱయుచుక్క బోజుంగ!
జాబిల్లి రాఁగదే చందమామ
పగుసొంగైడువు కామఁ జెలఁగురావుతుమామ!
జాబిల్లి రాఁగదే చందమామ
చిన్నికన్నియతోడ! యచ్చువెన్నెలవాఁడ!
జాబిల్లి రాఁగదే చందమామ

గీ. చిన్నయన్నకు శ్రీరఘుశేఖరునకు
వెండిగిన్నియలోపల వెన్నపెట్టి
పసిఁడిగిన్నియలోపలఁ బాలుపోసి
చాలఁ దినిపించి పోఁగదే చందమామ.

గీ. వెండిగిన్నెలోన వెన్నయును నెయి పోసి
పసిఁడిగిన్నెలోన పాలుపోసి
చందమామ రావె! జాబిల్లి రావె! మా
చిన్నబిడ్డతో భుజింతుగాని.

వినాయకుని చవుతి.

సీ. సిద్ధివిఘ్నేశ! ప్రసిద్ధిగాఁ బూజింతు
నోపరంగ నినుబదియొక్కపత్రి
దానిమ్మ మరువమ్ము దర్భ విష్ణుక్రాంత
గము నెర్క్రత్తి దూర్వయు నుత్తరేను
కలగసి మాచేడు గన్నేరు జిల్లేడు
దేవకాంచన రేఁగు దేవదారు

జాజి బల్ దక్కెసి జమిస్త్రయు దాసాని
మాచిపత్త్రి యూకె మంచిపులక

గీ. భాద్రపదశుద్ధమునఁజౌతిఁ బగటివేళఁ
బప్పు పాయసమును నానుఁబ్రాలు తేనె
నేయి యుండ్రాళ్లు కుడుము లుపాయనముగఁ
గోరియర్పింతు నీకు నేఁ గోర్కెతీఱ.

క. ముగ్గిళ్లు వచ్చినప్పుడె
గుగ్గిళ్లను పెనగపప్పు కుండ్రుండ్రముల్
నెగ్గైన నేతిలెప్పాలు
స్వర్గముగా నీకుఁదెత్తు నయ్యా గణేశా.

గీ. పెద్దయేనుఁగుపై నెక్కి బిరుదుపడగ
లవిర ముత్యాలజగజంపుఁగొడుగునీడఁ
జిన్నినగవుల రఘువీరశేఖరుండు
క్షేమనేతేరఁ గోరుచున్నాము మేము.

బోగిపండుగ.

సీ. బోగిపండుగవచ్చెఁ బొంకుగా మనయింట్ల
తలయంట్లు సాగించవలెను నేఁడు
ఎల్లి సంక్రాంతియు నెల్లుండి కను మాన
లెల్లుండి ముక్కను మోఁగపెంచు
గండిగానిస్నాళ్లు పిండివంటలతోడ
నిష్టమృష్టాన్నంబు లింపుమీఱ
బావలు మఱఁదులు బంధుగు లల్లుండ్రు
వదినెలు మఱఁదండ్రు బంతిగుడిచి

గీ. క్రొత్తపుట్టముల్ ధరియించుకొని ముదమునఁ
గూడి కిలకిలలాడుచు వేడుకలర

పాడుచము పాట లాటలనాడుకొండ
మోలి మనమెల్లరముగూడి బాలురారె.

కన్యాదానము.

క. శ్రీయును గులమును రూపును
బ్రాయము శుభలక్షణంబు బాంధవవిద్యా
శ్రేయములు గలుగువరుఁ గ
న్యాయుతుఁగాఁ జేయవలయు నధికప్రీతిన్.

సీ. పెండ్లికూఁతురి కేమ పెట్టెటిసొమ్ములు
సరిగెపచ్చలు బన్నసము తీగె
జేరెలు, పిల్లాండ్లు బెబ్బులికాయలు
వీరమద్దెలు పణిహారములును
గంటలమొలనూలు దంటరొద్దాణంబు
రంగొప్రధానంపు టుంగరంబు
సిరిగజ్జె లందెలు చేర్చుక్క బంగారు
నేవళంబగు కొల్కి బాలివీలు

గీ. అన్నియును దెచ్చి యిచ్చెద మాదరించి
ఘనుఁడ సోమాన! గంధానఁ గాళ్లుకడిగి
పిన్నవరుఁడను నాకు మీకన్నె నిమ్ము
శ్రీకరంబుగ నాశీర్వదింపు మమ్ము.

క. పున్నమచందురు నేలెడి
చిన్నది మీయింటఁగలదు; సిరితోఁ జెలువై
యున్నాఁడఁ బిన్నవరుఁడను
గన్నియ నా కిచ్చి శుభముగైకొను మామా!

సీ. అరణంబు తగుమాత్ర మడిగితి సోమాన!
జాళువా తాకట్ల సరిపిణీలు

కచ్చులకడియాలు పదిప్రేళ్లయుంగరములు
పట్టువుమాణిక్యాల పతక మొకటి
బిరుదుచెక్కడపుది బిళ్లలమొలత్రాడు
జమిలివియుత్తరజందెములును
తగటుఁగోఁకలు మంచివగు రెండు సేలులు
పస్తుతురాయి జల్తారుపాగ
బంగారుపావలకి బాలీసు గొడుగులు
జాతిమత్తేజీలు సూర్యపుటము

గీ. కడువిలువగల్గు బంగారుకలముదారు
పనితరముమీఱు దంతంపుఁ బావుకోళ్లు
మామ యివియిచ్చి ముద్దుకుమార్తె నిమ్ము
శ్రీకరంబుగ నాశీర్వదింపు మమ్మ

శ్రీకారములు.

గీ. ఒకటిసుతునకుఁ జెలికాని కొనరరెండు
మూఁడు సమునకు వైరికి మూఁడునొకటి
వేసు భూపాలునకును శ్రీ లెలమి నిడుడి
సరసు లుత్తరములు వ్రాయుసమయములను.

భోజనము.

[ఈక్రింది పద్యములందుఁ గొన్ని శ్రీనాథునివి.]

ఉ. మాతినిముట్టఁగావెఱతుముద్దకు ముద్దనుఁ గూటిలోపలన్
బాలికపాలు సైకతము పచ్చడి కొంచెపుయాది యంత్యమున్
జాతమటన్న లేదు మజ్జి సున్నమునకన్నను మెత్తనన్నమీ
రాత్రిఁబోలె భోజన మరాతికినైనను వద్దు దైవమా!

గీ. పూర్వమందు విషము పుచ్చుకొన్నాఁడని
గర్వపడెద వేల కాలకంఠ!

కొంచెపిటిసీమ పంపు జొన్నలకూడు
తిన్ననీదుబయిసి తేటపడును.

క. వాలుబ్బజొన్నయన్నము
తాలించినసంగవరుగు తైలపు ధారల్
తేలఁ బరామర్శంబున
బాలురతోఁగుడువఁబెట్టుభార్తులపెద్దా!

క. నడినూఁకలేనియన్నము
ఎడఁబోసిననెయ్యి బుడమవరుగుఁ బెరుగుఁ
గడి మాడసేయఁ బెట్టిన
నడగూడెపునంబిపడుచు నడిగితి ననుమీ!

సీ. కతినంపుజొన్నల కటుకుకుడుమ్మలునూచి
న క్త్రిమా!భయపడవద్దుసుమ్మ
నానాసచుల్ గోరు నాలుకా నీవేమి
సందేహపడవద్దు చప్పరించు
ఎన్నఁడుఁగడిచేయ నెఱుఁగ నెట్లో యని
కుడిహ స్తమా! నీవు జడియఁబోకు
కమ్మనివాసనల్ గ్రక్కునఁ దేన్చెడి
గర్భమా! కుటకుటకాకయుండు.

గీ. [గీతికొంత చేకూఱకున్నది.]
వచ్చుబహుధాన్య నామసంవత్సరంబు
కాయగూరలు మనకునిక్కముగఁ గల్గు.

సాపాటుబాపలు.

సీ. అపూపనూప సప్తాంగభంజనులార
ఆజ్యసాగరబడబాగ్నులార
శ్రాద్ధాన్నభుక్తివిచారతత్పరులార
పచ్చళ్లరుచ్లులకు మెచ్చులార

పాయసాన్నతిండికిఁ బోడుపుఁజాకల్లార
వేఁజొక్కచో వాయువేగులార
పానకవాహినీమానభంజనులార
బొబ్బట్లదొంతుల కుబ్బులార
గీ. తక్రసాగర వాతాపిదమనులార
జజ్జపాటీన వ్రేలుడుబొజ్జలార
దినదినము తద్దినముకోరుధీరులార
పాఱుతేరయ్య! సాపాటుబాపలార.

నీరుమజ్జిగ.

క. గొప్పైన నిమ్మపండ్లను
గప్పురమును సొంటిపొడియు గతివేఁపాకుల్
ఉప్పును నేలకు లింగువు
నొప్పగ నీచల్లరుచికి నొసగూర్పఁ దగుల్.

చలి.

సీ. అగరుకురంగ నాభాత్యుష్ణతరసుగం
ధాంగరాగము లెన్నియలఁదుకొనిన
నికటస్ఫుటాంగార శకటప్రకటకేళి
గర్భగేహము లెన్ని కలిగియున్న
కార్పాసతూలికా ఘటితకూర్పాసక
స్తోమంబులవి యెన్ని తొడిగికొనిన
అతులితోదయ రాగహారిద్రవమాంజిష్ఠ
కలితాంశుకము లెన్ని కప్పుకొనిన
గీ. మాను నేచలి నవవయోమత్తమత్త
కాశినీనవ్యకస్తూరి కాను లేప
ఘుమఘుమామోద గురుకుచకుంభగాఢ
తరపరీరంభ సంభారసరణిఁగాక.

వేసంగి.

ఉ. ఎండఁ గొలంకులెల్లను మహీధరపంక్తులు వహ్నికీలచే
మండె ధరాతలం బినుపమంగలముం బలెఁ గాఁగియుండె నా
యెండల నేమిచెప్పఁ బరమేశ్వరి యావరణాంబురాశి లే
కుండిన నాఁడె పొక్కిపడకుండునె పద్మభవాండభాండముల్

ఉ. ఆతపవహ్నిచేఁ బథికు లార్చుచు దారిని గ్రుక్కిదాహసం
జాతత నెండమావులకుఁ జయ్యన నేఁగుచుఁ దత్తపాదసం
భూతములైన గుల్లలను బొక్కుచు దిక్కులు చూచుచున్ వెసన్
ధాతను దూఱుచున్ మఱియుఁ దల్లడమందుచు సుందురెయ్యెడన్.

అనావృష్టి దోషము.

సీ. తలనున్న జల మింత తొలఁకిపోయిన యంతఁ
జిన్నిపైదలి మై కృశించు ననిరొ
జడనున్న నెలయింత జారిపోయినయంత
సిగచక్కఁదనము క్రొంచెమగు ననిరొ
పాదినున్న రసమింత పొంగిపోయినయంత
క్రొత్తమామబలంబు క్రుంగు ననిరొ
గళమున్న మంచింత కరగిపోయినయంత
పట్టంపుఁజెలి తండ్రి బడలు ననిరొ
గీ. ధర ననావృష్టిబాధ పొల్పతిచెదేని
నీరధపు సొంపు ఖమ్మగు, దీమజుంది
వజ్రిచేఁ బడు, నీవిల్లు వహ్ని గలయు
నీసశాపతిత్వమును జెడు నీలకంఠ.

నల్లి.

క. శివుఁ డద్రిని శయనించుట
రవిచంద్రులు మిటుకుమంట రాజీవాక్షుం

సీ. ధరణీజనులకెల్ల:-గురిగింజమాధవుం
డిది సత్యమని కరం బెఱయఁ జూపె
ఈసత్యదళవృక్ష మిటు గలదంచును
శేషాచలేశుండు శిరిని జూపె
ఈసత్యదళవృక్ష మింతయొత్తంచును
ఘనజగన్నాథుండు కటిని జూపె
ఈసత్యదళ మని యింతకెఁ జెల్పఁచు
వినతబిడ్డఁడు కరం బెనయఁ జూపె
గీ. దేవతావళి వర్ణించి తెలుపునట్టి
యిట్టిమహిమంబు గలదిని నెవ్వరేని
యెఱుక లేక నిందించెద రేమొ యనుచుఁ
జెలఁగి వీరాంజనేయుండు చేయిరొత్తె.

రంగులపద్యాలు.

సీ. పార్వతీపతి తెల్పు పాలసంద్రము తెల్పు
కామధేనువు తెల్పు కంచు తెల్పు
నారదముని తెల్పు శారదాభ్రము తెల్పు
శారదాంబిక తెల్పు శంకు తెల్పు
ఐరావతంబు తెల్పమృతపూరము తెలు
పాదిశేషుఁడు తెల్పు హంస తెల్పు
కల్పవృక్షము తెల్పు కైలాసగిరి తెల్పు
సురపుష్పములు తెల్పు మంచు తెల్పు.
గీ. తెలుపుచెప్పనేల వెలఁదికి మేలైన
గుణముగల్గనేని కోటిసేయు.

సీ. ఇంద్రనీలము నలు పింద్రానుజుఁడు నల్పు
యమునానదియు నల్పు యమసుతుఁడు నల్పు
సామజంబులు నల్పు రామచంద్రుఁడును నల్పు
రతివల్లభుఁడు నల్పు రాత్రి నల్పు
ఆకాశ మద్దినల్పు హరునికంఠము నల్పు
తుమ్మెదల్ నల్పు కస్తూరి నల్పు
నీరజాక్షులకొప్పు నెఱిపెండ్రుకలు నల్పు
బలరామదేవునివలువ నల్పు
గీ. నలుపు చెప్ప నేల నాతికి మేలైన
గుణము గల్గెనేని కోటిసేయు.
సీ. అరుణోదయం బెఱ్ఱ వరుణాచలం బెఱ్ఱ
యర్కమండల మెఱ్ఱ యగ్ని యెఱుపు
బ్రహ్మదేవుం డెఱ్ఱ బంధూకసుమ మెఱ్ఱ
పద్మరాగం బెఱ్ఱ పద్మ మెఱుపు
మంకెనపూ వెఱ్ఱ మణిదొంతరం బెఱ్ఱ
నింద్రగోపం బెఱ్ఱ సింధూర మెఱుపు
పవడంపుఁదీగె యెఱ్ఱ జవరాలిమో వెఱ్ఱ
కుంకుమం బదియెఱ్ఱ కుంకుమ మెఱ్ఱ
గీ. ఎఱుపుచెప్పనేల యింతికి మేలైన
గుణము గల్గెనేని కోటిసేయు.
సీ. శ్రీధరుణీవిభుపీతాంబరము పచ్చ
కమలమిత్త్రునితురంగంబు పచ్చ
ద్రోణాచార్యునిదేహకాంతులు పచ్చ
పరిపక్వజంబీరఫలము పచ్చ
పదియాఱువన్నెలబంగారు మది పచ్చ

... ...

తంగేడుపువుపచ్చ తమ్మియకరు పచ్చ
చాలఁ బూసినయట్టిరేల పచ్చ
గీ. పచ్చచెప్పనేల పడఁతికి మేలైన
గుణము గల్గెనేని కోటిసేయు.

[పైపద్యములందు గీతి కర్థమేమో, కవపటి రెండు పాదములెట్టివో, తెలియరాదు. వీనిఁగూర్చి యాభావకమేదో కలదట]

గాలివాన.

సీ. శ్రీరామ నీపాదసేవామృతంబుగా
సీసమాలిక యొండు చెప్పినాఁడ
జగతిలో నుత్పాతజం ఝూసమీరంబు
విసరినవిధ మెల్ల విన్నవింతు
రుద్రసంబంధియౌ రౌద్రిసంవత్సర
కార్తికశుద్ధపేకాదశితిథి
పేహార స్వాతిమూఁడో పాదమందున
వాయవ్యమున గాలివాన విసరె
చిటపొటచినుకులు చెలఁగి యడన మారెు
ఘనమేఘములు మింటఁగప్పి నిలిచె
ప్రళయసముద్భూతభయదజంఝూనిల
మవని గంపింపంగ నడరసాఁగె
మేడలు గోపురాల్ మిద్దెలు కోటలు
నేలపైఁ గూలెను నీళ్లఁ గలసె
పశువులు మృగములు పక్షిజాలంబులు
నెల్లభూములయందుఁ గొల్ల లయ్యె
అష్టదిగ్గజములు నట్టిట్టు తిరిగెను
గడుశేషునకు శిరఃకంప మొదవె

రవిసోమమండలరథములు గతిదప్పె
నక్షత్రములు పూర్వపక్షమయ్యె
ఆవులు దూడలు నంభారవములతోఁ
జెట్లను గట్లను జేరఁబడియె
అన్నలు తమ్ములు సతివలు పురుషులు
కొడుకులు కోడండ్రు గురుజనంబు
తల్లులు బిడ్డలు తగఁ గౌగిలించుక
చలిచేత నలసట చాలఁ బడిరి
బందరు బాపట్ల పరగ నిజాంపట్న
గ్రామముల్ జలధిలోఁ గలసిపోయె
పాలేరు మాచేరు ప్రబలించి కొన్నూళ్లు
వరదను గడువడి వార్ధిఁ జేరె
అద్దంకివినుకొండ యాప్రాంతములయూళ్లు
గుండ్లకమ్మను బడి కూలిపోయె
కంబమూ లాదోని గండిగోటయు గుత్తి
కడప సిద్ధోటముల్ కలవరించె
పల్లమలంతయు హల్లకల్లోలమై
కూఁకటివ్రేళ్లతోఁ గూలె సరసు
పెరిగొండవృక్షాలు వెల్లిపా లయ్యెను
పొడిలెకొండను గుండ్లు పొర్లిపడియె
చిమకుర్తికొండయు ఛిన్నభిన్నంబయ్యెఁ
గొండపి దెంతయు బెండుపడియె
సిరిగిరిమల్లయ్య చెక్కుటఁ జెయిచేర్చె
భ్రమరాంబ చింతచేఁ బవ్వళించె
వేంకటాచలపతి విపరీత మనిపల్కె
నలమేలుమంగమ్మ యడలసాగె

ప్రథకెక్కు పేదల్లు పరితాపపడఁ జూచి
యమూళ్లదేవ ళ్లెల్ల వెళ్లఁ బడిరి
ఎసగొని విషవాయు వీశాన్యమునఁ బుట్టెఁ
పైరులు పంటలు పాడుపడియె
పాఁతళ్లధాన్యముల్ నూతులవిధమాయెఁ
గలవర్తకులకోర్కి ఘనతగాంచె
కఱవుదీఱినవెన్కఁ గడువేడ్క భూమికి
నెలమూఁడు వానలు నిండికురిసె
పెండుగా దండిగాఁ బండెను బంటలు
వరహాకుఁ బుట్టెఁడు వసున నమ్మె
అంతట భూజను లానందమందిరి
సర్వత్ర సౌఖ్యముల్ సంఘటిల్లె
గీ. ఆహాహా నీమాయ యేమనియభినుతింతు
బాసఁగ నీపాదమునఁ బుట్టి పుడమి ముంచె
మేలుగా నాల మాంచెఁ బాతాళగంగ
నెమలిగుండము శ్రీరంగ.నిర్మలాంగ!

ఖేచరములు.

సీ. కలహంస కోయిల కనకాక్షి కాకియు
కొంజా కొక్కెర కొంగ కారుకోడి
కాకి బెళ్వాయి మఱి కనుపెంటి కంకణం
కణిశిరి నల్లేరు కత్తిపిట్ట
కణుదురు కలకలం కావేరుగాడును
కనకపక్షి కరంజికలుక జీఱ
గరుడండుగిజిగాడుఁ గరుడజీనుగగువ్వ
గుడ్లల్లుగాడునుగోయనంక
గడ్డిగాడును గద్ద గండభేరుండంబు
గొఱవంక కనుమింట గూడపులుగు

గద్దెంగి గొగ్గడి గగ్గు గజ్జలపిట్ట
గొల్లకోవెలగువ్వగుబ్బపిట్ట
గరిడి గబిలిగాడు గజ్జిబోదయు ఖండ
చక్రవాకిచిలుక చాకిమోద
చిటిబెళ్వచెందొవ చింతచకోరంబు
చిత్తువచికబిండు చిందపగ్గు
సరసచిరాయుప్ప జసుడుకాకియుచిల్వ
చింత నిప్పరికాడు చెఱకుపిట్ట
లట్టెచంద చిటీల లకుముకిచి......
చడలుకోడియుచార్ల చంగగాడి
చీఁకపసు చిటిగద్ద చిత్రాంగిమటియును
చల్లపిడతనూర్ల సాలెగాడు
జగుజటాయువు జగ్గుజనపిట్ట లావుక
జెలగొటి జలకట్టె జిబ్బటాయి
జాలెడేగనుపెట్ట జావడంబనుపక్కి
జక్కెయుజాటుపిట్ట జిఱ్ఱిగడ్డ
డబ్బుడాసరిగాడు డాగుడాగులపిట్ట
తంగెడుబండారు తళుకుతిరువు
తెల్లయేకులనారి తెల్లచిల్క తురంగి
తుపతపిక్కిలితూరి తూనెగాడు
దోగడి దోరువ దొంతరంబుతురాయి

... ...

నీరుకోడియునేల నెమలియు నమలియు
పుచ్చికాడు మరాళిమబ్బుజీడ
మడిదొల్చె మడియాళి మబ్బుకాడి ముసుంగు
నెరకాలిపిట్టయు నెన్నడాయి

రొంగుబోఁడి యుల్లాయి యిలకత్తి యుట్టిరెు
ఆసకప్పరకాఁడు ఆకుముక్కు
ఆఁడేలుతావలి హస్తిపిట్టయు మేటి
రమ్యమై విలసిల్లు లగుడులిక్కు
వానకోవెలయును వారణముల్లంగి
పూసుగిత్తరిగాఁడు వోయగోరికె
వనభోజనముపక్కి వగ్గోలు వదనిక
వసపిట్ట వసపుల్కు వన్నెలాఁడ
వంగపండును వక్కువంజీపిపయు వారి
సంకు బెన్నంగిరయు స్వాతికొంగ
సమ్మాళి రణగద్ద సరసరామయు చెల్వ
పరగిగోఁడియు మతిబహుళలీల

గీ. సకలగిరిదుర్గములయందుఁ బ్రకటముగను
పక్షిజాతంబు లీరీతి బహువిధముల
నుండు నేవేళఁ దందోపతండములుగ

భూచరములు.

సీ. శరభంబు నేనుఁగు శాఖామృగంబును
మనుబోతు దుప్పియు మాగుబిల్లి
కారోప్పతు నెనుమును కణితిమృగంబును
సరసచతుర్దంతి చమరిమృగము
ఖడ్గమృగంబును కస్తూరిమృగమును
గురుపోతు గొఱియయుఁ గొండగొఱియ
జల్లిపోతు ముసలి జవ్వాజిపిల్లియు
పునుఁగుఁబిల్లి రొలుక పొసఁగలేడి
జింక కొర్ణయు తోఁచు చిరతలపందియు
గండకంబును నిట్టికత్తిగోఁడక

గుజ్జుపు తోఁడేలు కుందేలు గురుబోతు
కొంక నక్కయు మెడగోవు పుడుము
పెబ్బులి యుడుతయు బెట్టుడ్త నక్కయు
కంచిమేఁక గొఱియ కాఱుటెనుము
జీనుపంది బెసిడి సివ్వంగి కోఁతియు
నలరభద్రమృగంబునాఁకునంబు
దెగిలిపోతమ్మిడి వేసడంబు మఱియు
పంది పరంగియు పందికొక్కు
జగ్గుబిల్లిముసువు చన్నంగినక్కయు
రుద్రాక్షమృగమును లొట్టి పిట్ట
మున్చంగితాఁబేలు ముంగి కుక్క పరడు
గరిమెడికొక్కును గార్దభంబు
తొండయునలికిరి చుండెల్కదుప్పిన
మండయుగరిడియు మఱియుబల్లి
గీ. ఆదిగాఁగల భూచరాలతి శయిల్లు

జలచరములు.

సీ. తిమిఁయు వాలుగలంబ తిరికియునెత్తాము
పొనఁగఁజారగుడెయు బొమ్మడాయి
పారుపచందాము మలుగుమీనును చాఱ
మున్చంగి కాంభోజమొల్లమీను
కనుగు చిత్రపుమీను కారు మీనును గచ్చ
తేలుమీనును మొయ్య తేకుగండె
పూరకండె గొరక మట్టగుడిసెబెళ్క
పారాయి పాపర పండుమీను
వాఁకెరు బొజ్జయు పల్లెక తట్టయు
పుల్లాముబేడిసపులసచేప

కోలువాసము గొరయ్య కొఱ్ఱమీనును దొమ్మ
నారజల్లయు మోరసట్టు వక్కి
ములుమొమ్మ డాయియు ముసుకును దూపెను
పందిబోరయు పళ్కుపారమీను
పెద్దజల్లెయుఁబొక్క పెనుచేపమంగళం
కన్నెమీన్కుదురును కాకి గండె
కొనచారకోపెయు కూనరొయ్య మెడుపు
యొగుమీను మఱి పచ్చ యెఱుపుచేప
రాతికోకయు చోఅరాణంగి మిణుగురు
యిల్లాయిపూమేను నిసుక దొందు
ముక్కుచేపయుకోలు కక్కుపల్కె సెఱుసు
ఆకుజల్లనరుజానణుజామీను
కుచ్చుపిత్తలికాసు కుంటముక్కును తిక్క
చేపలాదిగఁగల్గు జలచరములు.

శ్రీచెన్నరాయాధిపా.

శా. ఏకాంతంబున నీవు నేను మదిలో నింపైనమార్గంబునన్
జోకన్ గూడినముద్దులెల్లఁ బలఁకన్ జోద్యంబు లైయుండురా
నీకు న్నన్నెడఁబాయ న్యాయమటరా! నీ కింత కంటేలరా
చేకోరా చల మేల? మారకపురీశ్రీచెన్నరాయాధిపా!

శా. పోరా దగ్గఱ రాకురా నగకురా పూబంతి నే నొల్లరా
కోరా దుండమేలరా విడువరా కొం గేలపట్టేవురా
యేరా న్యాయము కాదురా తొలఁగరా యిల్లాంగ్రడ నీరితిగాఁ
జేరన్ జెల్లదు నీకు మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. నీవు న్నేనును దూఁగుటుయ్యాలలపై నిద్రింపఁగా నెవ్వతో
నీవంచు న్నను లేపి ముద్దుఁగొనెరా నీపేరనే పిల్చెరా
ఆవేళ న్వ్వ డదేలవచ్చెఁ జెప్పరా ఆయింతి పేరేమిరా
శ్రీవైకుంఠనివాస! మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. పలుకుంజిల్కలపట్టెమంచములపై బాగైనపూఁబాన్పుపై
జెలువొందంగ బసిండి నాత్తొడలపై శ్రీపాదము లొత్తఁగాఁ
గలిగేనా యిఁక నొక్కనాఁటికయినన్ గంజాక్షు! సంభోగముల్
జలుగు న్వెన్నెలబైట మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. పనుకం బగ్గల మాయెరా నలుసురా తాపంబు నెట్లోర్తురా
నిముసంబైనను నిన్నుఁ బాసి యిచటన్ నేనెట్లు వేగింతురా
మమతన్ బిల్చినఁ బల్కవేమిటికిరా మన్నించరా కౌఁగిటన్
చెమటల్ జాఱఁగఁ గృష్ణ మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. ఎంతైనన్ నలుపింపు నేఁచఁదగునా? యేరా నినున్ బాయరా
కొంతైనన్ దయయుంచి యేలఁగదరా కోపంబుఁ జాలింపరా
కంతుం డమ్ముల నేసెరా నిలువరా కాకేల చేసెవురా
చింతం బెట్టక రార మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. ఏనారీమణిఝుంటనుండితివిరా యింటాక రావేమిరా
నానేరం బొకటైనఁ గావు మనుచున్ నా కేల మ్రొక్కెవురా
కానీ యిందుల కేమి శాసకొనరా గర్వింపఁగా నేలరా
శ్రీనారాయణ కృష్ణ మారకపురీ శ్రీచెన్నరాయాధిపా!

శా. ఏరా నామన వాలకింపఁగదరా యేమంటి రమ్మంటిరా
రారా కస్తురివీడె మందుకొనరా రంజిల్లఁగా జేయరా
కోరా బంగరుబంతు లందుకొనరా కోపంబుఁ జాలింపరా
శ్రీరామా యిఁక నన్ను నేలుకొనరా శ్రీచెన్నరాయాధిపా!

శా. ప్రాపుం దా పని నమ్మియుంటిఁగదరా పంతంబుఁ జాలింపరా
యేప్రొద్దుం దలపోఁత లాయెఁ గదరా యీమారుతాపాలచే
రాపుల్ రట్టుకు లోనునైతిఁ గదరా రాకున్న నెట్లోర్తురా
శ్రీపాదంబులసేవఁ జేతుఁగదరా శ్రీచెన్నరాయాధిపా!

శా. నీకన్నన్ మఱిజాణ లేదుగదరా నీయాన నన్ బ్రోవరా
యేకాంతంబున బుజ్జగింతుఁ గదరా యీవేళ నన్నేలరా
నాకు న్నీకును నొక్కటియాడు గదరా నాముచ్చటల్ దీర్చరా
శ్రీకాంతాప్రియ నన్ను నేలుకొనరా శ్రీచెన్నరాయాధిపా!

శా. చెంతన్ జేర వదేమిరా తగదురా చేపట్టి నన్నేలరా
యెంతైనన్ నినుఁ బాయలేనుగదరా యిందేమిచోద్యంబురా
కంతుం డేయఁ దొడంగెరా కటకటా కాకేల చేసేవురా
చింతల్ మానిపి నన్ను నేలుకొనరా శ్రీచెన్నరాయాధిపా!

భ్రమరాంబామల్లీశ్వరసంవాదము.

శివాలయములలో నీపద్యముల నుత్సవవిగ్రహములకుఁ బవ్వళింపు సేవవేళ ద్వారములలోన నొకరు వెలినొకరు నుండి చెఱిసగముగా నీపద్యములఁ బాడుదురు.

శా. శ్రీమద్భూమిధరాధిరాజతనయా శృంగారగాత్రోజ్జ్వలా
నామీఁదన్ దయలేక నీవును వృథా నన్నేల పీడింపవే:—
ప్రేమన్ వేఁటనెపంబునం జని పరస్త్రీఁ గూడినా విశ్వదున్
క్షమించన్ ననుఁ గూడనేల పదరా శ్రీశైలమల్లీశ్వరా!

శా. భామారత్నమ! యెన్నఁడో మఱుఁగుగాఁ బాటించి పెన్పొంగఁబో
నేమైనన్ గుఱు తిందుకుం గలదటే యీసందియం బేలనే!—
యామోదంబున నీవు వచ్చినవిధం బాతీరు గన్పించెరా
క్షమించన్ గురు తేటికిం జెవరెరా శ్రీశైలమల్లీశ్వరా

మ. మృగసందోహముచేఁబడిన్ బొదల దూరేపోవఁగాఁ గొమ్మలన్
దగులంగాఁ గురు లన్నియుం జెదరెనే తథ్యంబుగాఁ జూడవే:—
మిగులం బొంకితి వింగుకేము జక్కురతన్ నీమోవిపై నేటికిన్
జిగిమించం బలు బంతి గెంపు లెక్కడివిరా శ్రీశైలమల్లీశ్వరా.

మ. చిలుకం దెచ్చిన ముద్దు సేయుతఱిఁ జూచెం బింబభావంబునన్
జెలియా గ్రక్కున నాదు మోవిఁ గఱచెన్ సిద్ధంబుగాఁ జూడవే:—
బళిరా! నేర్పునఁ బొంకి చెప్పితివిగా బాగాయె నీకోకలన్
జిలిమించన్ బస పేటి కంటెఁ జెపురా శ్రీశైలమల్లీశ్వరా!

మ. వరపద్మాకరమధ్యమస్థలమునన్ వర్తింపఁ బద్మంబులం
దొరయన్ గోఁకలనంటెఁ బుప్పొడులివే యొచ్చెంబు చేసేవటే:-
సరసత్వంబున బొంకి చెపితివి నీస్వాభావమే చెక్కులన్
స్థిరపీటీరస మేటి కంటెఁ జెప్పరా శ్రీశైలమల్లీశ్వరా.

శా. సింగం బున్నగుహాంతముల్ వెనుకవోఁ జేసుర్లపై డిగ్గుచుం
డంగం జెక్కుల నీగురంచే సోఁకున్ నాశిరోరత్నమా!—
అంగీకారము చేసికొంటి మనసీయంగంబుపైఁ గ్రొన్నెలల్
సింగారించిన భామ పేరు చెప్పరా శ్రీశైలమల్లీశ్వరా!

మ. తరుణీరత్నమ! వేగ వీడ్వడి మహాదర్పంబునం బోవఁగాఁ
దిరుగం బట్టఁగ వేఁగ గోరులు పయిన్ దీవ్రంబుగా నాఁటెనే :—
సరవి న్నన్నిటి కన్ని బొంకితివిగా సర్వజ్ఞ నీకన్నులన్
సిరిమించ న్నిటు పేటికంటెఁ జెప్పరా శ్రీశైలమల్లీశ్వరా!

శా. వేమాఱున్ నను నేరముల్ పలుకఁగా వ్రీడాంతరంగుండనై
నీమీఁదన్ గఠినోగ్రదృష్టి నిలుపన్ నేత్రంబు లిట్లాయెనే
నీమాటే యొకటైన సత్యమటరా నే విశ్వసించం జుమీ
శ్రీమత్కాంచనశైలకార్ముకధరా! శ్రీశైలమల్లీశ్వరా!

శా. ఏమిం జెప్పిన నమ్మఁజాలవుపె యేఁ బ్రొద్దున న్నేఁచకే
పామున్ దెచ్చెదఁ బట్టెదన్ వినవె నీపంతంబు లీడేరఁగాఁ
జామే సొమ్ముగఁ జేసినాఁడ గదరా పట్టెద నీకెంతరా
శ్రీసమ్యూభధరరాజకార్ముకధరా శ్రీశైలమల్లీశ్వరా.

మ. అది గాకున్నను బాసచేసెదను నీ వల్లైన నమ్మన్గదే
తుది నాజిహ్వను మద్ధ దాల్చెద నిదె తుష్ఫంబుగాఁ జూడకే;-
అని నీకెంత యొనాఁటికాఁ గరళం బన్నంబుగాఁ జేయఁగా
త్రిదశేంద్రాచ్యుత పూజితాంఘ్రికమలా శ్రీశైలమల్లీశ్వరా!

మ. చెలియా! యేమనివిన్నవించిన మదిన్ జేపట్టి విన్పైన నా
వలపన్నేరము లెన్నియుం గలిగినన్ వామాక్షి కానంగదే
పలుమా రిట్లు హుశామాటల్ పలుకఁగాఁ బాండిత్యమాపోరనీ
చెలువం బిక్కడఁ జూపవచ్చితటరా! శ్రీశైలమల్లీశ్వరా.

శా. ఓమే! పూర్ణశశాంకబింబవదనా యేమే జగన్మోహినీ
నీమీఁదాన మనెక్కడన్ వినువినా నేనెక్కడన్ జక్కనా
నామీఁదం గరుణించి యేలఁగదవే నన్నుం గటాక్షింపవే
ప్రేమించన్ భ్రమరాంబికా గుణమణీ త్రైలోక్యమాతామణీ!

శృంగారము.

ఉ. పిడెము తెత్తునో పసిఁడిపీఁటయమీఁటుచుఁ బ్రొద్దుపుత్తునో
కూడినకుంకుమంబు చనుగుబ్బలకొత్తుగఁ గౌఁగిలింతునో
నేఁడుకఁ జంద్రకాంత మయ వేదికమీఁదికిఁ బంపవత్తునో
యీఁడిగ మేమిరా యనుచు నూఁటటు పుత్తుగదే కళావతి!

శా. ఆమన్వంభ్రుట నంటిపోన్న గుమిలో నామూలపూఁదోఁటలో
నామాణిక్య పురప్ప మందిరములో నాతూఁగుటుయ్యాలపై
పెంపై నిద్దఱమొక్కనాఁడు సుఖ సామ్రాజ్యంబు పాలించుటల్
స్వామే సాక్షిగ నెన్నఁడుం దలఁతు వాలాయంబు బింబాధరా!

ఉ. నాఁడొకనాఁడు నిన్ను నెలనాఁగరొ చూచిననాఁటనుండియున్
వేడుకపుట్టి మన్మథుఁడు వేదసేయఁగ నోర్వలేక నీ
వాడకు వచ్చిచూడఁదలవాకిటరాకపోతి గొంగిచూచినన్
వాఁడినచేని మీఁదికినివానలు వచ్చునటే కళావతీ!

చ. సరసిజనేత్ర! యోవిమలచంద్రనిభానన! రాజహంసి! యో
మరునిశరంబ! పుష్పలత! మానిని! రత్నము! కీరవాణి! యో
విరహముచేతఁ జిక్కి కడువేదనఁ బొందితిఁ గౌఁగిలింపవే
శరణుశరణ్యమే మెఱుఁగుఁ జక్కనిచక్కనిముద్దులీఁగడే.

శ్రీనాథుఁడు పస్మసాలెమిటారిపైఁ జెప్పినపద్యము.

సీ. పరుగెత్తుచోఁ జూచుఁగుడిరెడమల యందు
సంచరించెడివిట సముదయములఁ
బోగులు గట్టుచో బొరుగిండ్లచిన్నప్రా
యపుటింతులకు నుపాయములు గఱపఁ
గంటెలుచుట్టుచోఁ గన్నొమునై గతో
సొగసుకాండ్రను జెంకిచోక్కఁజూపు
అచ్చుచేయదుకుచో హాస్యరసంబుఁ
జెలికత్తెలను మాఱుపలుకరించు

గీ. నానటీవలి సతులతో హాస్యమాడు
మోపుబిగియించుచోఁ బతిమోసపుచ్చుఁ
గుంచెపిడి పట్టియాడ్పుచుఁ గొమరు మగలఁ
బస్మసాలెది వగఁదేఁటె బలుమిటారి!

జంగమురాలిమీఁదఁ జెప్పినది.

క. చెవినివి నీలపురాలా
యువిదరో నిను రతులఁదనుప నొకనితరాలా
యివి రుద్రాక్షసరాలా
జవరాల మహాత్మురాల జంగమురాలా!

మఱికొన్ని.

సీ. శృంగారజలధిరా బంగారుబొమ్మరా
సంగీతలోలరా సరసిజాక్షి
అరవిందపాణిరా యలికులవేణిరా
కోకిలవాణిరా కోమలాంగి
కలియుగరంభరా కరిరాజగమనరా
నటనప్రవీణరా కుటిలకేశి
కలికిరాచిలుకరా కమ్మపూమొలకరా
యిందుబింబాస్యరా సుందరదన

గీ. విసువుకంచెలచెలిగూడఁ బ్రేమతోడ
భోగసామ్రాజ్యమునఁ దేల వరాదేల
చారుతరమూర్తి! దేవతాచక్రవర్తి
రమ్యగుణధామ! కావేటిరంగధామ;

సీ. వీణె చక్కఁగఁబట్టి వింతగా రాగంబు
వాయింప నేర్చిన వనితగాదు
సంగీతసాహిత్య సరసవిద్యలచేత
మెప్పింప నేర్చిన మెలుతకాదు
ఆటపాటలచేత నభినయంబులచేతఁ
గరఁగింప నేర్చిన కాంతగాదు
పసిచక్కఁగాఁజిక్కి కసుగందకుండంగ
రహిఁగొల్ప నేర్చిన రమణిగాదు

గీ. ఏమిపగ మెచ్చితో చాలు నింకనీవు
తలఁగిరావయ్య యీజాణతేనమువాని
రత్నములమూట సిరికోట రాజువేట
బాలగోపాల! రాధికాప్రాణలోల!

క. సతి కైద్ధుముల్లు గల వట
పతి విష్వాను రెండుముల్లు బలవంతమునన్
హితమున నొకముడి వీడును
తతిఁ దక్కినరెండుముల్లు తామే వీడున్.

గీ. త్రిమ్మరీఁ డొక్కబంగారునిమ్మపండు
కేలఁ గీలించి మెల్లనె గిల్లిచూప
మేడపైనున్నచిత్తరు గోడమీఁద
ప్రొద్దుపై వారిజాతాక్షి బొట్టుపొడిచె.

చిత్రపశ్నోత్తర పద్యములు.

క. ఎద్దీశున కశ్వంబగు
గ్రద్దన నేదడవిఁ దిరుగు ఖరకంటకిరైు
హద్దుగ నేవాఁడుఘనుఁడు
పద్దుగ నుత్తరము లిందె పడయంగా నౌ.

గీ. ఘూతనికరమేదురమును జూచి మెచ్చు
రహిఁ గలువయలరేచని రాకఁ గోరు
బూవు లేమావిగున్నకుఁ బోడమపండు
నరయ నుత్తరములు నిందె యమరియుండు.

గీ. చాన మేదానియందగుఁ దలఁచిచూడ
జారుఁ డేకాంతకాంతాప్తిఁ గోరుచుండు
గాంత యేరాఁద్రతోఁ గడుఁ గయ్యమాడు
నరయ నుత్తరములు నిందె యమరియుండు.

గీ. పుడమిఁ బగ తేనిఁ జెలఁడాడి పొలుపుగాంత్రం
కనఁగ నేమియుండును బలడికంటికొనను
జనము లేమికోరంగను జాలకుండు
నరయ నుత్తరములు నిందె యమరియుండు.

కలగిలుపుపద్యాలు.

నైజాముదాష్ట్రమున నొకయగ్రహారికుఁడు తమయగ్రహారపుస్థితిగతుల ను దురకసంస్కృతాంధ్రములతో శ్లోకముచెప్పి ప్రభువునకు నివేదించినాఁడట!

శ్లో. ఫలంలేదు మజ్కూర్ కలంబందు హాల్ సాల్
ఆజం మోదుగాకుల్ క్వచిత్ టేకుమాకుల్
అవుర్ కోయకొంపల్ మరీ మాలకొంపల్
హమేం ముళ్లకంపల్ హమారే గ్రహారే!

శ్లో. తుమారాజవానుల్ హమారేగ్రహారే
కదాపీహదంగా సజాసేయకుండన్ |
హుకుం దీయతాం నో హకాంచాపి దద్యా
త్తదా తే ముదేస్తా త్సదా జంగలీశ!

ఇట్టి దిట్టఁడే వేఱొకఁడు:—

శ్లో. తిండి కైతె పదిమంది వసంతి
తండులాలు గృహమందు నసంతి
కుండబొచ్చెలు పరం విలసంతి
ఠండనాకొడుకు లెల్ల హసంతి.

రామాయణచాటువులు

సీ. శ్రీమత్సకల గుణశ్రేయోర్థసంపన్ను
లయిన శ్రీరాజ్యాభ్యుదయసమృద్ధి
మన్మహామేరుసమానధీరు లయిన
దశరథేశ్వరులకుఁ దాల్మితోడ
జనకమహారాజు సాష్టాంగములు చేసి
వేడ్కఁ జేయంగలవిన్నపములు—:
ఇక్కడ శుభమువిూరొక్క సంతోషంబు
వ్రాయించిపంపించవలయు సుండి

తరువాత:— శ్రీరామధాత్రీశునకుఁ జైత్ర
శుద్ధపంచమినాఁడు సౌంపుమీఱ
మాపటిలగ్నాన మాపట్టిసౌభాగ్య
వతి సీత నిచ్చి వివాహమహము
ఇక్కడ మిథిలలోనే చేయఁబెద్దలు
నిశ్చయించిరి గాన నిందు వేడ్క

గీ. సహకుటుంబము పరివారసహితముగను
విభవమున వచ్చి మీర లీ శుభముహూర్త
మెలమిఁ జేయించి ప్రమదంబుకొలుపవలయు
వెలయఁగా నివె పదివేలవిన్నపములు.

సీ. ఎవరయా మీరు చక్కని [?] రాజు బిడ్డలు
సర్కావంశ్యుల మయోధ్యాపురంబు
మీపేరు లెవరయా? ఓపుణ్యనిధులార
రాఘవుం డతఁడు నే లక్ష్మణుండ
దండంబుదండంబు దశరథసుతులార
వర్ధిల్లు వర్ధిల్లు వానరేంద్ర
ఎందు వేంచేస్తిరో యినకులోత్తములార
యిచ్చోటఁ గార్యంబు నెఱుఁగవస్తి

గీ. వాయుపుత్త్రుండ హనుమను వచ్చినాను
భానుపుత్త్రుండు సుగ్రీవు బంటనేను
చెలిమిమీకును మాకును జేయఁగాను
అతఁడు మీరున్నచోటికి నంపగాను.

భారతకథ

సీ. గర్వితద్విట్క్రౌంచ గాంగేయుగాంగే...
ఘనవైరిభేకదృక్కృష్ణుఁ గర్ణు

నిష్ఠురశాత్రవానీకనిష్కృపుఁ గృపుఁ
త్రుటితారి తనుకృతద్రోణు ద్రోణు
భయదరహితారాతి భయదత్తు భగదత్తుఁ
జండపరామిషు శకుని శకుని
లక్షజితేంద్రజిల్లక్షణు లక్షణు
సకుటిలరిపుమనశ్శల్యు శల్యు
గీ. అహితధూమకేతు నహికేతు నాత్మీయ
విశిఖవృష్టిచేత బెగడుపఱిచి
పసులఁ గ్రమ్మఱించెఁ బ్రతిభసహస్రబా
హార్జునుండు నైన యర్జునుండు.
సీ. ఖండితవైరి శిఖండి ఖండించెను
రిపుజీవజీవనగ్రీష్ము భీష్ము
పాంచాలతనయుండు మించిమర్దించెను
శత్రుపురాసురస్థాణు ద్రోణు
చండమదోద్వృత్తిఁ జెండాడె గాండీవి
పరరాజసర్పసుపర్ణుఁ గర్ణు
విమతాగహతిహేతి యమసూతి శిక్షించె
సమదరాజన్యదృక్శల్యు శల్యు
గీ. పొడిచి గెల్చిరి మాద్రేయు లడరికదిసి
సమదగర్విత శత్రునాశకుని శకుని
భీమబలుఁ డైన భీముఁడు పీఁచమడఁచె
రాజ్యబలగర్వితుల ధృతరాష్ట్రసుతుల.
శా. ఎట్టాశేషుఁడు పోసరించె సభ నిన్నెగ్గాడఁగా రత్న మి
దట్టా వాసుకితక్షకాహి ధృతరాష్ట్రిమాత్యకర్కోటకుల్

చుట్రూ నిర్భరు గాక నిన్ను సమరక్షోణిన్ విజృంభించి యా
గర్ట్రాచూలివిభుండె దిర్చిన సహంకారంబు వారించెదన్.

భాగవత చాటువులు.

సీ. భావింపదేవకీదేవిమాయత్తమ్మ
మామామవసుదేవ మాన్యుఁడమ్మ!
బలభద్రమూర్తి మాబావ గావలెనమ్మ
కొమ్మరేవతి తోడికోడలమ్మ
సకియరుక్మిణి మాకు సవతియేర్పడెనమ్మ
తగఁబంచశరుఁడె మాతనయుఁడమ్మ
మగువరో సాత్యకి మఱఁది గావలెనమ్మ
యలసుభద్రయు మాకు నాఁడుబిడ్డ
గీ. ఇంత యున్నాటు సున్నందుకేమి ఫలము?
కలిమిబలఁగము సకలభోగ్యములు గలవు;
ఎన్నియున్నను నింతుల కెందుకమ్మ?
ప్రాణనాథుండు త న్నేడఁబాయుచున్న!
సీ. నల్లనికస్తూరి నామంబుక్రిందను
దిలకంబు కొనగోర దిద్దినాఁడు
రంగైనపచ్చవన్నె బంగారుతాయెత్తుల్
పట్టువన్నెల సిగం జుట్టినాఁడు
మెఱుఁగుదేరెడి నీలమేఘవర్ణపు మేన
మంచిగంధ మలంకరించినాఁడు
ఘననవరత్నసంఘటిత మైవెలిఁగెడు
కడియములు సందిటఁగట్టినాఁడు
గీ. తోడరి దంతపుఁ బావలు తొడిగినాఁడు
వెలఁది చెంగల్వ పూదండ వేసినాఁడు

సుందరాంగుండు దేవకీనందనుండు
చెలఁగి మేనత్తతోఁ బొందుచేసినాఁడు.

సమస్యలు.

"తోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్"

ఉ. చూచితి భూతలేంద్ర యొకచోద్యమృగం బని సీత పల్కఁగా
లేచి శరాసనాంబకము లీలఁగఁజేకొని ద్రేయఁబోవ మా
రీచుఁ డరణ్యవాటిని జరించెడు మాయలు రాముకంటికిన్
దోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

ఉ. పాచికలాడి సోలి పిదపన్ గురురాజును గెల్చిమిక్కిలిన్
యాచకకోట్ల కిచ్చి బహుయాగముల న్నెఱవేర్చినట్టి యా
కీచకవైరిసోదరుఁడు గెల్చినరుద్రుజడన్ శశాంకుఁడున్
దోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగు చాడ్పునన్

ఉ. కాచిఫలించు నోషధులుగల్గుగిరిన్ ధరియించి బాహువుల్
వీచుచు నబ్ధిదాఁటి కపివీరబలంబులఁబ్రోవఁ గ్రక్కునన్
ఖేచరమార్గమందుఁ జనుకేసరినందనుఁ డభ్రమం దిలన్
దోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

తామసి తా మసి గాకపోవునే.

చ. పురములఁ గాల్చిపాల్చె ఫణిభూషణుఁడై నుతి గాంచి మించెఁ గం
ధర గరళంబు దాల్చె సెగకంటను మంటలు రాల్చె నట్టి యీ
శ్వరు నెదిరింపఁ జాల నసఁజాలక యింద్రుఁడు పంప శేలయై
తఱిమి యెదిర్చి మన్మథుఁడు తామసి తా మసి గాకపోవునే.

చ. హరునిజయించినాఁడు హరి నర్మిలి సారథిఁ జేసినాఁడు తన్
జెఱవిడపించినాఁడు తనసేనలతోఁ గోనిపోవు గోవులన్
మఱలిచినాఁడు క్రీడి యని మాటదలంపక రాజరాజు తాఁ
దఱిమి యెదిర్చి పాండవులఁ దామసి తా మసిగాకపోవునే.

చ. హరునిశరాసనంబు తెగటార్చిన చందము పార్థు భంగముల్
దురమున వాలిచావు ఖరదూషణు లాదిగ దైత్యులీల్గుటల్
అరయఁగ దైత్యులుఙ్గపులు నైనవిధంబు నెఱింగిరాముతో
వఱిమి యెదిర్చి రావణుఁడు తామసి తా మసి గాకపోవునే!

శంఖంబుల్ దివినుండి జాఱిపడియెన్ జంబూఫలప్రక్రియన్.

శా. ప్రేంఖత్ప్రేమను సత్యభామకొఱకై కృష్ణుండు నిర్జరా
ట్కాంక్షాణస్థితిఁ బారిజాత మిల వేడ్కందేఁగఁ దద్వాసనా
రింఖాయుక్తము లై మిళిందములు పేర్మిన్ బద్ధ సంఖ్యల్ మహా
శంఖంబుల్ దివినుండిజాఱిపడియెన్ జంబూఫలప్రక్రియన్.

రాధేయుఁడు నందినెక్కి రావణు గెలిచెన్.

క. యోధెవ్వఁడు కురుబలమున
మాధవసఖుఁడేమి యెక్కి మఱి తిరుగాడున్
సాధించె రాముఁడెవ్వని
రాధేయుఁడు నందినెక్కి రావణు గెలిచెన్

గుజ్జునకు నైదుకాళ్లుకోడికి వలెనే.

క. కజ్జిచెలి యెక్కి తిరిగెడి
గుజ్జునకు నగతనూజకొమరుం డెక్కెన్
గుజ్జునకుఁ బద్మోద్భవు
గుజ్జునకు నైదు[?]కాళ్లు కోడికి వలెనే

'అర్భ, 'దర్భ, 'నిర్భ' వచ్చునట్లుసమస్య [రామలింగకవియిటు పూరించినది.]

క. అర్భకులు లేకకూఁచన
దర్భల పాపన్నకిచ్చెఁ దన యాలిని నా
నిర్భాగ్యుఁడు తనచే మఱి
గర్భముగాకున్నఁ బోతు గాడ్దెలకొసఁగెన్.

[రాయలు కోపింపఁగా రామాయణకథాపరముగా మరలఁ జెప్పెనట.

క. అర్భకులు లేక యాజియు
దర్భలశయనమునఁ బండి తపసి వసిష్ఠున్
నిర్భయత వేఁడి సుతులకు
గర్భంబగు నట్టి క్రతువు గావించె నొగిన్.

క. అర్భకులు గల్గుటకు సం
దర్భముగా నున్నమదిని దపియించు పతిన్
నిర్భరత వేఁడి యముచే.
గర్భముధరియించి కుంతి గాంచెఁ గుమారున్.

తిలకాష్ఠమహిష బంధము.

క. తిలకాష్ఠ మహిషబంధము
ఫలములు భోజ్యములు యజ్ఞపశువుల నేసే
యిలఁగూర్చు కొంటి రాముని.
బిలువఁగ వచ్చితిని బంధభీతులఁ బ్రోవన్.

క. వలలుండు ప్రొయ్యిమీఁదను
గలకలమని కాఁగుబిండి గంజికి దిగ్గపన్
దిలకాష్ఠమహిషబంధము
సులభతఁ దెమ్మనుచుఁ దోడి సూదునిఁ బంపెన్.

ఈసమస్య యల్లమరాజు సుబ్రహ్మణ్యకవి పూరించినదట.

ఉ. వస్త్రువహార రత్నములు వన్నెనగల్ పులిమీఁద వచ్చునా
పుత్రయాటన్నరీతి జిగిఁ బొల్పగు చూచుకలీలఁ జూచుచున్
దౌత్రిల నేల కేలఁ గొని గోరుల నొక్కుము నాథయంచుఁ దాఁ
గుత్రయొనర్చె లేమ తనగుబ్బలయుబ్బు సహింపలేమిచేన్.

విద్యానభినవరాయ బిరుదాంకితుఁడగు మాడభూషి వేంకటాచార్యకవి పీఠికాపురాధీశ్వరు నాస్థానికి శతావధానము చేయ నరుదేరఁగా "ఇఁక" యని యారంభించి కందపద్యముతోఁ బ్రభుగుణకీర్తనముఁజేయ నీయన కోరెనట! ఆశువుగా వేంకటాచార్య కవి చెప్పినపద్యము:—

క. ఇఁక నెవ్వరి కీర్తులు నీ
ప్రకటగుణుండైన రామరాయక్ష్మాభృ
త్సుకృతి జనపోషకుని కీ
ర్తికి సరిగా గావు సుమ్ము పృథ్వీస్థలిలోన్.

అరసున్న ప్రాసము రాలేదని యాచార్యులుగారి నాక్షేపించి సుబ్రహ్మణ్యకవి యీ క్రింది పద్యమును జెప్పెనట:—

క. ఇఁక విను నీయాశమునకుఁ ద
లఁకి శశి కృశుఁడయ్యెను మఱలఁ బెరుఁగ వేర్వె
ల్లఁకియుఁ గొనునో తొలిమలక
లఁకులను శ్రీరామరాయ లలితశ్రేయా!

సభాపతి.

క. శ్రీరమ్యుఁడు సంతతశ్రీం
గారుఁడు రాజాన్వయప్రకారుఁడు సత్సదా
నార్థాఢ్యుఁడు సకలకళా
పారంగతుఁ డనఁగ నాసభాపతి యొప్పున్.

క. తరుణుండై నవరత్నా
భరణుండై గంధపుష్ప పరిమళయుతుఁడై
పరనారీ సోదరుఁడై
పరగినవాఁ డెమరు నాసభాపతి యనఁగన్.

క. తనయుల మంత్రుల మిత్రుల
నునిచి సమీపమునఁ దగు నియోగుల విద్వ
జ్జనులను మన్ననఁ గొందఱ
కునుఁ దగునాసనము లిచ్చి కూర్చుండంగన్.

క. నరపతియై ధనియై సు
స్థిరమతియై సకలవిబుధ సేవితవిద్యా
పరిణతుఁడై చతురుఁడై
పరగినవాఁ డమరు నాసభాపతి యనఁగన్.

క. భావజ్ఞుల రసికుల సు
భావసగలవారి రాయబారులఁ గవులన్
రావించి యథాసనమున
భావనతో నునుపవలె సభాస్థలి నడుమన్.

క. వీరాహవమున విజయియు
ధీరోదాత్తుండు సుగుణ తేజోనిధియై
యారయ సింహాసనమున
నారూఢుం డగుచు నొప్పు నాసభ నడుమన్.

వ. ఇట్లు కొలువున్న సభాపతిలక్షణం బెట్టి దనిన బ్రహ్మదేవుని వామ దక్షిణ భుజంబులం బ్రభవించిన సోమసూర్యవంశంబులం దుదితుండై రాజస తామస సాత్త్వికంబులనియెడు గుణత్రయంబు తెలిసి దానధర్మ పరోపకారం బులు సేయుచు స్వర్గమర్త్య పాతాళంబు లనియెడు లోకత్రయంబు నెఱింగి భూత భవిష్య ద్వర్తమానంబు లనియెడు కాలత్రయంబును బ్రహ్మ విష్ణు మహేశ్వరులను మూర్తిత్రయంబు నెఱింగి ప్రభు మంత్రోత్సాహంబులను శక్తిత్రయంబు గలిగి శత్రు మిత్రోదాసీనుల గుఱ్ఱెఱింగి ప్రాహ్ణాపరాహ్ణ మధ్యా హ్నంబులను త్రికాలంబుల వార్చి యాహవనీయ దక్షిణాగ్ని గార్హపత్యంబు

లను త్రేతాగ్నుల ప్రభావంబులం దెలిసి దారేషణ పుత్రేషణ ధనేషణంబులను నీషణత్రయము వర్జించుకాలంబెఱింగి కృత త్రేతా ద్వాపర కలియుగంబులను చతుర్యుగంబుల ధర్మంబు లెఱింగి ధర్మార్థకామమోక్షంబులను చతుర్విధ పురుషార్థంబులం దత్పరుండై, యాన్వీక్షికీ త్రయీవార్తా దండనీతులను విద్యా చతుష్టయంబుం గని ఋగ్యజు స్సామాధర్వణంబులను చతుర్వేదంబులం బ్రసక్తుండై వేదశాస్త్ర పురాణేతిహాసంబులం దాదరంబు గలిగి సామభేదదాన దండంబులను చతురుపాయపరుండై బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ భైక్షుకంబులనియెడు చతురాశ్రమంబు లరసి రక్షింపుచు రథగజాశ్వ పదాతులను చతురంగబలంబులఁ గలిగి మనోబుద్ధ్యహంకార మమకారంబులను చతుర్విధ తత్త్వపరిజ్ఞానుండై, క్షౌరాభ్యంగ దంతధావన నిర్మల వస్త్రంబులను నలుతెఱంగుల గఱగఱికలుగలిగి వస్త్రాభరణ గంధపుష్పంబులను చతుర్విధశృంగారవంతుండై, ఉన్మదన మదన వశీకరణ సంతాపనంబులను చతుర్విధ మదనమార్గణంబులు తెలిసి, భద్ర దత్త కూచిమార పాంచాలురంబోలి, విటవిదూషక నాగరక పీఠమర్దకులయు, చిత్తిని హస్తిని శంఖిని పద్మిని యను చతుర్విధజాతి స్త్రీలయు లక్షణంబుల నెఱింగి బాలాయువతిప్రౌఢాలోలలను స్త్రీలనయః పరిపాకంబు నెఱింగి యనుభవింప నేర్చుచు, చతురికాచారికా సంచారికా దూతికాలక్షణంబుల నెఱింగి పృథివ్యప్తేజోవాయ్వాకాశంబు లను పంచభూతంబులను శబ్దస్పర్శరూపరసగంధంబుల నెడుపంచభూతతత్త్వంబులను త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులను పంచేంద్రియంబులను వాక్పాణిపాయూపస్థలను పంచకర్మేంద్రియంబులను ప్రాణాపానవ్యానోదాన సమానంబులను పంచప్రాణంబులను నెఱింగి ప్రారంభోపాయపురుషసంప ద్దేశకాలవినివిభాగపాత్రప్రతీకారసిద్ధినిశ్చయంబు లను పంచాంగతంత్రబుల నెఱింగి, ఊదుట, వ్రేయుట, మీటుట, వాయించుట, కంచుగీచుటలను పంచమహాశబ్దంబుల నెఱింగి స్త్రీరత్నాశ్వరత్నవిద్వద్రత్నాన్నదానపుత్త్రరత్నంబులనియెడు పంచరత్నంబులఁ

దెలిసి, బ్రహ్మయజ్ఞ దేవయజ్ఞ పితృయజ్ఞ ఋషియజ్ఞ భూతయజ్ఞంబులను జేయుచు, గోమూత్ర గోమయ దధి ఘృత క్షీరంబులను పంచగవ్యంబుల నెఱింగి, మిత్రభేద సుహృల్లాభ సంధి విగ్రహ లబ్ధప్రణాశ సంప్రేక్ష్యకారిత్వంబులను పంచతంత్రంబుల నవలోకించి అరవిందాశోక చూత మల్లికా నీలోత్పలంబులను పంచబాణంబులకు లోనుగాక భక్ష్యభోజ్య లేహ్యచోష్య పానీయంబులను పంచవిధాహారంబులను కటుతిక్తలవణ మధురామ్ల కషాయంబులను షడ్రసంబుల ననుభవింపుచు, సంధివిగ్రహ యానాసన ద్వైధీభావ సమాశ్రయంబులను రాజషడ్గుణంబుల నెఱింగి కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులను నరిషడ్వర్గంబు వివర్జించి, హిమ శిశిర వసంత గ్రీష్మవర్షా శరత్తులనియెడు షడృతువుల ధర్మంబుల నెఱింగి నడచుచు, హరిశ్చంద్ర నల పురుకుత్స పురూరవ స్సగర కార్తవీర్యులను నార్వురుచక్రవర్తుల చరిత్రంబులవినుచు శైవవైష్ణవ శాక్త గాణాపత్య చార్వాక బౌద్ధంబులను షడ్దర్శనంబులకు సమ్ముండై వేదాంత వైశేషిక భాట్ట ప్రాభాకర పూర్వోత్తర మీమాంసలను షట్ఛాస్త్రంబులను పరీక్షించుచు యజన యాజనాధ్యయనాధ్యాపన దాన ప్రతిగ్రహ షట్కర్మ నిరతులైన బ్రాహ్మణుల నరసి రక్షింపుచు, జంబూప్లక్ష కుశక్రౌంచ శాక శాల్మలీ పుష్కరంబు లనియెడు సప్తద్వీపంబులం గీర్తివెలయ, నాందోళికాంబరాభరణవాహన రాజ్య సతీ కర్పూర తాంబూలంబులను సుచిత సప్తాంగంబులు గలిగి సామదాన భేద దండ మాయోపేక్షేంద్ర జాలంబులను సప్తోపాయంబుల నెఱింగి స్త్రీ ద్యూతపాన మృగయా వాగ్దోష దండదోష నిరర్థక వ్యయంబులను సప్తవ్యసనంబులు వర్జించి సుతనిధి దేవగేహ వనతటాక సత్కృతులు నల్లిలను సప్తసంతానంబులం బడసి, కవి విద్వత్స్వరాణి కైతిహాసిక భట పరిహాసక గాయకులను సభా సప్తాంగంబులం బరివేష్టితుండై లవణేక్షు సురా సర్పి ర్దధి క్షీర శుద్ధోదంబు లనియెడు సప్తసముద్రంబుల నెఱింగి మహేంద్రమలయ సహ్య శుక్తిమ గంధమాదన వింధ్య పారియాత్రంబు లను

సప్తకులపర్వతంబుల నెఱింగి, బ్రాహ్మీ మాహేశ్వరీ కౌమారీ వైష్ణవీవారాహీంద్రాణీ చాముండలను సప్త మాతృకల నర్చించుచు, స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్ర దుర్గ బలంబులను సప్తాంగబులు గలిగి, కశ్యపాత్రి భరద్వాజ విశ్వామిత్ర గౌతమ జమదగ్ని వసిష్ఠులను సప్త మహర్షుల నెఱింగి, అయోధ్యా మధురా మాయా కాశీ కాంచ్యవంతికా ద్వారావతు లనియెడు సప్తపట్టణంబులం జూచి, యమ నియమ ప్రాణాయామ ప్రత్యాహారధ్యాన ధారణ సమాధి యోగంబు లనియెడు యోగాష్టాంగంబుల నెఱింగి, దాసత్వము దారిద్ర్యము, దారహైన్యము స్వయంకృషి యాచ్ఞ ఋణము, మార్గము నడచుట యనియెడు నష్టకష్టంబులంబొందక, వరుణుండు, ధ్రువుండు ఆగ్నేయుండు ఉపరిచరుండు ప్రత్యూషుండు ప్రభాసుండునను నష్టవసువుల నెఱింగి యన్న వస్త్ర గంధ పుష్ప తాంబూల వనితాశయన సంగీతంబులను నష్టభోగంబుల ననుభవింపుచు దాసీ బంధు సుత భృత్య వస్తు వాహన ధన ధాన్యంబులను నష్టైశ్వర్యంబులు గలిగి, కులరూపగుణ విద్యా ధన యౌవన బల రాజ్యతపంబులను నష్టమదంబుల నహంకరింపక, కస్తూరి కర్పూరము చాఁదు జవాది, అగరు పన్నీరు తట్టుపునుఁగు గంధమునను నష్టసుగంధ పరిమళ లేపనుండై, - శృంగార వీర కరుణాద్భుత హాస్యబీభత్స రౌద్ర శాంతభయానకంబులను నవరసంబుల నావేశంబుగలిగి, ముక్తామాణిక్య వజ్ర వైడూర్యగోమేధికపుష్యరాగమరకత నీల ప్రవాళంబులను నవరత్నగుణవిశేషంబులం బరిజ్ఞాతుండై పద్మమహాపద్మ శంఖ మకర కచ్ఛప ముకుంద కుంద నీల వరములను నవనిధానంబులం గలిగి మరీచి అత్రి అంగిరసుఁడు పులస్త్యుఁడు పులహుఁడు క్రతుఁడు భరతుఁడు దక్షుఁడు వసిష్ఠుఁడు నను నవబ్రహ్మల నెఱింగి, సూర్య సోమ కుజ బుధగురు శుక్ర శని రాహు కేతువులను నవగ్రహంబుల విమర్శంబు గలిగి, యింద్రఖండ శెరు ఖండ తామ్ర ఖండ చక్రఖండ నాగఖండ సౌమ్యఖండ బ్రహ్మఖండ గభస్తిఖండ భరతఖండంబులను నవఖండంబుల నెఱింగి మఱియు

మ భ జ స న య ర తంబులను నష్టగణంబులను, స్వరప్లుతోభయ వృద్ధ్యను స్వార వికల్ప ప్రాదిభేద బిందుసంయుక్త భిన్న ప్రత్యేకవిభాగ కాక్వాదేశ నిత్యాఖండ వర్గుచక్కటె క్కటి పోలికసరసంబులను నిరువది నాల్గునల్గ భేదంబుల నెఱింగి, ఋతు నాయక నవరతి జలకేళీ ప్రయాణ రణ మధుపానార్కోదయ చంద్రోదయమహీపతి పురగిరి మంత్రదూత పరిణయవార్థ్యశ్వగజ వన వర్ణనలను నష్టాదశ వర్ణనలం దెలిసి, సంస్కృత ప్రాకృతశౌరసేనీ మాగధీపైశాచికాచూలికాపభ్రంశ తెలుంగులను నష్టభాషలం బ్రవీణుండై ఛందోభంగయతిభంగ విసంధిక పునరుక్తి సంశయాపక్రమవ్యర్థ మహాపర్థంబు విరూపిత శబ్దవిరోధంబులను దశ దోషవివర్జితుండై, కుసంధి, దుస్సంధి, చుట్టుప్రాస, వైరివర్గంబు దేశవిరోధంబు కుఱుచకాకు, నిడుదకాకు, తెలుంగులకుఁ జొఱరాని సంస్కృతక్రియలు, దుష్ప్రయోగంబులను దశవిధాపశబ్దంబులుఁ జొఱనీయక, నవరసాలంకారంబై ఛందోబద్ధంబై మృదువర్ణవాక్యంబులు గలిగి వాక్యదశదీపితార్థ వైభవంబుల నెఱింగి లక్షణలక్ష్యంబులు కావ్యనాటకాలంకారంబులు చెప్ప నేర్చిన సుకవివరులకు నిధి నిక్షేపజలపాషాణాక్షీణాగామి సిద్ధసాధ్యంబులను నష్టభోగతేజస్స్వామ్యసహితంబుగా గృహారామక్షేత్రంబుల నిచ్చి యరసి రక్షించుచు, మాతునని చింతించుట, పగచుట, యుస్సురనుట, కొనియాడుట, సిగ్గెఱుంగకుండుట, అన్నంబరుచికంబగుట, జ్వరమువచ్చుట నాలుకతొట్రుపడి యుండుట, జీవంబు తొలంగఁజూచుట ప్రాణపరిత్యాగంబు సేయుట యను దశావస్థలమర్మంబులు దెలిసి, వణఁకుట, తలనొప్పివచ్చుట గఱుగఱికలు విడుచుట ఆత్మమఱచుట తలపోయుట చింతనొందుట, కృశించుట, దైన్యంబు నొందుట దుఃఖియగుట, ఊర్పులంబొరలుట, ఉన్నచోటెఱుంగకుండుట, నిరాహారియగుట, క్రాఁగుట మానంబుఁదాల్చుట, అరజీవి తొలంగుట, సంహారియగుట, యనషోడశావస్థలభేదంబులెఱింగి అంగుష్ఠము, అరకాలు, మండ, మోకాలు, ఊరు, జఘనము, నాభి, కుక్షి, కచము, వక్షము, గళము, అధ

ళము, కపోలములు నేత్రములు, ఫాలము మస్తకంబు నను షోడశకళాస్థాన మర్మవిభేదంబుల నరసి, తెల్లదమ్మి, కలువ మొల్ల, ఎరిసె, మావి, జాజి, పొన్న అశోకంబు, విరవాది, మల్లె, పొగడ, గేదంగి, పాదిరి, కలిగొట్టు, సురపొన్న, కదళికా పుష్పంబులను షోడశ బాణంబులను, చిగురువిల్లు, తీగవిల్లు, తీపువిల్లు, పూవిల్లు నను నాలుగు విండ్ల సంధించి యేయుమదన బాణంబులకు లోనుగాక హావభావ హేలా మాధుర్య ధైర్యలీలా విలాస విచ్ఛిత్తి విభ్రమ కిలికించిత మోట్టాయిత కుట్టమిత బిబ్బోక లలిత కుతూహల చకిత విహృత హాసంబులను పదునెనిమిది శృంగార చేష్టలు గల స్త్రీల చిత్తంబుల నెఱింగి, స్తంభప్రళయ రోమాంచ స్వేద వైవర్ణ్య కంపాశ్రు వైస్వర్యంబులను సాత్త్వికభావంబు లెనిమిది నెఱింగి, నిర్వేదగ్లానిశంకా సూయా మదశ్రమాలస్య దైన్య చింతా మోహ స్మృతి ధృతి వ్రీడా చాపల్య హర్షావేగ జాడ్య గర్వ విషాదౌత్సుక్య నిద్రా పస్మారసుప్తి ప్రబోధామర్షా వహిత్థోగ్రమతివ్యాధ్యున్మాద చరమ త్రాసవితర్కంబులన ముప్పదిమూఁడు సంచారి భావంబుల నెఱింగి, రతిహాసశోక క్రోధోత్సాహ భయజుగుప్సా విస్మయశమంబులను స్థాయిభావంబుల నెఱింగి జాజి మల్లె మొల్ల విరవాది సంపెంగ సేవంతి తామర చెంగలువ కలుగొట్టు గేదంగి గురువింద పొగడ, బొన్న పాదిరి కరవీరము, అశోకము మంకెన సురపొన్న లాదిగాఁగల పుష్పంబులు, కుసువేరు, పచ్చ, సమ్మేళనంబు ధరియించి చౌసీతి బంధంబుల రతితంత్రంబులఁ బ్రమదాజనంబులఁ దృప్తిచేయుచు మఱియు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్ర వ్యావహారిక గోరక్షక పాంచాల (పంచాహ్వ). కుంభకార తంతువాయక్షౌరకరజకవస్త్రచ్ఛేదక చర్మకర్మక పతితకతిలఘాతక లుబ్ధక సంకీర్తక చాండాలమాతంగులను నష్టాదశజాతులు సాంకరంబులుగాకుండ నరసి రక్షించుచు బ్రహ్మవసిష్ఠాత్రేయమనుపౌలస్త్యరోమశమారీచ నారదశౌనక భృగుచ్యవనగార్గ్య పారాశరంబులను జ్యోతిష సంహితలలక్షణంబును, పౌరజ, రోమకవసిష్ఠసోమసూర్య సిద్ధాంతంబులను పంచసిద్ధాంతజ్యోతిషశాస్త్రరహస్యం

బుల, నెఱింగిన మహాజ్యోతిషి కులనరసిరక్షించుచు, పసి ముసల ముద్గర రోహణ కణయ కంపణ శిల్ల భిల్లాతక, భిండివాల కలవాల కుంత కోదండ కర్తారతో మర పంశు త్రిశూల వజ్రముష్టి గదా తాదిలాంగూలంబులు నతళేము వంకిణీ, చక్రము సబళేయాఁకె యమపకోల సెలకట్టె పట్టెసము, ప్రకూర్మము, నఖనయయూరము, దంపనాసంబులను, బత్తీ సాయుధంబులనుం బ్రవీణుండై, లారి ప్లవ లక్షణ శుద్ధ చిత్ర దృఢత్వ దూరాపాతంబులు మెఱయ నేర్చి మఱియు మంజరీ పరమంజరీ భూపాల శ్రీరాగ బంగాళ హిందోళ భైరవీ గౌళలను పురుషరాగంబు లెనిమిదియును గుజ్జరినారాయణి గుండక్రియ లలిత దేసితోఁడి మలహారి, బవుళి, వేళావతి, ఆందోళి, ఆహిరి, భల్లాతికి కన్నడగౌళ ధన్యాసి ఛాయాగౌళ రామక్రియ, వరాళి మంగళకౌశిక, నరప్రియ, ఖురంజి దేవగాంధారి సాళంగ నాట దేశాక్షి పూర్వగౌళయు నను నిరువదినాల్గు స్త్రీరాగం బులనెఱింగి మాళవి గౌళరీతి గౌళనారాయణ గౌళచేతాళ గౌళ స్త్రీ వరాళి వసంతవరాళి శోకవరాళి నాగవరాళి పంతువరాళి తోటవరాళి బవుళి రామ క్రియ, మేళరామక్రియ, నాదరామక్రియ, సామంతమలహారి చెంచుమలహారి కాంభోది గుమ్మకాంభోది మధ్యమావతిగుజ్జరి సామంత వసంత శుద్ధవసంత మేఘరంజ, దేశాలనాట, హంవీరనాట ముఖారి శంకరాభరణ హేజిజి పాతిక రంజి నీలాంబరియనియెడుముప్పదిరెండు నపుంసక రాగంబుల నెఱింగి, మాళవి శ్రీ దేవగుప్తి సావేరి కొండమలహరి కోనమలహరి శ్వేతకాంభోది దీప కంబు పంతులాదిరాఁగల మిశ్రంబులను, వేళలు, మైత్రియు, శ్రుతి జాతివర్ణం బులును శుద్ధసాళగసంకీర్ణంబులను స్థానప్రపంచ విస్తారంబులును, తతా వనద్ధ ఘన, సుషిరంబులను గీతవాద్యంబులను మంద్ర మధ్యమతారంబులను స్వర భేదంబులను సకల మోహన సంగీత విద్యా విశేషంబుల నెఱింగి చర్చరి,చారణి బహురూపలక్షణ చాగుడంబు శుద్ధపద్ధతి ప్రేంఖణపద్ధతి, కుండలి నృత్యంబు దండలాసకంబు బాడికంబు రాసకాఖ్యంబు పాపరాశికంబు కందుక కోలాట

కంబులను, షోడశ విధ నృత్య ప్రకారంబుల నెఱింగి ఛప్పన్న దేశభాషాప్రవీణుండై యక్షరలక్షణ వేద శాస్త్ర పురాణేతిహాస శిక్షావ్యాకరణ నిరుక్త చ్ఛందో జ్యోతిషాలంకార వశ్యాకర్షణ స్తంభనోచ్చాటనమారణ విద్వేషణా దృశ్య సంచు పరకాయ ప్రవేశగణిత లిఖిత గాంధర్వ వీణావేణుమృదంగతాళ నృత్యకవిత్వఘూరత్వో దారత్వ సంగ్రామలక్షణ మల్లయుద్ధ బేతాళమత చిత్ర కర్మ ముష్టిమోహనేంద్రజాల మహేంద్రజాల రథ గజాశ్వ జన రత్న భూపరీక్షా యోగశాస్త్ర మంత్రశాస్త్ర శకునశాస్త్ర శిల్పశాస్త్ర వైద్యశాస్త్ర మదన శాస్త్రాగ్ని స్తంభన జల స్తంభన ఖడ్గ స్తంభన దృష్టి స్తంభన జిహ్వా స్తంభన శుక్ల స్తంభన రసవాద పీలువాద కాష్ఠవాద ధాతువాద గారుడంబు లనియెడు చౌషష్టివిద్య లందుఁ బ్రవీణుండై, మఱియు మహాప్రధాన మాండలిక సామంత సేనాధిపతి ద్వారపాలకావసర ఘుటీకార పణిహార రాయభార గణక, విజిర, పురోహిత, పౌరాణిక, జ్యౌతిషిక, కావ్యక విద్వ ద్దేవార్చక మాల్యకార పరిమళకరండాధికార గోష్ఠాధికారగజాధికా రాశ్వాధికార వస్త్రాధికారధాన్యాధికారకోగ్రాణి కాంగరక్షక సూప సువ్వారిక చాణూరవేతాళ తాంబూలికాలఐట్టిక నరవాహన ఛత్రక చామరక కాళాంజిక కఠారిక పాపుడక నాట్యక హింకారిక కట్టిక భట్ట పాఠక పరిహాసక క్షౌరక రజక వస్త్రచ్ఛేదక చర్మకర్మ కాడియాళక పురపాలక వనపాలక నరవైద్య గజవైద్యాశ్వ వైద్య పశువైద్య కాహళక, భేరిక, మృతాపక కారుక, సువర్ణకారక కుంభకారక చిత్రక వ్యావహారిక కొట్టికమృగయాత్రక పక్షియాత్రకులనియెడు (కొన్ని తప్పులు?) బాహత్తరిని యోగంబులంగలిగి వ్రీహి యవ మాష తిల ముద్గ కుళుత్థ గోధూమ ప్రియంగు మసూరశ్యామాక నీవార వైణవము లను ద్వాదశధాన్యసంగ్రహణుండై, తులాపురుషహిరణ్యగర్భ బ్రహ్మాండ కల్పవృక్ష సహస్రధేను హిరణ్యకామధేను సువర్ణ రథ హేమహస్తి కనకలాంగూల పంచమహాగ్రహ విశ్వచక్ర రత్నధేను ధాతా ఘటదానంబులను(?) షోడశమహాదానధురంధరుండై ధ్యానావాహనాసనార్ఘ్య పాద్యాచమనీయ స్నానవస్త్ర యజ్ఞోపవీత గంధాక్షత పుష్పధూపదీప నైవే

ద్యతాంబూలంబులను షోడశోపచారపూజావిధానుండై యార్యధర్మంబు దప్ప
క వర్తించుచువాఁడు సభాపతి యనంబరగు.

ప రి శి ష్ట ము.

హరిహరరాయలు.

చ. హరిహరదేవ నీ పవనతారుల నమ్మితలీలఁద్రుంపఁగా
గరికరి వాజి వాజి నవఖండవిఖండవిఖండిత ధారలై
యరుదుగ నీదు హేతిజలరాశులఁ బర్వుచు నెప్పుడుండురా
ధరధర ధారధార ధరధార ధరాధర ధారధారలన్. [?]

తిరువ శేంద్రుఁడు.

లయ. నిగనిగని చన్నులును నగుమొగములున్ నకన
కగు నడుములు న్మెఱయ జిగి నమరకాంతల్
నగధరుఁడు మెచ్చ భవదగణితగుణౌఘముల
నాగి థిమికి థిందిమికి దిగు ద్ధిమి ధిమి తోం
దిగు డ్డిగి దిగు డ్డగణ తగు డ్డ తతతోం తగణ
జగుధగిణ త త్తిగణ తెగు ప్త తత తత్తై
జగు త్తగిణ తాతిగణ తగు డ్డతతతాయనుచు
మిగుల నటియింపుదురు తగఁదిరువశేంద్రా!

సాగిపైచరాజు.

సీ. భూరత సైరిరాజులఁ గాని జక్కన
స్రేయవు మాన గోవిందరాయ
అది లావు నిదిఘనం బసుదళంబులఁ గాని
చొచ్చి నక్కవు దివిచూఱకార

ప్రసనదక్షుఁడు మహాబలుఁడగు నృపుగాని
    యొంటయవు రాయరాహుత్తమిండ
పటుఖానుఖానాది బలుదుర్గములుగాని
    కొన విలఁ బురియమార్కోలు గండ
గీ. గండభేరుండ యుత్తమ గండబిరుద
పీనకేదార రణరంగ వీరభద్ర
సన్న్యగుణహార సాగిగన్నయకుమార
బళిర పైచామహాపాత్ర బహుచరిత్ర.
సీ. బహుముఖ బ్రహ్మాండ భాండంబు దివెగూఁడు
    సంపూర్ణవీరంసంబు చమురు
భీమప్రతాపార్క బింబంబు తిరువత్తి
    విజయసంగరభూమి వేఁటసాలము
పంచమహాశబ్ద బంధంబు గంటలు
    కరవాలభైరవాకార మంబు
మేటివైరుల పాలిమృత్యువు చొప్పరి
    సహజసన్నాహంబు శక్తిగాఁగ
గీ. రాత్రిపగ లన కేప్రొద్దు రాజసమున
గంటవేటాఁడె దహితమృగములు సమయ
కాంతి హిమధామగండరగండ నామ
శత్రునారాచ గన్నయ సాగిపైచ.
సీ. సెరవుగాఁ జేరిన నెత్తురుదబ్బలు
    గుఱుతుగా నంటిన క్రొవ్వుపొరలు
మేపుపొట్టలమీఁద మెదలాడు ప్రేవులు
    చెదరి చించినగుండె చేరుగుదులు

మాలైనకుప్పలు మాంసఖండంబులు
చరణముల్ కరములు శల్యములును
మొపలికినూడిన మూలుగుకొండుపులు
పవనంబు పోవనిపచ్చితలలు
గీ. కందుకూరొద్ద భూతాలు కలసిమెసఁగ
ఘానముల్కాల గెల్చి జేఘనము నీకు
బల్లసురధాణబిరుద సంపాదవాద
శత్రునారాచ గన్నయసాగిబైన.
సీ. పులితలాటంబుకై కలహించుదామెల్ల
మలయకునని [?] రేకుమడఁగగొట్టి
నెఱిగండభేరుండ బిరుదుకై పట్టిన
వెల్లంకులను నాజి విఱుగఁద్రోలి
మునుక రక్తక్షేత్రమునకునై యొరసిన
యినుగంటితిమ్మని నేపణంచి
బల్లెసురత్రాణపట్టు బిరుదముకై
సెట్టిపల్ రాఘువుచేత చెఱిచి
గీ. మఱియుఁ దక్కినమన్నీలనురుము చేసి
మించె నీకీర్తి దిక్కుల మేదినందు
బల్లసురధాణ బిరుదసంపాదవాద
శత్రునారాచ ! గన్నయసాగిబైచ.
క. ఈసాగి బైచభూవరుఁ
డీసాగిన మొందలు నర్థులేచిరి శ్రీదులక్
రా సాగి బల్లెమందిన
బోసాగిరి వైరు లింద్రపురికిని స్వభుభుక్.

మ. పరసారగేసర సాగిగన్న యయకుమారా, శైచభూపాల, ఖు
ద్ధరణిక్ నీ కరిగోరు చెల్లునట చిత్రంబా తలంపంగ ని
ర్భరతారుణ్యవయో విజృంభ యగురంభానాదిప్రాలిండ్ల నీ
యరిగో రెంతయుఁ జెల్లుచుండునటు జంభారాతి లోకంబునన్.

వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడు

సీ. అంగుగా నపరంజి యంచుచీరె ధరించి
రంగైన మెఱుంగారు రవికఁదొడిగి
రమణుబలందియ్యఁగా రహీ రత్న ఖచితమౌ
సొమ్ము లందంబుగ సొరిదిఁదాల్చి
చెలికత్తెపై నొక్క చెయివైచుకొని, స్వామి
యింతప్రొద్దాయె రాఁడేమటంచు
నెల్లిపూదండచే నల్లిన చల్లని
సురటిచేఁ బూని యచ్చోటనిలచి
గీ. రాకపోకల నిన్నె పరాకుమాని
యరయుచున్నది యదిగో మాయమ్మ సాధ్వి
పరమదనకోటిలావణ్య వాసిరెడ్డి
వేంకటాద్రీంద్ర మన్నెహం వీరచంద్ర!

రాజనీతి.

ఉ. మానమె భూషణంబు చనుమానమె సౌఖ్యకరంబు నిర్మల
జ్ఞానమె ముక్తికాస్పదము గానమె విద్యలకెల్ల రాజా సం
తానమెపో ఫలంబు మహిధర్మమె తోడు తలంపఁగా నుదా
శీనమె వీడుకోలు గుణశేఖర పెమ్మయసింగధీమణీ!

సీ. మగనాలి మీఁదను మమత యుంచఁగరాదు
పగవానితో మింతు నగఁగరాదు

నగరివాకిలినంటుమగువలఁ బిలరాదు
పతికాప్తుఁ గోపించి పలుకరాదు
చలపట్టి దొరతోడ సరిపడదనరాదు
చనవరితోఁ గంటు కనఁగరాదు
ప్రభువు చెప్పకమును తాఁ బనులు చేయగరాదు
పిలక దగ్గఱఁ బోయి నిలువరాదు

గీ. పదరి రా రాజు మొనచూపి పలుక రాదు
పగఱ యధికత స్వామితోఁ బొగడరాదు
నరులకెల్లను నీనీతి నడవ వలయుఁ
ప్రకట గుణసాంద్ర ! కంభము రామచంద్ర!

సీ. తలవరితోమించి కలహింపఁ గా రాదు
స్త్రీలస్వతంత్రలఁ జేయరాదు
జాతిదప్పినయట్టి నాతిఁజేకొన రాదు
నీతిమాలిన యెడనిలువ రాదు
ప్రభువు సమ్ముఖమునఁ బకపకనగరాదు
చనవునగర్వంబు గనఁగరాదు
కులమెఱుంగక యతికూతుఁ గైకొనరాదు
పరునికల్మి కసూయపడఁగరాదు

గీ. పదరియాసల ధర్మంబు వదలరాదు
చలము బొంకుమ. సుజనతోఁ జలుపరాదు
నరులకెల్లను నీనీతి నడపవలయుఁ
ప్రకటగుణ సాంద్ర ! కంభము రామచంద్ర.

సీ. అక్కఱకొదవనియర్థంబు వ్యర్థంబు
బంటుతనము లేని భటుఁడు నటుఁడు

రసికుఁడేలనియట్టి రాజ్యంబు త్యాజ్యంబు
శీలంబువలఁపనియాలు తేలు
మాటతప్పఁగనాఁడుమనుజుండు దనుజుండు
గౌరవంబెఱుఁగని యూరుపోరు
ధర్మంబుమానిన దానంబు హీనంబు
నయము వీడిన వానినంటు కంటు

గీ. పొదలు తమిఁ బూసనిలతాంగి పొందుమందు
చెలఁగి సజ్జనుల్ మెచ్చని చేఁతరోఁత
యిష్టబంధులు నిండని యిల్లుపొల్లు
ప్రకటగుణసాంద్ర ! కంభము రామచంద్ర.

ప్రార్థనము.

సీ. నిశిభూధరదరీ నిమ్నోన్నతస్థలీ
విహరణాగతమైన వెనుకబెణుకుఁ
యమితోగ్రార్థమై యమహాత్మ్యఘాటంబుఁ
బగుఁదన్నిననాఁటి ప్రాఁతనొప్పి
బ్రహ్మాదిసకల నిర్జరకృతార్చనకాల
మున నిల్వ బట్టిన మొనయుగుదులు
నేకాంఘ్రిపైనిల్చి నృత్యమత్యంతంబు
విరచించునాఁటితిప్పరియుఁదీఱ
తోమి గ్రుద్దెదఁ బిసికెద ధూర్జటుడిచి
ప్రేళ్లువిఱిచెదఁ జూపవే కాళ్లు ఱడ్డి
నిగమనుతకీర్తి యొలకుర్తి నగరవర్తి
యీశ మల్లేశలింగ శుమాశతాంగ.

సమాప్తి.

మ. తలఁప న్నిత్యము ... మ్మ నెవ్వఁడును నైత్యం బాత్మ్యసుఁ బొట్టుటన్
... లు సంయుక్తపుటక్షరంబులు విరామప్రాసశబ్దా... లిం
... లఁ జేతప్పనదప్పు నక్షుఁడను నన్ దూషింప ... తప్ప ...
... లుగాఁ జేయుఁడు పెద్దలారా! మిము నేప్రార్థన బ్రార్థించెదన్.

శ్లో. విసర్గబిందు మాత్రాది,
పదపాదాక్షరాది చ
న్యూనమ ప్యతిరిక్తం వా
క్షమస్వ పురుషోత్తమ !
